ఏప్రిల్, 2011

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 3 సంచిక: 3 పేజీలు: 64 వెల: రూ. 20/-



## రాష్ట్రవ్యాప్తంగా 75 గ్రామాలకు విస్తరించనున్న అపార్డ్ కీకాప్ (KEYCAP)



రాష్ట్రంలో 75 గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, భారత నిర్మాణ్ వాలంటీర్లతో చర్చిస్తున్న 'అపార్డ్' కమీషనర్ **శ్రీ కె. చంద్రమౌళి,** ఐ.ఎ.ఎస్.

## అపార్డ్ - గ్రామ వికాసం
## దూరదర్శన్ ద్వారా ప్రసారమయ్యే కార్యక్రమాల వివరాలు

| తేది | కార్యక్రమం |
|---|---|
| **11-04-2011** | ఉత్తమ గ్రామ పంచాయితీ పాండురంగాపురం - డాక్యుమెంటరీ ఫిల్మ్ మరియు చర్చ |
| **25-04-2011** | ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (ప్రగతినగర్ పంచాయితీ) - డాక్యుమెంటరీ ఫిల్మ్, చర్చ |
| **09-05-2011** | సమాచార హక్కు - డాక్యుమెంటరీ ఫిల్మ్, చర్చ |
| **23-05-2011** | జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందటం ఎలా - డాక్యుమెంటరీ ఫిల్మ్ మరియు చర్చ |
| **06-06-2011** | పిల్లల్లో వైకల్య నివారణ - డాక్యుమెంటరీ ఫిల్మ్, చర్చ |
| **సమయం:** | రాత్రి 8.00 గంటల నుండి 8.30 గంటల వరకు డాక్యుమెంటరీ ఫిల్మ్ ప్రదర్శన<br>రాత్రి 8.30 గంటల నుండి ఉదయం 9.00 గంటల వరకు ప్రత్యక్ష ఫోన్ ఇన్ ప్రోగ్రాం. |

సంప్రదించవలసిన ఫోన్ నెం.: **040-27031431, 27031432, 27031433**

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 3 సంచిక: 3

ఏప్రిల్, 2011

చీఫ్ ఎడిటర్

**కె. చంద్రమౌళి** ఐ.ఏ.ఎస్.

ఎడిటర్

**డా॥ వి. శివశంకర ప్రసాద్**



ఎడిటోరియల్ బోర్డు

**కె. అంబరీష్,** ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)

**సెబాస్టియన్ రాజు** ఎ.పి.ఎ.ఎస్. (రిటైర్డ్)

**జి. గంగాధరం**

**డాక్టర్ సి. కృష్ణ మోహనరావు**

**ఎమ్.ఎ. కుమార రాజా**

**బ్రిగేడియర్ డి.వి. రావు**

**ప్రొ. ఆర్. సూర్యనారాయణ రెడ్డి**

**డాక్టర్ లీలా ప్రసాద్**

**హెచ్. కూర్మారావు**

**డాక్టర్ కె. లక్ష్మీపతి**

**ఎమ్. విజయలక్ష్మి**



*కాన్సెప్ట్, ప్లానింగ్,*
*ఎడిటింగ్, డిజైనింగ్*

**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**

హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. అపార్డ్



రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005

E-mail : krishna.chandramouli90@gmail.com
editorsthanikapalana@gmail.com


# విషయ సూచిక


సంపాదకీయం ........ 2
ప్రస్తుత పారిశ్రామిక విధానం ఉభయతారకం ........ 3
కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దృష్టిని ఆకర్షించిన
చీదేడు గ్రామ పంచాయితీ ........ 4
అపార్డ్ కీ క్యాప్ ప్రయోగం రాష్ట్రంలో 75 గ్రామాలకు విస్తరణ ........ 5
చీదేడు యువతకు తేనె టీగల పెంపకంపై ప్రత్యేక శిక్షణ ........ 6
సంపూర్ణ పారిశుద్ధ్య సాధన దిశలో చీదేడు ........ 8
ఉపాధి హామీ సాంకేతిక శిక్షణా మార్గదర్శిని విడుదల
ఉపాధి పనితీరు భేష్ ........ 9
కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ బడ్జెట్ – ఇదీ... ........ 10
ఉగాది కథల పోటీల ఫలితాలు ........ 12
కేబినెట్ నిర్ణయాలు ........ 13
చీడపీడల నివారణలో 'ఎరపంటలు' ........ 15
ప్రజలకు అండ 'రచ్చబండ' ........ 16
సునామి – భారతదేశ సంసిద్ధత ........ 17
నెలపొడుపు (కథ) ........ 19
విస్తృతమవుతున్న పంచాయితీరాజ్ సంస్థల పరిధి ........ 20
పంచాయితీ నాయకురాలి వినూత్న దిశానిర్దేశం ........ 25
కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాలు.. 26
రామాయణం జీవన పారాయణం ........ 27
అనుబంధ ఆదాయ వనరులుగా తెనెటీగల పెంపకం ........ 28
బుద్ధుని తరువాత చరిత్రలో నిలిచిన బోధిసత్వుడు ........ 31
గ్రామీణ క్రీడలకు ప్రాణం పోస్తున్న 'పైకా' ........ 33
సుశిక్షిత యువకులు కావాలి (కల్లూరి చంద్రమౌళి) ........ 36
శ్రీకరం... శుభకరం... ఉగాది పర్వదినం ........ 39
గ్రామసభ సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేయడానికి
మార్గదర్శకాలు ........ 41
పురుషులందు పుణ్యపురుషులు వేరయా.... (వెంటాడే వాక్యం) ........ 42
ఆమె ఇల్లు (కథ) ........ 43
సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంతో గ్రామాలు శుభ్రం ........ 44
గ్రామీణ పేదలకు వరం ఎన్ఆర్ఎల్ఎం ........ 48
ఐ.ఆర్.జి.ఎఫ్. పరిధిని విస్తరించాలి ........ 51
మహనీయుల చతురోక్తులు ........ 53
ఉపాధి హామీ పథకంతో తీరిన చిరకాల కోరిక ........ 54
భారత పారిశ్రామిక రంగ పితామహుడు – జమ్ షెడ్‌జీ టాటా ........ 55
శ్రమ శక్తి సంఘాలకు ఉపాధి పనుల కేటాయింపు ........ 56
గ్రామ నిర్మాణానికి ప్రజలు కలసి కట్టుగా పనిచేయాలి
గోడ పత్రికతో గ్రామస్థులకు తాజా సమాచారం ........ 57
APARD in News ........ 58

## సంపాదకీయం..

ఏప్రిల్, 2011

# పంచాయితీరాజ్ దినోత్సవానికి జేజేలు

సరిగ్గా 18 సంవత్సరాల క్రితం... ఏప్రిల్ 24న మనదేశంలో ఒక ప్రజాస్వామిక మహోదయం. మూడంచెల పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ బద్ధత ప్రదానం. అట్టడుగు స్థాయిలోని మహిళలకు రాజకీయ సాధికారిత అందలం. అందులోనూ, దళిత, గిరిజన, బడుగు వర్గాల మహిళలకు కట్టుదిట్టమైన రక్షణ కవచం. అన్నిటికంటే ముఖ్యంగా, పంచాయితీరాజ్ సంస్థలకు అధికారాల బదలాయింపు పర్వం ప్రారంభం.

ఒక్కమాటలో చెప్పాలంటే, దేశ పంచాయితీరాజ్ చరిత్రలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిన రోజు ఏప్రిల్ 24, 1993. ఇదే రోజున 73వ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చి, పైన పేర్కొన్న ప్రగతి పూర్వక మార్పులకు తెరతీసింది. అప్పటినుంచి, ఆ స్ఫూర్తిని మననం చేసుకోవడానికి ఏప్రిల్ 24న ప్రతి ఏటా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని దేశమంతటా జరుపుకుంటున్నాం.

మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాసామ్యదేశం. 1950లో గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజాస్వామ్య భావనలను, విలువలను కాపాడటానికి అందుకు అనువైన వ్యవస్థలను ఏర్పాటు చేస్తూ వస్తోంది. ఏర్పాటు చేసిన వాటిని ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తోంది.

పరిపూర్ణంగా పరిపాలనను వికేంద్రీకరించనిదే ప్రజా భాగస్వామ్యం గగన కుసుమమే అవుతుందని భావించిన ప్రభుత్వం 1959లోనే బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీ చేసిన సిఫారసులకు అనుగుణంగా, మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థకు అంగీకారం తెలిపింది. 1959 అక్టోబర్ 2న రాజస్థాన్‌లో, అదే సంవత్సరం అక్టోబర్ 11న ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యవస్థ అమలులోకి వచ్చింది. మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రారంభించటంలో మన రాష్ట్రం రెండవ స్థానం ఆక్రమించటం మనకు గర్వ కారణం.

సుమారు రెండు దశాబ్దాల పాటు పంచాయితీరాజ్ వ్యవస్థను అమలు చేసిన తరువాత, ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని నియమించగా, 1978లో ఈ కమిటీ పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించవలసిందిగా సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులకు అనుగుణంగా చర్యలు చేపట్టిన అతికొద్ది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. తరువాత పలు కమిటీలు తమ నివేదికల్లో ఇదే సూచన చేశాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 1989లో 64వ రాజ్యాంగ సవరణకు పూనుకుంది. అయితే, ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించినప్పటికీ, రాజ్యసభలో వీగిపోవటంతో, ప్రయత్నానికి తాత్కాలికంగా తెరపడింది. మళ్లీ 1992లో ఇదే లక్ష్యంతో తీసుకువచ్చిన 73వ రాజ్యాంగ సవరణ బిల్లుకు డిసెంబర్ 22న లోక్‌సభ, 23న రాజ్యసభ ఆమోదముద్ర వేయటంతో పంచాయితీరాజ్ సంస్థల రాజ్యాంగ బద్ధతకు మార్గం సుగమమైంది. ఫలితంగా 73వ రాజ్యాంగ సవరణ 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చి, దేశంలోని పంచాయితీరాజ్ సంస్థలు మరింత వికాసం చెందడానికి, రాజ్యాంగ బద్ధత పొందడానికి, మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించడం ద్వారా, వారి రాజకీయ సాధికారతకు దోహదపడింది.

ఆ తరువాత కూడా పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేసే దిశగా కేంద్రప్రభుత్వం తన ప్రయత్నాలను ఆపలేదు. జాతీయ స్థాయిలో ప్రత్యేకంగా పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. ఈ శాఖ రాష్ట్రాలలో అనేక సమావేశాలు జరిపి, పంచాయితీరాజ్ సంస్థల బలోపేతానికి తగిన వ్యూహాలను, యాక్టివిటీ మ్యాపింగ్‌ను పూర్తి చేసి, వివిధ రాష్ట్రాల్లో పంచాయితీరాజ్ సంస్థలకు అధికారాల బదిలీ ప్రక్రియను వేగవంతం చేసింది. అందుకు ముందుకు వచ్చిన రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఇస్తోంది. దేశంలోని అన్ని జిల్లాల్లోను జిల్లా ప్రణాళికా కమిటీల ఏర్పాటును పూర్తి చేసింది. నిధుల లేమితో సతమతమవుతున్న పంచాయితీరాజ్ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు, బిఆర్‌జిఎఫ్ కార్యక్రమ నిధుల రూపంలో పెద్ద మొత్తంలో నిధులను అందజేస్తూ, నిధుల కొరతను తీరుస్తోంది.

అంతేకాక, వీరప్పమొయిలీ అధ్యక్షతన ఏర్పాటు అయిన 2వ పరిపాలనా సంస్కరణల కమిటీ చేసిన సిఫార్సులకు అనుగుణంగా రాజ్యాంగంలోని 243 (జి) అధికరణకు సవరణ తీసుకుని రావటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఈ దిశలో కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ కూడా 2011-16 మధ్యకాలంలో పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి ఒక వ్యూహప్రణాళికను రూపొందించింది. ఇది అమల్లోకి వస్తే, పంచాయితీరాజ్ సంస్థలు మరింత ప్రజాస్వామికంగా, సమర్థవంతంగా తయారవుతాయి.

మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఘనతను సాధించిన ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ సంస్థలకు అధికారాలను బదలాయించటంలో కూడా ముందే ముందడుగు వేసింది. 29 అంశాలకు సంబంధించిన యాక్టివిటీ మ్యాపింగ్ పూర్తి చేసి, 10 కీలక శాఖలకు చెందిన అధికారాలను బదిలీ చేసింది. ఇవి అమలు అయ్యేలా చూడటానికి జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రత్యేక కమిటీలు ఇప్పటికే ఏర్పాటయ్యాయి.

అయితే, పంచాయితీరాజ్ సంస్థలకు అధికారాల బదిలీ నేపథ్యంలో ముఖ్య ఆటంకంగా ఉన్న అంశం ఆ సంస్థల్లోని ప్రజా ప్రతినిధులు, సిబ్బందిలో కనబడుతున్న సామర్థ్యాల లేమి. సామర్థ్యాల పెంపుదలకు ప్రత్యేకంగా బిఆర్‌జిఎఫ్, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన కార్యక్రమాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు అందజేస్తూ, కృషి చేస్తున్నాయి. ఈ కృషి నేపథ్యంతో పంచాయితీరాజ్ సంస్థల్లోని ప్రజాప్రతినిధులు, సిబ్బంది ముందుకు వచ్చి, తమ సామర్థ్యాలను పెంచుకోవటానికి ఇతోధికంగా తమవంతు కృషి చేస్తారని, తద్వారా అధికారాల వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి దోహదపడతారని ఆశిద్దాం.

కె. చంద్రమౌళి

(కె. చంద్రమౌళి)

# ప్రస్తుత పారిశ్రామిక విధానం ఉభయతారకం: సి.ఎం. శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి

**రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ఇటు ప్రజలకు, అటు పారిశ్రామిక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా వుందని, వాటి ప్రయోజనాలు రెండు వర్గాలకు సమానస్థాయిలో అందాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పారు.**



మార్చి 23న మెదక్ జిల్లా జహీరాబాద్‌లో మహేంద్రా అండ్ మహేంద్రా సంస్థ ఏడాదికి లక్ష యూనిట్లు ఉత్పత్తి చేసే ట్రాక్టర్ కర్మాగారానికి హైదరాబాద్ నుంచి లాంఛనంగా ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ''ఒకరోజు క్రితమే డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సిస్టమ్‌కు సంబంధించి ప్లాస్టిక్ పరిశ్రమ ఉత్సవాన్ని ప్రారంభించామని, అదేమాదిరి ఈ రోజు ట్రాక్టర్ కర్మాగారానికి భూమిపూజ చేశామని, ఈ రెండూ రైతుకు మేలు చేకూర్చేవే కావడం సంతోషదాయకం'' అని అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కోసం ఇటీవ ఒక్క రోజులోనే రూ. 25 వేల కోట్ల పెట్టుబడులతో నెలకొల్పనున్న సంస్థలకు అనుమతి ఇచ్చామని, వీటివల్ల 32 వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు పైప్‌లైన్‌లో వున్నాయని, రాయల్ ఎన్‌ఫీల్డ్, టాటా ఎయిరోస్పేస్, బ్రైటన్, కాంటినెంటల్ కార్బన్ తదితర సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో ఫ్యాక్టరీలను నెలకొల్పుతున్నాయని ముఖ్యమంత్రి తెలియజేశారు.

దేశంలోనే పారిశ్రామిక రంగానికి అతి తక్కువ టారిఫ్‌తో అందజేస్తున్నామని, పన్నులు ఇతర రాయితీలలో కూడిన ఉత్తమమైన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు. మహేంద్రా అండ్ మహేంద్రా సంస్థ రాష్ట్రంలో ఖాయిలాపడిన సంస్థలైన ఆల్విన్‌నిసాన్, సత్యం కంప్యూటర్స్ వంటివాటిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తుందని అభినందించారు. ప్రతికూల వాతావరణాన్ని కూడా అనుకూలంగా మార్చే యాజమాన్య పద్ధతులను మహేంద్రా అవలంబిస్తుందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. మహేంద్రా సంస్థ రాష్ట్రంలో 16 వేల మందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని అన్నారు.

భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ గీతారెడ్డి మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఈ పరిశ్రమను నెలకొల్పడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీల గురించి, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసీ గురించి ఆమె వివరించారు. తొలుత మహేంద్రా సంస్థకు చెందిన విశ్వంభర మిశ్రా స్వాగతం పలికారు. ఈ సభలో శ్రీ మహేంద్రా సంస్థకు చెందిన పవన్ గోయెంకా, రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శాంబాబ్, మెదక్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

☆

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సమీక్ష





*రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరుపై మార్చి 17, 18 తేదీల్లో మెదక్, నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన శాసనసభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్*



Sthanka_Aprilcolo.indd 26 31/03/11 1:26 PM

**చీదేడు గ్రామ పంచాయితీలో కీ - క్యాప్ విధానం ద్వారా వచ్చిన సామాజిక చైతన్యం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దృష్టిని ఆకర్షించింది.**

మార్చి 18 న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి బి.కె. సిన్హా, ఐ.ఏ.యస్. చీదేడును సందర్శించటానికి, అదే గ్రామంలో రాత్రి బస చేయటానికి పర్యటనను ఖరారు చేసుకొన్నప్పటికీ, అనివార్య కారణాల వల్ల పర్యటన రద్దయింది. ఐతే చీదేడులో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజలలో వచ్చిన సామాజిక చైతన్యాన్ని గూర్చి ప్రత్యక్షంగా తెలుసుకొనేందుకు మరొక సారి తప్పక వస్తానని, భవిష్యత్‌లో కీ-క్యాప్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని ఆయన తన శుభాకాంక్షలతో కూడిన సందేశాన్ని అపార్డ్ కమీషనర్‌కు పంపారు. మార్చి 18 న చీదేడును సందర్శించిన అపార్డ్ కమీషనరు శ్రీ కె. చంద్రమౌళి




# కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దృష్టిని ఆకర్షించిన చీదేడు గ్రామ పంచాయితీ



గ్రామస్థులతో మాట్లాడుతూ, గ్రామం నుండి 60 మందితో కూడిన ఒక బృందాన్ని గంగదేవి పల్లి పంపుతామని, ప్రజా భాగస్వామ్యం అంటే ఎలా ఉండాలో గంగదేవి పల్లి నుండి తెలుసుకోవాలని, గ్రామ సందర్శన అనంతరం చీదేడునును కూడా అదే విధంగా అభివృద్ధిపర్చుకోవాలని అన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించటం, అటవీ సంరక్షణ, జల సంరక్షణ పనులు చేపట్టటానికి చీదేడు భౌగోళికంగా అనువైన ప్రదేశమని, అందుబాటులో ఉన్న పథకాలను వినియోగించుకొని, గ్రామాన్ని అభివృద్ధి పర్చుకోవటానికి అందరూ చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏమీ ఉండదని చెబుతూ, అందుకు ఉదాహరణగా పురాణాలలోని టిట్టిభం - సముద్రుడి కథను ఉటంకించారు. గ్రామంలో మహిళలలో రక్త హీనత అధికంగా ఉన్నదనీ, ఇది తగ్గాలంటే మహిళలు సంతులిత ఆహారం తీసుకోవాలని, ఆహారంతో పాటు అంగనువాడీ కేంద్రం ద్వారా సరఫరా చేసే ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు తప్పని సరిగా వాడాలని ఆయన అన్నారు.

**వార్తల్లో 'అపార్డ్'**

సర్పంచ్ అనసూయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఆర్.డి.ఏ., డి.డబ్ల్యు.యం.ఏ. ప్రాజెక్టు డైరెక్టరు, ఎం.పి.డి.ఓ. యాదయ్య, తహసీల్దార్ బలరామ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అపార్డ్ కీ క్యాప్ ప్రయోగం రాష్ట్రంలో 75 గ్రామాలకు విస్తరణ

**విజ్ఞానవంతం అయిన సమాజంలోనే ప్రజలు తమ హక్కులు, అవకాశాలు తాము తెలుసుకోగల్గుతారని, ఈ దిశగా ప్రజలను చైతన్యపర్చి, సాధికారకం చేయగలగటం గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధుల ద్వారానే సాధ్యమవుతుందని అపార్డ్ కమీషనర్ చంద్రమౌళి అన్నారు. గ్రామంలో ఉన్న యువతను సమీకరించి భారత నిర్మాణ వాలంటీర్లుగా నమోదు చేసుకొని, గ్రామ నిర్మాణానికి, వికాసానికి కృషి చేస్తే గ్రామ సీమలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.**

రంగా రెడ్డి జిల్లా మంచాల మండలం చీదేడు గ్రామ పంచాయితీలో గత 3 నెలలుగా అమలు చేసిన కీ క్యాప్ విధానాన్ని దృష్టిలో ఉంచుకొని. ఇదే ప్రయోగాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 75 గ్రామ పంచాయితీలలో అమలు చేయనున్నట్లు ఆయన తెలియచేసారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి 12 పంచవర్ష ప్రణాళికలను అమలు పర్చి గ్రామీణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతున్నప్పటికీ నేటికీ గ్రామీణ ప్రాంతాలను నిరక్షరాస్యత, అనారోగ్యం, వైద్య సేవల లేమి, త్రాగు నీట సమస్య, పారిశుద్ధ్య లేమి తదితర సమస్యలు పట్టి పీడిస్తున్నాయని, దేశం ఆర్థికంగా వృద్ధి చెందుతున్నప్పటికీ అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయికి చేరటం లేదని ధనిక - పేదల మధ్య తార తమ్యాలు నానాటికీ పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. ఒక ప్రక్క ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిభను పరికించి చూస్తే 'నాసా' లో 34% ఉద్యోగులు భారతీయులు, బ్రిటన్‌లో పెట్టుబడులు పెట్టిన విదేశాలలో భారత దేశం 3వ స్థానం ఆక్రమిస్తోంది, అమెరికన్ యూనివర్సిటీల్లో 8000 మంది అధ్యాపకులు భారతీయులే, బ్రిటన్‌లోని వైద్య సిబ్బందిలో 25% భారతీయులే. సిలికాన్ వాలీలో 15.5% కంపెనీలు భారతీయులవే. మలేషియాలో 9% ప్రజలు భారతీయులే ఇలా చెప్పుకుంటు పోతే భారత దేశం ఎంతో అభివృద్ధి చెందినట్లు, ప్రకాశవంతంగా వెలిగిపోతున్నట్లు పైకి అన్పించవచ్చు కానీ పలు అంతర్జాతీయ సంస్థల నివేదికల ద్వారా మన దేశంలో మానవ అభివృద్ధి రంగంలో ఎంతో వెనుకబడి ఉన్నట్లు తెలుస్తోందని కమీషనరు శ్రీ చంద్రమౌళి అన్నారు. ఏ దేశంలో అయితే ఐ.పి.ఎల్ పేరుతో క్రికెట్‌పై కోట్లాది రూపాయాల మేర వ్యాపారం జరుగుతోందో అదే దేశంలో కోట్లాది మంది బి.పి.ఎల్. (దారిద్ర్య రేఖకు దిగువన నివసించే) కుటుంబాలు ఉండటం బాధాకరం అని ఆయన అన్నారు. నేటికీ మన దేశంలో 37% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు, 46% ప్రజలకు 3 పూట్ల తినటానికి తిండి దొరకని పరిస్థితులు ఉన్నాయి. దేశంలో పుట్టే పిల్లలలో 27% పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు, శిశుమరణాలు ప్రతీ 1000 సజీవ జననాలకి 52 సంభవిస్తుండగా, మాతృమరణాలు ప్రతీ లక్షకూ 254 సంభవిస్తున్నాయి. 18% ప్రజలకు సురక్షిత త్రాగు నీటి సదుపాయం లేక, 51 శాతం ప్రజలకు పారిశుద్ధ్య వసతులు లేక అనారోగ్యం పాలవుతున్నారు అని వివరించారు. దేశంలో 8 రాష్ట్రాలలో పేదరికం సబ్ సహారా ఆఫ్రికా దేశాల కంటే హీనంగా ఉండటం విచారించ దగ్గ విషయమని, ఉదాహరణకు మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి కాంగో దేశానికి పేదరికంలో సారూప్యతలు ఉన్నాయని తెలియచేసారు. 176 దేశాల సరసన అంతర్జాతీయ పేదరిక సూచికలో మన దేశం 63వ స్థానంలో ఉన్నదని మనకన్నా ముందు స్థానంలో టోగో, తరువాతి స్థానాన్ని హైతీ ఆక్రమిస్తున్నాయని వివరిచారు.

ఇటువంటి పరిస్థితులలో గ్రామ పంచాయితీలు చొరవ తీసుకొని ప్రతీ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగపర్చుకొని ప్రజా సంక్షేమానికి పాటు పడాలని ఈ దిశలో తొలి అడుగుగా 75 గ్రామాలలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకొని రావటానికి ప్రయత్నం ప్రారంభించామని ఈ ప్రయత్నంలో పంచాయితీ సర్పంచ్‌లు, గ్రామంలో స్వచ్ఛందంగా సేవలు అందచేయుటానికి ముందుకు వచ్చిన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉందని అన్నారు. మహాకవి కాళి దాసు చెప్పిన " ఎవరు ఏ పనిలో నిష్ణాతులో అటువంటి వారిని ఆపని కోసం వినియోగించినట్లయితే సత్ఫలితాలు సాధించవచ్చనే సూక్తి ప్రకారం ఇప్పటికే గ్రామీణ ప్రజల జీవన స్థితి గతులలో మార్పును తీసుకొని రావటానికి ప్రయత్నిస్తున్న 75 గ్రామ పంచాయితీ సర్పంచ్‌లను ఈ బృహత్తర కార్యక్రమం కోసం ఎంపిక చేయటం జరిగిందని అన్నారు. అధికారాలతో సంబంధం లేకుండా స్వయం సహాయక ప్రవృత్తితో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలుగచేసన్తూ గ్రామాలని ముందుకు తీసుకొని వెళ్ళటంలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీదేడు గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యులు, భారత్ నిర్మాణ్ వాలంటీర్లు గత 3 నెలల్లో చీదేడ్ గ్రామంలో వచ్చిన చైతన్యం గూర్చి వివరించారు. ల్యాబ్ టు ల్యాండ్, కీ - క్యాప్ ప్రయోగం పై సి.ఎన్.ఆర్.యం. సెంటర్ హెడ్ శ్రీ హెచ్ కూర్మారావు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అపార్డు కోర్ కమిటీ సభ్యులు డిప్యూటీ డైరెక్టర్ డా. కృష్ణ మోహన్ రావు, సి.డబ్ల్యు.సి.డి. సెంటర్ హెడ్ శ్రీమతి విజయలక్ష్మి, ఫ్యాకల్టీ సభ్యులు డా. శ్రీనివాస రావు, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చీదేడు యువతకు తేనె టీగల పెంప క



**అపార్డ్ కీ - క్యాప్ కార్యక్రమంలో భాగంగా యువత దృష్టిని స్వయం ఉపాధి రంగం వైపు మళ్ళించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా చీదేడు గ్రామంలో చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న 7 మందిని ఎంపిక చేసి వారికి తేనెటీగల పెంపకంలో శిక్షణ అందచేయటానికి పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదవేగి గ్రామానికి ప్రత్యేకంగా పంపటం జరిగింది.**

మార్చి 5 నుండి 11 వరకూ పెద వేగిలో నేషనల్ బీ - బోర్డు ఆధ్వర్యంలో భారతీయ వికాస్ సంస్థాన్ వారి శిక్షణలో తేనెటీగల పెంపకంలోని మెళకువలను విశ్రాత శాస్త్రజ్ఞుడు శ్రీ కె. సుబ్బారావు నుండి చీదేడు యువత ఆకళింపు చేసుకొని గ్రామానికి తిరిగివచ్చారు. వ్యవసాయ ప్రాధాన్యత గల మన దేశంలో తేనెటీగల ద్వారా మనకు అతి విలువైన తేనెతో పాటు పుప్పొడి, ప్రొపోలిన్, రాయల్ జెల్లి, తేనె మైనం, బీ వినమ్ మొదలగు అతి ముఖ్యమైన పదార్థాలు లభిస్తాయి. ఈ పదార్థాలే కాకుండా తేనెటీగల వల్ల పరపరాగ సంపర్కం జరిగి ఇతర పంటలు ఎక్కువగా పండి రైతుకు ఎక్కువగా దిగుబడి వచ్చేందుకు ఎంతో సహకరిస్తున్నాయి. దీనిని గుర్తించిన భారత ప్రభుత్వం బహుళ ప్రయోజనం గల తేనెటీగల పరిశ్రమ అభివృద్ధి కొరకు తగిన శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్నది. ఈ పరిశ్రమ నిరుద్యోగులకు ఉపాధిగా, వ్యవసాయదారులకు ఒక అనుబంధ పరిశ్రమగా, ఔత్సాహికులకు ఒక హాబీగా ఉపయోగపడుతుంది. ఇంతే కాకుండా తేనెటీగలు పర్యావరణ సమతుల్యానికి (ఎకాలాజికల్ బ్యాలెన్స్) కూడా దోహదపడతాయి. తేనెటీగలు చాలా కష్ట జీవులు. దాదాపు 50 లక్షల పువ్వుల నుండి సేకరిస్తే కాని ఒక కిలో తేనె తయారు కాదు. మకరందాన్ని సేకరించే పనిలో తేనెటీగలు తమ జీవిత కాలంలో ప్రయాణం చేసే దూరం ఎంతుందంటే అది భూమిని 4 సార్లు చుట్టి వచ్చినంత దూరం. ఈ తేనెటీగలు తుమ్మెద జాతికి చెందిన ఏపిస్ అనే ఒక ప్రజాతికి చెందినవి.

నేషనల్ బీ బోర్డు ద్వారా అపార్డు అందచేసిన ఈ శిక్షణా కార్యక్రమంలో తేనెటీగల పెంపకానికి సంబంధించిన మౌలిక అంశాలు, పెంపకానికి అనువైన ప్రదేశాల ఎంపిక, తేనెటీగల ఎంపిక, సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ తదితర విషయాలపై సమగ్ర అవగాహనను అందచేయటం జరిగిందని శిక్షణ పూర్తి చేసుకొన్న యువకులు అంటున్నారు. కొద్ది రోజుల్లో తేనెటీగల పెంపకాన్ని చీదేడులో చేపట్టటానికి యువత సంసిద్ధులౌతున్నారు. అపార్డ్ కీ - క్యాప్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పని చేయటానికి ముందుకు వచ్చిన విశ్రాంత లెక్చరర్ శ్రీ వి లక్ష్మీనారాయణ నేతృత్వంలో చీదేడు గ్రామ యువకులు యాదయ్య, ప్రకాష్, రాజు, శేఖర్, అనిల్, రాంబాబు, వెంకటేశ్‌లు ఈ శిక్షణ పూర్తి చేసుకొన్న వారిలో ఉన్నారు.

## తేనె టీగల పెంపకంలో కీలక అంశాలు

తేనె టీగల పెంపకం క్రింద ఇవ్వబడిన మూడు విషయాలపై ఆధారపడి ఉంటుంది.

ఎ. మంచి ఎపియరి ప్రదేశం

బి. మంచి తేనె టీగలు

సి. సక్రమ నిర్వహణ

**ఎ) మంచి ఎపియరి ప్రదేశం**

1. ఎపియరి ప్రదేశం రోడ్డును చేరటానికి అనువుగా ఉండాలి.
2. రహదారికి చాలా దగ్గరగా ఉండకూడదు. ఎందుకంటే వాహనాల వల్ల తేనెటీగలకు ప్రమాదం జరుగవచ్చును.
3. ప్రదేశం ప్రకృతి సిద్ధంగా లేక కృత్రిమంగా పెంచడానికి అనువుగా ఉండాలి.
4. సంవత్సరంలో ఎక్కువ కాలం తేనె సాంద్రత ఎక్కువగా ఉండే పూలతోటలు, పంట పొలాలు కలిగి ఉండాలి.
5. వెలుతురు ధారాళంగా ఉండాలి.

**బి) మంచి తేనెటీగల ఎంపిక :**

పెట్టుబడికి ఫ్లోరల్ కండిషన్స్‌కి అనుకూలంగా రెండు రకాల పెంపుడు తేనెటీగలైన ఏపిస్ సెరేనా లేదా ఏపిస్ మెల్లిఫ్లోరాలలో ఏదో ఒకటి ఎంచుకోవాలి.

**సి) సక్రమ నిర్వహణ :**

తేనెటీగల ప్రవర్తనకు అనుగుణంగా తేనెటీగల కాలనీలను నిర్వహించాలి. తేనెటీగల కాలనీలను తరచుగా పరిశీలిస్తూ ఉండాలి.

తేనెటీగల నిర్వహణ క్రింద ఇవ్వబడిన 5 ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా ఉండాలి.

1. తగినంత మకరందాన్ని నిల్వ ఉంచడానికి అవకాశం కల్పించాలి.
2. నిల్వ ఉంచడానికి, మకరందం నుండి తేనెగా మార్చటానికి తగిన ప్రదేశాన్ని కల్పించాలి.



# ...ప కంపై ప్రత్యేక శిక్షణ

3. తగిన సమయంలో తేనె తెట్ట నుంచి తేనెను సేకరించాలి.
4. శత్రువుల నుండి, అకాల పరిస్థితుల నుండి కాలనీలను రక్షించడానికి తగిన ఏర్పాటు చేయాలి.
5. ఆహారం లభించనపుడు కృత్రిమమైన ఆహారాన్ని అందించటం లేదా హైగ్రేషన్ చేయాలి.

### తేనెటీగల పెంపకానికి తగిన సమయం

వసంత ఋతువు తేనెటీగలు పెంచటానికి అనువైన సమయం. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా లేదా పేరొందిన కంపెనీల నుండి మంచి తేనెటీగలను, పెట్టెలను సంగ్రహించాలి. కనీసం 4 ఫ్రేముల నిండా బ్రూడ్ కలిగిన, రాణి తేనెటీగలు, సరిపోయినంత ఆహారం నిల్వ ఉన్న పెట్టెను సంగ్రహించాలి.

### ఎపియరిలో పెట్టెలను ఉంచే విధానం

పెట్టెలను అడ్డు వరుసలుగా ఉంచాలి. ఒక్కొక్క అడ్డు వరుసకు సుమారు 1-2 మీటర్ల దూరం, అడ్డువరసకు అడ్డువరుసగా 3-4 మీటర్లు ఉండేటట్లు అమర్చాలి. పెట్టెల ద్వారం తూర్పు వైపునకు ఉంచాలి.

### తేనెటీగల కాలనీలను పరిశీలించటం

బీ కాలనీలను తరుచుగా పరిశీలిస్తూ ఉండాలి. వాటి పని విధానం, వాటికి సమయానుకూలంగా అవసరమైన వాటిని సమకూర్చాలి. బీ కాలనీ తెరుచునప్పుడు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.

1. తేనెటీగలకు సరిపడే ఆహారం లభిస్తుందా, లేదా పరిశీలించి, లేకుంటే కృత్రిమమైన ఆహారాన్ని అందించాలి. ప్రతి కాలనీకి 2-5 కేజీల ఆహారం నిల్వ ఉండాలి.
2. రాణి తేనెటీగ ఉన్నదా లేదా పరిశీలించాలి. రాణి తేనెటీగ ఏవిధంగా గ్రుడ్లు పెడుతుందో గమనించాలి. లేనట్లైతే వేరే రాణి తేనెటీగను అందులో ఉంచాలి.
3. గుడ్లు పెట్టడానికి, మకరందాన్ని ఉంచడానికి తగినన్ని ఫ్రేములు అమర్చాలి.
4. శత్రువుల నుండి, రోగాల నుండి కాపాడటంలో తగిన శ్రద్ధ చూపాలి.
5. వీలైనంత వరకు కాలనీలను తెరవరాదు. తెరచినా, వాటి నిత్యకృత్యాలకు ఆటంకం కలిగించరాదు.

### బీ కాలనీలను చూసుకునే విధానం

1. ఎక్కువగా వేడి గాలులు, చాలా చల్లని వాతావరణంలో బాక్సులను (కాలనీలలో) తెరవరాదు.
2. బీ వీల్ ధరించి బాక్సులను తెరవాలి.
3. నల్లటి, ముదురు రంగు దుస్తులు ధరించరాదు.
4. తలకు సువాసన, గాఢమైన వాసన వచ్చే తల నూనెలు ఉపయోగించకూడదు.
5. ఫ్రేములను విదల్చకూడదు.
6. తేనెటీగ కరచిన దాని ముల్లును హైవ్ టూల్‌తో పైనుంచి కాక రెండు మూలాలతో తొలగించాలి.
7. ఫ్రేములను తీసేటప్పుడు, పెట్టటప్పుడు తేనెటీగలు నలిగి పోకుండా చూడాలి.

**బీ ఫ్లోరా, ఫ్లోరల్ క్యాలెండర్ :** ఫ్లోరల్ క్యాలెండర్ అనగా కాలనీల చుట్టు ప్రక్కల తేనెటీగలకు లభించే పుష్పించే వృక్ష సంపద. దీని గురించి ఆ ప్రదేశంలో ఏఏ కాలంలో పుప్పొడి, మకరందం లభిస్తుందో క్యాలెండర్ తయారు చేయాలి.

తేనెటీగలు పుష్పాల నుండి పుప్పొడిని, మకరందాన్ని తమ ఆహారంగా సేకరిస్తాయి. ఏ వృక్షాలు, మొక్కల నుండి సంగ్రహిస్తాయో వాటిని బీ- ఫ్లోర అంటారు. తేనెటీగల పెంపకందారు మకరందం, పుప్పొడి ఎక్కువ లభించే తోటలు, చెట్లు గల ప్రదేశాన్ని ఎన్నుకోవాలి. ప్రదేశాన్ని ఎన్నుకొనేటప్పుడు ఈ క్రింది సమాచారాన్ని సేకరించాలి.

1. 1-2 కి.మీ వ్యాసార్థంలో లభించి బీ - ఫ్లోరా సాంద్రత
2. మకరందం, పుప్పొడి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయా లేదా
3. పుష్పించే సమయం
4. చెట్ల సాంద్రత

20 కేజీల తేనెను సేకరించడానికి ఒక కాలనీ తేనెటీగలకు సుమారు 100 పుష్పించే వృక్షాలు అవసరం లేదా 2-4 ఎకరాలలో పుప్పొడి, మకరందం లభించే పంట పొలాలు అవసరం.

### భారత దేశంలో మకరందం, పుప్పొడి ఎక్కువగా లభించే మొక్కలు లేదా పొలాలు

అకేసియా, బాటల్ బ్రష్, బెరసీమ్, ఒకనీట్, సైట్రస్ కాటన్, యుకలిప్టస్, జామూన్, లిచి, రబ్బరు, రొబీనియ, సన్‌ఫ్లవర్, సర్సన్, శీశమ్, సోప్ నట్, టూన్, టోరియా.

భారతదేశంలో తేనె ఉత్పత్తి ప్రధాన ధ్యేయంగా తేనెటీగల పెంపకం జరుపుతున్నాం. తేనే కాకుండా ఎన్నో విలువైన పదార్థాలు కూడా లభిస్తాయి. పెద్ద యెత్తున రాణి తేనెటీగలను పెంచి మంచి ఆదాయాన్ని పొందవచ్చు. ఇవేవీ కాకుండా వీటి వల్ల పర పరాగ సంపర్కం జరిగి రైతులకు, తేనెటీగల పెంపకందార్లకు పంటల ఉత్పత్తి కూడా అభివృద్ధి అవుతుంది. ఒక కాలనీ ద్వారా సుమారు 500 రూ. స్థిరంగా ఉంచి మైగ్రేషను వల్ల రూ. 1500 వరకు సంపాదించవచ్చు. ఈ ఆదాయం, సమయాన్ని బట్టి వైశాల్యాన్ని బట్టి మారుతూ ఉంటుంది.

**వి. లక్ష్మీనారాయణ**

# సంపూర్ణ పారిశుధ్య సాధన దిశలో చీదేడు



**గ్రామీణ ప్రాంతాలలో సామాజిక చైతన్యం కల్పించటం ద్వారా ప్రజలను సాధికారకం చేయాలనే సంకల్పంతో అపార్డ్ చేపట్టిన కీ - క్యాప్ కార్యక్రమం ప్రజా మన్ననలను అందుకుంటోంది. రంగారెడ్డి జిల్లా మంచాల గ్రామ పంచాయితీలో చేపట్టిన కీ-క్యాప్ ప్రయోగంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములవుతున్న తీరును చూసి మండలంలోని ఇతర గ్రామ ప్రజలు కూడా తమ గ్రామాలలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.**

వివరాలలోకి వెళితే, గత 3 నెలలుగా కీ - క్యాప్ కార్యక్రమంలో భాగంగా అపార్డు అందచేస్తున్న శిక్షణల సహాయంతో స్ఫూర్తి పొందిన చీదేడు గ్రామ సర్పంచ్ శ్రీమతి అనసూయ, ఇతర వార్డు సభ్యులు, భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చీదేడులో పలు చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. గంగదేవి పల్లి గ్రామం సాధించిన అభివృద్ధిని గూర్చి అపార్డు రూపొందించిన డాక్యుమెంటరీ ఫిల్మ్ చూసిన తరువాత, గంగదేవి పల్లి సర్పంచ్ శ్రీ కూనం రాజమౌళి ఇచ్చిన సలహాలతో తమ గ్రామాన్ని కూడా గంగదేవి పల్లిలా అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పాన్ని నిర్దేశించుకొన్నట్లు గ్రామ సర్పంచ్ శ్రీమతి అనసూయ ఆత్మ విశ్వాసంతో చెప్పున్నారు. ప్రతీ శుక్రవారం గ్రామాన్ని సందర్శిస్తున్న అపార్డు బృందం గ్రామ అభివృద్ధికి చేయూతనిస్తున్న తీరు అభినందనీయం అంటారు అదే గ్రామంలో పనిచేస్తున్న అంకురం - సంగమం - ఫోరం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శంకరయ్య.

### సంపూర్ణ పారిశుధ్య సాధనకు నడుంబిగించిన యువత

యువత తల్చుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదంటారు. చీదేడు గ్రామ అభివృద్ధికి నడుంబిగించిన భారత్ నిర్మాణ వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్లు లేని కుటుంబాల వివరాలు సేకరించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ సహకారంతో 130 మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు టి.ఎస్.సి. పథకం క్రింద మంజూరు చేయించుకొన్నారు. గ్రామంలో 8 వీధి కుళాయిల నుండి వృధాగా పోతున్న నీటిని అరికట్టేందుకు ప్రతీ కుళాయికి ఆన్ - ఆఫ్ హెడ్‌లను ఏర్పరచి, నీటిని పొదుపు చేయవలసిన ఆవశ్యకత గూర్చి గ్రామ ప్రజలలో చైతన్యం తీసుకొని వచ్చారు.

గ్రామం నడిబొడ్డులో దశాబ్దాల క్రితం నిర్మించిన ఇళ్ళు శిధిలావస్థకు చేరటంతో ఆ ప్రదేశాలలో వర్షాకాలం నీరు నిల్వ ఉండటం, పిచ్చి మొక్కలు పెరగటం వల్ల, క్రిమికీటకాలు, దోమలు ఎక్కువగా ఉంటున్నాయని భావించిన యువత గ్రామ పంచాయితీ సహకారంతో ఇప్పటికే 7 ఇళ్ళను కూలగొట్టి చదును చేసారు. వీటిలో ఒక స్థలాన్ని ఆటస్థలంగా మలచటానికి యువత ప్రయత్నిస్తున్నారు. వాలీబాల్, బాడ్మింటన్, షటిల్, టెన్నికాయిట్ వంటి ఆటలు ఆడటానికి అనువుగా ఈ స్థలాన్ని అభివృద్ధి చేయటానికి ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించారు.

# ఉపాధి హామీ సాంకేతిక శిక్షణా మార్గదర్శినిని విడుదల చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులకు, క్షేత్ర సహాయకులకు ఉపయుక్తమయ్యే విధంగా అపార్డు రూపొందించిన సాంకేతిక శిక్షణా మార్గదర్శినిని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ బి.కె. సిన్హా విడుదల చేసారు.**




అపార్డ్ కీ క్యాప్ కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని రూపొందించారు. జాతీయ గ్రామీణాభివృద్ధి అకాడమీ హైదరాబాద్‌లో మార్చి 23 న దేశంలోని ఇ.టి.సి.ల ప్రిన్సిపల్స్‌తో నిర్వహించిన కల్లోక్వియంలో పాల్గొన్న శ్రీ బి.కె. సిన్హా మాట్లాడుతూ, అపార్డ్ రూపొందించిన సాంకేతిక సహాయకుల మార్గదర్శిని క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి పనుల మెజర్‌మెంట్లు తీసుకొనటంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, క్షేత్ర గణితం చదవని వారికి కూడా సులభమైన రీతిలో సాంకేతిక, గణిత శాస్త్ర విషయాలపై అవగాహనను పెంపొందింపచేస్తూ ఉపాధి హామీ నిర్మాణాల కొలతలను సులభంగా తీసుకోవటానికి, కూలీలకు నిక్కచ్చిగా వేతనాలు అంద చేయటానికి సహాయకారిగా ఉంటుందని ఆయన అన్నారు. పుస్తకాన్ని రూపొందించిన అపార్డును అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఐ.ఆర్.డి., డైరెక్టర్ జనరల్ శ్రీ మాత్యూ కున్నాంకల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం.వి. రావు, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ నితేన్‌చంద్ర, రాజేంద్రనగర్, హసన్‌పర్తి, బాపట్ల, శ్రీకాళహస్తి ఇ.టి.సి. ల ప్రిన్సిపల్స్ శ్రీయుతులు రంగా, ఆశీర్వాదం, ప్రసూనారాణి అనంతరామ్, సజ్జా సుబ్బారావు, డా. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అపార్డు ప్రతినిధులుగా డిప్యూటీ డైరెక్టర్ డా. కృష్ణ మోహన్‌రావు, సి.ఎన్.ఆర్.యం. సెంటర్ హెడ్ శ్రీ హెచ్. కె. రావు, మీడియా & పబ్లికేషన్స్ సెంటర్ హెడ్ డా. శివశంకర ప్రసాద్‌లు కూడా పాల్గొన్నారు. ■

# ఉపాధి పని తీరు భేష్





**రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులను పరిశీలించటానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి బి.కె. సిన్హా మార్చి 18న మెదక్ జిల్లాను సందర్శించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల తీరును పరిశీలించిన పిదప ఆయన పథకం అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్, రాయిపల్లి (డి), మాచునూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు.**

పస్తాపూర్‌లో లక్ష్మయ్య పొలంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి పనుల వల్ల ఏ మేరకు ప్రయోజనం పొందుతున్నారని కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు పోస్టాఫీస్ నుంచి డబ్బులు అందిస్తున్న విషయంపై ఆరా తీశారు. సెల్‌ఫోన్ ద్వారా కూలీల హాజరు ఇ.ఎం.ఎం.ఎస్. గూర్చి సిబ్బంది వివరించారు. రాయిపల్లి(డి) గ్రామంలో ఇందిరా క్రాంతి పథం అధ్వర్యంలో రైతులు చేపట్టిన సుస్థిర వ్యవసాయ సాగు విధానాన్ని పరిశీలించారు. రైతులు భూసారాన్ని ఏ విధంగా పెంచుకుంటున్నారో అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు 30 గేదెలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాలతో సమావేశమై పావలా వడ్డీ, ఇన్సూరెన్సు, బ్యాంక్ రుణాలు, స్కాలర్‌షిప్‌లు, ఉపాధి, అభయ హస్తం తదితర పథకాలతో ఏ మేరకు ప్రయోజనం పొందారనే విషయాన్ని అడిగి తెలుసుకొన్నారు. మాచునూర్‌లో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న కమ్యూనిటీ రేడియో నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర రూరల్ డెవెలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీమతి జయలక్ష్మి, ఈజీఎస్ డైరెక్టర్ ఎ. మురళి, కలెక్టర్ సురేష్ కుమార్, జె.సి. విజయకుమార్, డిఆర్‌డిఏ పి.డి. రవీందర్, డ్వామా పి.డి. అనురాధ, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ హిమబిందు, డిడిఎస్ డైరెక్టర్ పి.వి. సతీష్, రాయిపల్లి (డి) సర్పంచ్ కొండాపురం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ■

# కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బడ్జెట్ - ఇదీ....

**గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 2011-12 సంవత్సరం బడ్జెట్‌లో మొత్తం రూ. 74,100/- కోట్లు వివిధ పథకాల క్రింద కేటాయించారు.**

2010-11 ఆర్థిక సంవత్సరంలో సవరించబడిన అంచనాల ప్రకారం కేటాయించిన నిధులు రూ. 76,337.50 కోట్లతో పోల్చితే 2011-12 సంవత్సరానికి చేసిన కేటాయింపులు స్వల్పంగా తక్కువగా ఉన్నప్పటికీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాలకు అవసరం అయిన నిధుల కేటాయింపులు ఎప్పుడు అవసరమైతే అప్పుడు పెంచుకొనేందుకు వీలు ఉన్నది కనుక ఈ మొత్తాన్ని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఖరారు చేయటం జరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ పార్లమెంట్‌లో వివరించారు. మొత్తం మీద జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్, ఎస్.జి.ఎస్.వై వంటి ప్రత్యేక గ్రామీణాభివృద్ధి పథకాల కోసం రూ. 2621.00 కోట్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం రూ. 40,000/- కోట్లు, ఇందిరా ఆవాస యోజన పథకం అమలుకు రూ. 8996 కోట్లు, కపార్ట్, పురా, ఎన్.ఐ.ఆర్.డి., డి.ఆర్.డి.ఎ.ల ద్వారా వివిధ కార్యక్రమాలకు ఇతర గ్రామీణాభివృద్ధి పథకాల కోసం రూ. 1076 కోట్లు, పి.యం.జి.ఎస్.వై. పథకం అమలుకు, రహదారులు, భవనాల నిర్మాణానికి రూ.18,217 కోట్లు, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి రూ. 3188 కోట్లు కేటాయించారు.

### జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్

1999 సంవత్సరం నుండి స్వర్ణ జయంతి గ్రామీణ రోజ్ గార్ యోజన అమలులోకి వచ్చింది.గ్రామీణ ప్రాంతాలలోని దారిద్ర్య రేఖకు దిగువన నివసించే పేదలకు వివిధ స్వయం ఉపాధి పథకాల స్థాపన కోసం ఆర్థిక సహాయం అందచేయటం, పేదలను సమీకరించి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేయటం, పేదల / స్వయం సహాయక సంఘాల సామర్థ్యాలు పెంపుదల చేయటం, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించటం, బ్యాంకుల ద్వారా ఈ సంఘాలకు పరపతి సౌకర్యం కల్పించటం, ఇతర మార్కెటింగ్ అవస్థాపనా సౌకర్యాలు కల్పించటం వంటి ప్రధాన ఉద్దేశ్యాలతో ఈ పథకం అమలు చేయబడింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో ఈ కార్యక్రమానికి నిధులు సమకూర్చుతాయి. (ఈశాన్య రాష్ట్రాలలో ఈ నిష్పత్తి 90:10గా ఉంటుంది.). ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసే లబ్దిదారులలో 50% యస్.సి, యస్.టిలు, 40% మహిళలు, 15% మైనారిటీలు, 3% వికలాంగులు తప్పనిసరిగా ఉండాలి.

గత దశాబ్ద కాలంలో యస్.జి.ఎస్.వై. కార్యక్రమాన్ని అమలు చేయటంలో గడించిన అనుభవం దృష్ట్యా, యస్.జి.యస్.వై. కార్యక్రమాన్ని విస్తృత పరుస్తూ, ఈ పథకాన్ని జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్‌గా నవీకరించారు. ఈ ఎన్.ఆర్.ఎల్.ఎం. ముఖ్య ఉద్దేశ్యమేమంటే గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్క పేద కుటుంబాన్ని స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్చటమే. ఇందుకు గాను వివిధ స్థాయిలలో ప్రత్యేక వ్యవస్థాగత ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేయటానికి ఈ ఎన్.ఆర్.ఎల్.యం. సహకరిస్తుంది.

స్వయం సహాయక సంఘాలకు శిక్షణ అందచేసి వారిలో వృత్తి విద్యా నైపుణ్యాలు పెంపొందించటానికి ప్రతి జిల్లాలో ఒక గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాన్ని (ఆర్.యస్.ఇ.టి.ఐ) ఏర్పాటు చేయటానికి కూడా ఈ ఎన్.ఆర్.ఎల్.ఎం. కృషి చేస్తుంది. మహిళా రైతులకు సుస్థిరమైన జీవనోపాధులను కల్పించటాన్ని మహిళా కిసాన్ సశక్తీకరణ్ పరియోజన్ అన్న ప్రత్యేక కార్యక్రమం కూడా ఈ ఎన్.ఆర్.ఎల్.ఎం.లో ఒక భాగంగా అమలు చేయబడుతుంది. 2011-12- ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ. 2621.60 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం కాక ఈశాన్య రాష్ట్రాలలో ఈ పథకం కోసం అదనంగా రూ. 292.40 కోట్లు కేటాయించారు.

### ఇందిరా ఆవాస యోజన

గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు దిగువన నివసించే కుటుంబాలకు గృహ వసతి కల్పించటానికి ఉద్దేశించబడిన పథకమిది. ఈ పథకం క్రింద షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెట్టి చాకిరీ నుండి విముక్తులైన వారు, ఇతర కులాలకు చెందిన వారు, వితంతువులు, దేశ సేవలో మరణించిన మిలటరీ / పారామిలటరీ దళాలకు చెందిన కుటుంబ సభ్యులు మొదలైన వారికి క్రొత్తగా ఇళ్ళు నిర్మించుకోవటానికి లేదా ప్రస్తుతం నివశిస్తున్న గృహాన్ని అభివృద్ధి పరుచుకోవటానికి అవకాశం ఉంది.

ఈ పథకం క్రింద కేటాయించిన నిధులలో కనీసం 60% శాతం నిధులను షెడ్యూల్డు కులాలు / తెగల ప్రజలకు, 3% వికలాంగులకు, 15% నిధులు మైనారిటీ వర్గాల ప్రజలకు గృహ నిర్మాణం కోసం వెచ్చిస్తారు.. ఈ పథకం క్రింద మంజూరు చేసే ఇళ్ళన్నీ సాధారణంగా మహిళల పేరు మీదే మంజూరు చేయటమన్నది ఒక ప్రత్యేకత. ఈ పథకంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 45,000/-లు పూర్తి సబ్సిడీగా అందచేస్తారు. కొండ ప్రాంతాలలో నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో రూ.48,500/- లు అందచేస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 75:25 నిష్పత్తిలో ఈ ఐ.ఏ.వై. పథకానికి నిధులు సమకూరుస్తాయి. ఆగస్టు 2009 నుండి ఇంటి స్థలం కూడా లేనటువంటి లబ్దిదారులకు ఇంటిస్థలం కోసం రూ. 10,000/-లు అదనంగా ఈ పథకం క్రింద అందచేస్తున్నారు. ఐ.ఏ.వై. పథక లబ్దిదారుల సమగ్ర అభివృద్ధి కోసం ఇతర కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలైన సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం, రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన, గ్రామీణ నీటి సరఫరా పథకం, ఎస్.జి.ఎస్.వై, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్., ఆమ్ ఆద్మీ బీమా యోజన వంటి పథకాలతో కూడా ఈ ఐఏవై పథకాన్ని జోడించి లబ్దిదారులకు గరిష్ట లబ్ది చేకూరేలా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. 2011-12 బడ్జెట్‌లో రూ. 8996 కోట్లు కేటాయించారు.

### ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పి.ఎం.జి.ఎస్.వై.)

గ్రామీణ ప్రాంతాలలో రహదారి సౌకర్యం లేని గ్రామాలకు అన్ని కాలాలలో ఉపయోగపడే రహదారుల సౌకర్యం కల్పించటానికి ఉద్దేశించినది పథకం. ఇది 100% కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. ఈ పథకం అమలుకు మైదాన ప్రాంతాలలో 500 జనాభా,

కొండ ప్రాంతాలలో (ఈశాన్య రాష్ట్రాలు - సిక్కిం, జమ్ము కాశ్మీర్, ఉత్తరాఖండ్), ఎడారి ప్రాంతాలలో 250 జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటారు. ఈ పథకం 25 డిసెంబరు 2000 నుండి అమలు అవుతోంది. ఇటీవల కాలంలో ప్రణాళికా సంఘంచే నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించబడిన 60 జిల్లాలలో కూడా ఈ పథకం అమలుకు నిబంధనలు సవరిస్తూ నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ఉన్న 250 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న గ్రామాలలో కూడా రహదారుల కల్పనకు నిధులు అందచేసేందుకు మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం 1,36,464 నివాసిత ప్రాంతాలలో దశల వారీగా ఈ పథకం క్రింద రహదారులను కల్పించటానికి లక్ష్యం నిర్దేశించుకున్నారు.

ఈ పథకానికి 2011-12 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ.18,217 కోట్లు కేటాయించారు.

### పురా పథకం

పట్టణ ప్రాంతాలలో ఉన్న మౌలిక సదుపాయాలను గ్రామీణ ప్రాంతాలలో కల్పించటం ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్యన ఉన్న అంతరాలను తగ్గించటం కోసం 'పురా' పథకం ప్రవేశ పెట్టారు. ఈ పథకం కోసం 2011-12 బడ్జెట్‌లో రూ. 10 కోట్లు కేటాయించారు. ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

### జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ

గ్రామీణాభివృద్ధి రంగంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటానికి, పరిశోధనలు నిర్వహించటానికి, వివిధ రాష్ట్రాలకు మార్గనిర్దేశనం చేయటానికి జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తోంది. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఈ సంస్థ పాత్ర అనిర్వచనీయమైనది. 2011-12 బడ్జెట్‌లో సంస్థ కార్యకలాపాలకోసం రూ.112.73 కోట్లు కేటాయించారు.

### కౌన్సిల్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ అండ్ రూరల్ టెక్నాలజీ (కపార్ట్)

గ్రామీణాభివృద్ధి రంగంలో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలను ప్రోత్సహించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజా భాగస్వామ్యం సాధించేందుకు ఉద్దేశించిన క్రొత్త క్రొత్త ప్రాజెక్టుల అమలు కోసం ఈ సంస్థ ఆర్థిక సహాయం అందచేస్తుంది. 2011-12 బడ్జెట్‌లో ఈ సంస్థకు రూ.100 కోట్లు కేటాయించారు.

### బి.పి.ఎల్. సర్వే

దారిద్ర్య రేఖకు దిగువన నివశిస్తున్న కుటుంబాల సంఖ్యను తేల్చేందుకు చేస్తున్న కసరత్తుకు రూ.270 కోట్లు కేటాయించారు.

### మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

ప్రతీ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి నైపుణ్యం అవసరం లేని పనిచేయటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వయోజనులందరికీ కనీసం 100 రోజులు పనికల్పించి, గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని పెంచటమే లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయబడుతోంది. 2.2.2006 నుండి దేశంలోని 200 జిల్లాల్లో అమలులోకి వచ్చిన ఈ పథకం 2007-08 ఆర్థిక సంవత్సరంలో మరొక 130 జిల్లాలకు విస్తరించబడింది. 2008 ఏప్రిల్ 1వ తారీఖు నుండి దేశంలోని అన్ని గ్రామీణ జిల్లాలకు ఈ పథకం పరిధి విస్తరించబడింది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకానికి రూ.40000ల కోట్లు కేటాయించారు.

### డి.ఆర్.డి.ఏ.ల నిర్వహణ

జిల్లా ఇంకా క్రింద స్థాయిల్లో గ్రామీణాభివృద్ధి పథకాలను విజయవంతంగా అమలు చేయటానికి, పేదరిక నిర్మూలనా లక్ష్యం సాధించటానికి డి.ఆర్.డి.ఏ.లను పటిష్ట పర్చటానికి 2011-12 బడ్జెట్‌లో రూ. 413.90 కోట్లు కేటాయించారు.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గొడుగు క్రిందే పనిచేస్తున్న గ్రామీణ నీటి సరఫరా శాఖ, భూవనరుల శాఖ నుండి కూడా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు అమలు చేయబడుతున్నాయి. వీటిలో జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకం, టి.ఎస్.సి. పథకం, ఐ.డబ్లు.యం.పి. పథకాలు చాలా ప్రధానమైనవి.

### జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకం

ఈ పథకం భారత్ నిర్మాణ్ కార్యక్రమంలో ఒక భాగంగా అమలు అవుతోంది. ఇది కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలలో ఒకటి. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సురక్షిత త్రాగునీటిని తగు పరిమాణంలో అందించటానికి ఉద్దేశించిన పథకం ఇది. గ్రామీణ నీటి సరఫరాకు గతంలో అమలయ్యే వివిధ పథకాలు అంటే సత్వర త్రాగునీటి సరఫరా పథకం, స్వజలధార పథకాలను ఏకం చేస్తూ ఈ జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకం రూపొందించబడింది. 2011-12 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 9350 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంలో రూ. 2057 కోట్లు షెడ్యూల్డు కులాలకు, రూ. 935 కోట్లు షెడ్యూల్డు తెగల సంక్షేమానికి వెచ్చిస్తారు.

### సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం

గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య సాధనకు ఉద్దేశించిన పథకమిది. పారిశుద్ధ్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసే కృషికి సహాయకారిగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం క్రింద నిధులు అందచేస్తుంది. దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 607 జిల్లాల్లో ఈ సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం అమలు చేయబడుతోంది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రూ. 1650 కోట్లు కేటాయించారు. ఇందులో రూ. 165 కోట్లు ప్రత్యేకంగా ఈశాన్య రాష్ట్రాలలో వెచ్చిస్తారు.

### సమీకృత నీటి పరీవాహక ప్రాంత నిర్వహణ కార్యక్రమ, (ఐ.డబ్ల్యు.యం.పి.)

సమీకృత బంజరు భూముల అభివృద్ధి కార్యక్రమం, కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం, ఎడారి ప్రాంత అభివృద్ధి కార్యక్రమం ఈ మూడింటిని పునర్వ్యవస్థీకరిస్తూ 2009-10 ఆర్థిక సంవత్సరంల నుండి సమీకృత నీటి పరీవాహక ప్రాంత నిర్వహణ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొని వచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమంగా అమలు చేయబడుతున్న ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో 2008లో జారీ చేసిన ఉమ్మడి వాటర్‌షెడ్ మార్గదర్శకాలననుసరించి చేపట్టాలి. ఈ ఐ.డబ్ల్యు.యం.పి. కార్యక్రమం క్రింద హెక్టారుకు మైదాన ప్రాంతంలో రూ. 12,500/- కొండ ప్రాంతాలలో రూ. 15,000/-లు కేటాయిస్తారు. ఈ పథక నిర్వహణా వ్యయంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 నిష్పత్తిలో భరిస్తాయి. భూమి లేని పేదల కోసం ఉద్దేశించిన జీవనోపాధులను కల్పించటానికి కూడా ఈ కార్యక్రమం క్రింద సావకాశం ఉంది. 2011-12 బడ్జెట్‌లో ఈ కార్యక్రమం క్రింద రూ. 2295.08 కోట్లు కేటాయించారు. ■





# "స్థానికపాలన" (గ్రామీణ వికాస మాసపత్రిక)

## నిర్వహించిన గ్రామీణ కథలు, హాస్య కథల పోటీ ఫలితాలు

### గ్రామీణ కథల విభాగం

| కథ పేరు | బహుమతి | రచయిత/త్రి |
|---|---|---|
| సిరిమాను | ప్రథమ బహుమతి (రూ. 15,000) | దూసి శ్రీరామమూర్తి |
| రహదారి దేవుడు | ద్వితీయ బహుమతి (రూ. 10,000) | వై.విజయలక్ష్మి |
| పాతపుస్తకాలు | తృతీయ బహుమతి (రూ. 8,000) | ఆలపర్తి రామక్రిష్ణ |

*కన్సొలేషన్ బహుమతి (5,000) పొందిన కథలు :* 1. పల్లె కన్నీరు పెట్టింది - *కె.కె. భాగ్యశ్రీ;* 2. వాన వాన వల్లప్ప - *సి.వి.ఎన్ ప్రసాద్;* 3. వాన - *ఎమ్. జగదీశ్వరరావు.*

*సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలు :* 1. దెయ్యం - *టి.ఎస్.ఎ. క్రిష్ణమూర్తి;* 2. కుట్ర - *కె. వరలక్ష్మి;* 3. నాన్న - *కె. స్వప్న* 4. మమతల చికిత్స - *గుమ్మడి రవీంద్రనాథ్;* 5. తెల్లకాకి - *ఎల్.వి ప్రసాద్;* 6. స్పందన - *టి.కె. విశాలాక్ష్మిదేవి;* 7. చెయ్యిజారింది - *ఎం. వి.వి. సత్యనారాయణ;* 8. కనిపించని ఊరు - *సి. హెచ్. గోపాలరావు;* 9. గుండెతడి - *పి. రోహిణి కుమార్;* 10. గురి - *కె.ఎస్.బాలాజీ;* 11. వెళ్ళి పోతున్న మనిషి - *సి. హెచ్. సుధాకర్;* 12. కోనేటి సాక్షిగా - *డా॥ ఎల్.కె సుధాకర్;* 13. ముంపు బతుకులు - *తేజోమూర్తుల ప్రకాశరావు;* 14. రేపటి బతుకుల కోసం - *పలకొల్లు రామలింగస్వామి;* 15. మునెమ్మ - *కె.కె. రాఘునందన;*

### హాస్య కథల విభాగం

| కథ పేరు | బహుమతి | రచయిత/త్రి |
|---|---|---|
| బలే మంచి చౌక బేరము | ప్రథమ బహుమతి (రూ. 15,000) | కె.ఎన్.వి. పద్మావతి |
| సీతాకోక చిలుక | ద్వితీయ బహుమతి (రూ. 10,000) | గుమ్మడి రవీంద్రనాథ్ |
| విజన్ 2040 | తృతీయ బహుమతి (రూ. 8,000) | రామరాజు |

*కన్సొలేషన్ బహుమతి (5,000) పొందిన కథలు :* 1. ఈ ఎపిసోడ్ ఇంతేనా - *మంత్రవేది మహేశ్వర్;* 2. అదిగోపులి - *గుణపర్తి సత్యనారాయణ;* 3. జయహో బొమ్మా జయహో - *ఎం.ఆర్.వి సత్యనారాయణమూర్తి;*

*సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలు :* 1. నారికేళోపాఖ్యానం - *టి.ప్రకాశరావు;* 2. రోడ్లపాలవుతున్న నైపుణ్యం - *వి.వి.ఎస్ ప్రసాద్* 3. కల నిజమాయెగా - *మడుగుల రామక్రిష్ణ;* 5. ప్రక్షాళన పిచ్చి - *స్వాతి శ్రీపాద;* 6. శ్రీ జ్ఞాన పీఠం - *ఎస్ వెంకటసుబ్బయ్య;* 7. హతోస్మి - *కాటురి రవీంద్ర త్రివిక్రమ్;* 8. సుబ్బరాజు సూర్యగ్రహణం - *పి.వి.వి సత్యనారాయణ;* 9. కౌన్ బనేగా కరోడ్‌పతి - *పి.వి.వి సత్యనారాయణ;* 10. గుర్తింపు కావాలి - *కె.కె. భాగ్యశ్రీ;* 11. హల్లో నే చూడా - *జి. శ్రీక్రిష్ణ రాజారావు;* 12. ఎడ్వంచర్స్ ఆఫ్ ఏకాంబరం - *కె.కె. భాగ్యశ్రీ;* 13. ఉప్మా కాళిదాసస్య - *రసరాజు.*

### తీర్పరుల అభిప్రాయం

***ఈ పోటీలో పాల్గొన్నవారికి, విజేతలకు హార్దిక శుభాకాంక్షలు !***

ఈ కథల పోటీకి రెండు విభాగాలలోనూ ప్రోత్సాహకరమైన సంఖ్యలో కథలు వచ్చాయి. తెలుగు కథ వంద అడుగులు పూర్తిచేసిన సందర్భంలో మన కథని ఈ రీతిగా గౌరవించుకోవడం మరింత ఆనందంగా వుంది. రెండు మూడు వడపోతల తర్వాత, రెండు మూడు సార్లు చదివాక న్యాయ నిర్ణేతలుగా నిష్పక్షపాతంగా ఈ నిర్ణయానికి వచ్చాం. అన్ని కోణాలలో చర్చించాకనే ఏకాభిప్రాయానికి వచ్చాం. అయితే కథాప్రియులుగా మాకు పేరాశ ఉండడం సహజం. ఇంకా గొప్ప కథలు రావాలని, శిల్పం నిగ్గుతేలాలని ఇలా ఎన్నో అనుకోవడమూ సహజమే. ఇది కేవలం మన కథకులపై మాకున్న నమ్మకం, విశ్వాసం మాత్రమే. బహుమతికి ఎంపికైనవి కాకుండా సాధారణ ప్రచురణకు కూడా కొన్నింటిని ఎంపిక చేశాం. జాబితాలను (గ్రామీణ నేపథ్యం, హాస్య కథలు) విడివిడిగా పొందు పరుస్తున్నాం. ఈ పోటీలో పాల్గొన్న కథా రచయితలకు, విజేతలకు మా హార్దిక శుభాకాంక్షలు తెల్పుతున్నాం. తెలుగు సంవత్సరాది శుభవేళ అందరికీ అభినందనలు తెల్పుతూ, తెలుగు కథానిక మరిన్ని కొత్త చిగుళ్ళు తొడగాలని ఆకాంక్షిస్తున్నాం. కథని ప్రోత్సహిస్తున్న **'స్థానికపాలన'** పత్రిక నిర్వాహక వర్గానికి కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాం.

శ్రీరమణ

విహారి



Sthanka_BW April.indd 25 31/03/11 1:31 PM



# కేబినెట్ నిర్ణయాలు

**(22-3-2011న జరిగిన మంత్రివర్గ సమావేశపు నిర్ణయాలు)**

## ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టం, 1983

**ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించే ఉద్దేశ్యంతో 1983లో లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ చట్టం కింద ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం రూ. 7,400 లేదా అంతకన్నా తక్కువ వేతన స్కేలు కలిగిన వ్యక్తి లోకాయుక్త దర్యాప్తు పరిధిలోకి రారు. దీనివల్ల ఆర్డీవో మొదలుకుని డిఎస్‌పి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎంఆర్‌ఓ, ఎండిఓ వంటి కీలక ఉద్యోగస్థులు చట్ట పరిధి వెలుపలే ఉండిపోయారు. లోకాయుక్తకు వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధిక శాతం వీరికి సంబంధించినవే. దీనిని దృష్టిలో పెట్టుకొని, 'అధికారి' అనగా రాష్ట్రంలోని ప్రభుత్వ సర్వీసులో నియమితులైన ప్రతి ఉద్యోగి లోకాయుక్త పరిధిలోకి వచ్చేలా చట్టంలో సవరణ తీసుకుని రానున్నారు.**

దీనితోపాటు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు, వైస్ - చైర్‌పర్సన్లు, జెడ్‌పిటిసిలు, ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయితీ సభ్యులు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, అలాగే కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటై, రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు, సహకార సంస్థల ఉద్యోగులను కూడా ఇకపై లోకాయుక్త చట్టం పరిధిలోకి తీసుకుని వస్తారు.

అంతేగాక, లోకాయుక్త చట్టం కింద తప్పుడు ఫిర్యాదులు చేసేవారికి జరిమానా విధించే విధంగా మార్పులు తెస్తున్నారు.

పైన పేర్కొన్న మార్పులకు సంబంధించి ప్రస్తుత లోకాయుక్త చట్టంలోని 2,8,9 సెక్షన్లను సవరించటంతో పాటు13 ఎ అనే కొత్త సెక్షన్‌ను చేర్చనున్నారు.

### వీడియో పైరసీ చట్టం

సినీ పరిశ్రమ నుంచి వచ్చిన విజ్ఞప్తిని పురస్కరించుకుని వీడియో పైరసీదారుల ఆట కట్టించేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్డినెన్స్ స్థానంలో బిల్లు తెస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వీడియో క్యాసెట్ల ద్వారా టెలివిజన్ స్క్రీన్‌పై చలనచిత్రాల ప్రదర్శన (నియంత్రణ) చట్టం, 1993ను సవరిస్తూ గత ఏడాది జూలైలో తీసుకుని వచ్చిన ఆర్డినెన్స్ కాలపరిమితి ముగిసినందువల్ల, ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెట్టనున్నారు.

వీడియో పైరసీకి పాల్పడేవారిపై దర్యాప్తు చేసే అధికారం గతంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి), డిప్యూటీ లేదా అసిస్టెంట్ సూపరింటెండ్ంట్ ఆఫ్ పోలీసులకు మాత్రమే ఉండేది. వారికున్న పనిభారాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయిలోనే దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేసేలా ఈ ఆర్డినెన్స్ తీసుకుని వచ్చారు.

### న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టానికి సవరణ

న్యాయవాదులు వకాలత్‌లను దాకలు చేసే సమయంలో గతంలో అమల్లో ఉన్న స్టాంపుల విధానానికి బదులు బ్యాంకులలో చలాన్ల ద్వారా జమ చేయటం జరుగుతోంది. ఇలా జమ చేసిన మొత్తం నుంచి వచ్చే ఆదాయాన్ని న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమ నిధికి అందజేస్తున్నారు. చలాన్ల విధానం వల్ల తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని న్యాయవాదుల సంఘాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావటంతో గతంలో ఉన్న స్టాంపుల విధానాన్ని పునరుద్ధరిస్తూ చట్టంలోని 12,12ఎ,13 సెక్షన్లను సవరించనున్నారు.

### 1965 మున్సిపల్ చట్టానికి సవరణ

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాల్లో ఆదాయ, వ్యయాల లోపాలు సరిదిద్దేందుకు సమగ్ర ఆడిటింగ్ విధానం అమలు చేస్తూ 1965 నాటి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం, 1965 నాటి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టాలకు సవరణలు తీసుకుని వస్తూ, ప్రస్తుత శాసనసభా సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టనున్నారు.

### కౌలు రైతుల కోసం కొత్త చట్టం

ప్రస్తుతమున్న విధానాల వల్ల కౌలు రైతులకు రుణాలు

దొరకకపోవటంతో, వారు ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుంచి అత్యధిక వడ్డీకి రుణాలు తీసుకునివచ్చి ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయరంగ పరిస్థితులపై అధ్యయనం చేసిన జయతీ ఘోష్ కమీషన్ (2005) చేసిన సిఫార్సులతో పాటు, 2006లో కొనేరు రంగారావు కమిటీ చేసిన సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని కౌలు రైతులకు కూడా రుణసౌకర్యం అందేలా ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్సు ఉన్న రైతుల చట్టం పేరిట ఒక కొత్త చట్టం కోసం ముసాయిదా బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు.

రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది కౌలు రైతులకు ఈ కౌలుదార్ల రుణ అర్హత కార్డు బిల్లు ప్రయోజనం చేకూరుస్తుంది. గత నాలుగు దశాబ్దాలుగా కౌలుదారు హక్కుల చట్టం అమల్లో ఉన్నా, రైతులు భూమిని కౌలుకు ఇచ్చినట్లు రాత పూర్వకంగా పత్రాలు ఇవ్వకపోవటంతో బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదు. పంట నష్టం జరిగినప్పుడు, ప్రభుత్వం రాయితీపై విత్తనాలు సరఫరా చేసినప్పుడు కౌలుదార్లకు పరిహారం రావటం లేదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలతో చర్చించిన ప్రభుత్వం కౌలుదారు ప్రయోజనాల కోసం 'ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ లైసెన్స్‌డ్ కల్టివేటర్స్ యాక్టు - 2011' ను తేవడానికి నిర్ణయించింది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందితే, వచ్చే ఖరీఫ్ నుంచే లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

**బిల్లులోని ముఖ్యాంశాలు**

- ఆహార పంటలు, తృణధాన్యాలు, నూనె పంటలు, కూరగాయలు, పత్తి, మిరప, చెరకు, పొగాకు పంటలు సాగుచేసేవారికి ఇది వర్తిస్తుంది. వీటితో పాటు పండ్ల తోటలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీతో పాటు ప్రభుత్వం గుర్తించిన అన్ని పంటలకు వర్తిస్తుంది.
- ప్రభుత్వం ఇచ్చే కార్డు ఏడాదికి లేదా సాగులో ఉన్న పంట పూర్తయ్యేవరకు ఉపయోగపడుతుంది. అయితే, భూ యజమాని లేదా పట్టాదారు కుటుంబ సభ్యులకు ఇది వర్తించదు.
- కౌలు దార్ల పేర్లను ప్రభుత్వం రిజిస్టర్ చేస్తుంది. సంబంధిత రెవెన్యూ అధికారి రుణ అర్హత కార్డు జారీ చేస్తారు. ఈ కార్డు దారునికి పంటపై హక్కు తప్ప భూమిపై హక్కు ఉండదు.
- కార్డు ఉన్న రైతుకు బ్యాంకుల నుంచి రుణాలు లభించడంతో పాటు బీమా, పంట నష్టపరిహారం మొదలైనవి లభిస్తాయి.
- బ్యాంకులు రెవెన్యూ రికార్డుతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఇచ్చే కార్డు ఆధారంగా రుణం ఇవ్వాలి.
- దీర్ఘకాలిక పంటలు వేసేవారికి దానికి తగ్గినట్లుగా కార్డులు ఇస్తారు.
- కౌలుదారుకు భూమి ఇచ్చిన యాజమాని పంట రుణం తప్ప మిగిలిన అన్ని రకాల రుణాలు తీసుకోవచ్చు. భూములను తాకట్టు పెట్టుకోవచ్చు.
- కౌలు దారుకు రుణ అర్హత కార్డు ఇవ్వటంపై అభ్యంతరం ఉంటే, 15 రోజుల్లో రెవెన్యూ అధికారి అప్పీలు చేసుకోవచ్చు.

ప్రభుత్వం సమకూర్చనున్న రుణ అర్హతకార్డుల ద్వారా రుణంతో పాటు, పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేసే వీలు కలుగుతుంది. భూమి యాజమానులు, పట్టాదారుల హక్కులను పరిరక్షించే విధంగా కూడా చట్టంలో నిబంధనలు పొందుపరిచారు.

అలాగే తెలంగాణ ప్రాంతంలో పేద ప్రజల వద్ద వేలాది ఎకరాల ఇనాం భూములున్నాయి. వీటికి రిజిస్ట్రేషన్ లేకపోవటం వల్ల, రుణం పొందే అవకాశాన్ని వారు కోల్పోతున్నారు. ఇనాం భూములు కలిగిన పేద రైతులకు స్వాధీనపు హక్కులు కల్పించాలని కోనేరు రంగారావు కమిటీ చేసిన సిఫార్సుల మేరకు 1955 నాటి ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంత) ఇనాముల రద్దు చట్టంలోని 6,7,8 సెక్షన్లను సవరించనున్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల బోధనా సిబ్బందికి యుజిసి స్కేళ్లు

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య, డెంటల్ కళాశాలల్లోని బోధనా సిబ్బందికి సవరించిన యుజిసి వేతన స్కేళ్లను అమలు చేస్తూ, గత ఏడాది సెప్టెంబర్‌లో జారీచేసిన ఉత్తర్వులకు మంత్రివర్గ ఆమోదం.

## పోస్టుల భర్తీ

- అవినీతి నిరోధక శాఖలో రెండు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టుల భర్తీకి మంత్రివర్గ ఆమోదం.
- అగ్నిమాపక శాఖలో రాష్ట్ర డైరెక్టరేట్‌తో పాటు, జిల్లాలలో 6 జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, 16 సూపరింటెండెంట్, 14 సీనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఆమోదం.
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా 6 అగ్నిమాపక కేంద్రాలలో పనిచేసేందుకు వివిధ కేడర్లలో 144 పోస్టుల మంజూరు
- వరంగల్ జిల్లా మమునూరు వద్ద ఇటీవల నెలకొల్పిన పశుసంవర్థక పాలిటెక్నిక్‌లో ఒక ప్రిన్సిపాల్‌తో పాటు, మొత్తం 4 పోస్టుల మంజూరు.

## బలిమెల సంఘటనపై కమీషన్ నివేదిక

ఆంధ్రా - ఒరిస్సా సరిహద్దులోని బలిమెల వద్ద 2008లో గ్రేహౌండ్స్ దళాలపై మావోయిస్టులు జరిపిన దాడిలో 36 మంది పోలీసులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ సి.రామకృష్ణంరాజు ఏకసభ్య విచారణ కమీషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించింది.

ఈ సంఘటనలో పోలీసు అధికారుల తప్పేమీ లేదని, గ్రేహౌండ్స్ అధిపతి రాజీవ్ త్రివేది తన ప్రాణాన్ని, వ్యక్తిగత భద్రతను ఫణంగా పెట్టి ఆపరేషన్ నిర్వహించారని కమీషన్ పేర్కొంది. మృతదేహాల వెలికితీతలో పోలీసు సిబ్బంది ప్రదర్శించిన అసాధారణ ధైర్యాన్ని, అంకిత భావాన్ని కమీషన్ ప్రశంసించింది.

**- జి. సుజాత**

# చీడపీడల నివారణలో 'ఎరపంటలు'

**రసాయనిక మందులు, కీటకనాశనులు వాడకుండా చీడపీడల నివారణ చేయాలంటే వినూత్న పద్ధతులు పాటించడం అవసరం. అలాంటి వినూత్న పద్ధతి ఎరపంటలు వేయడం. ప్రధాన పంటకంటే ఎక్కువగా ఈ ఎర పంటలు కీటకాలను ఆకర్షిస్తాయి. తమకు కావలసిన ఆహారం లేదా గుడ్లు పెట్టి పొదగడానికి కీటకాలు ప్రధాన పంటకంటే ఎరపంటలనే అధికంగా ఆశిస్తాయి.**

ఇందువల్ల పంటలను నాశనం చేసే కీటకాలు ప్రధాన పంటను చేరకుండా నిరోధించడానికి, లేదా కీటకాలు ముఖ్యపంటను చేరకుండా పొలంలో కొన్ని భాగాలకే పరిమితమవుతాయి. కీటకాలు కొన్ని పంటల పైనే ఆశిస్తాయనే సూత్రం ప్రాతిపదికపైనే ఈ ఎరపంటలు వేస్తారు. లేదా ప్రధాన పంట ఎదుగుదల దశలను బట్టి ఈ ఎరపంటలు వేస్తారు. ఎరపంటలు వేయడంలో రెండు ప్రాథమిక సాంకేతిక పద్ధతులు పాటిస్తారు.



**కీటకాలు అధికంగా ఆశించే ఎరపంటలు ఎంపిక**

అలా ఎంపిక చేసిన ఎరపంటను ప్రధాన పంట వేయడానికి ముందే నాటడం వల్ల ప్రధాన పంట ఎదిగే సమయానికి ముందే ఈ ఎరపంటల ఎదుగుతాయి. గనుక కీటకాలు ఎరపంటను ఆశిస్తాయి. ఆ విధంగా ప్రధాన పంటకు కీటకాలవల్ల నష్టం జరగకుండా నివారిస్తారు.

**ఎరపంటలకు ఉదాహరణలు**

| సంఖ్య | పంటపేరు | ఎరపంట | కీటకం |
|---|---|---|---|
| 1 | పత్తి | బంతిపూలు | హోలియోథిస్ |
| | | బెండ | పాడ్‌బోరర్స్ |
| 2 | వేరుశనగ | కాఫీ | ఆకుముడత లీఫ్ ఫోల్డర్ |
| | | ఆముదం | టుబాకో కాటర్ పిల్లర్ |
| 3 | కంది | సోయాబీన్/పెసర | |
| 4 | పొద్దుతిరుగుడు | బంతిపూలు | హోలిమోథిస్ |
| | | ఆముదం | టుబోకో కాటర్‌పిల్లర్ |
| 5 | శెనగ | బంతిపూలు | హోలిమోథిస్ |
| 6 | క్యాబేజి | ఇండియన్ ఆవ | డైమండ్ బాక్‌మోల్ |
| 7 | పత్తి | అల్ఫాఅల్ఫా | లేగస్‌బగా |
| 8 | వెల్లుల్లి | తులసి, బంతిపూలు | త్రిప్స్ |
| 9 | క్యారట్ | ఉల్లి, వెల్లుల్లి | క్యారట్ రూట్‌ఫ్లై |
| 10 | క్యాబేజి | ముల్లంగి | ఫ్లేబీటిల్ |

**ఎరపంటల వల్ల అనుకూలాలు లేదా ప్రయోజనాలు**

* పురుగు మందుల వాడకం తగ్గుతుంది.
* సహజ శత్రువులను పరిరక్షిస్తుంది.
* జీవ వైవిధ్యాన్ని మెరుగుపరుస్తుంది
* ఉత్పాదకత పెరుగుతుంది.

**ఎరపంటల రకాలు**

ఎరపంటల లక్షణాలు, అవి ఎదిగే ప్రదేశాలను బట్టి వాటిని వర్గీకరిస్తారు.

**ఎరపంటల లక్షణాలను బట్టి సాంప్రదాయక ఎరపంట:** ఈ పంట వేయడం సాధారణంగా జరుగుతుంది. ప్రధాన పంటకంటే ముందుగానే ఎరపంట వేయడం వల్ల, ఆ మొక్కలను కీటకాలు ఆశించి అక్కడే గుడ్లు పెట్టి పొదుగుతాయి.

ఉదా: ఆముదం, వేరుశెనగల్లో బంతిపూల మొక్కలు వేయడం.

కీటకనాశనిగా ఎరపంట: పంటనష్టం: కీటకాలను అధికంగా ఆకర్షించే ఎరపంటలు లేదా వాటిని ఆశించే కీటకాలూ మనుగడ సాగించలేవు.

ఉదా: క్యాబేజి డైమండ్ బాక్‌మోల్‌కు ఇండియన్ ఆవ పంట

బీన్‌పాడ్ బోరర్‌కు నారపంట (Sun hemp)

జన్యుపరంగా అభివృద్ధి చేసిన ఎరపంటలు

కీటకాలను ఆకర్షించానికి కొన్ని పంటలను జన్యుపరంగా అభివృద్ధి చేశారు.

ఉదా: కొలెరాడ్ పొటాటో బీటిల్‌కు జన్యుపరంగా అభివృద్ధి చేసిన ఆలుగడ్డ

ప్రదేశాల వ్యాప్తి ఆధారంగా

చుట్టూ ఎరపంట వేయడం

ప్రధాన పంట చుట్టూ ఎరపంటలు వేయడం

వరుసక్రమంలో పంటలువేయడం

కీటకాలను ఆకర్షించడానికి ముందుగా లేదా ఏకకాలంలో ఎరపంటలు వేయడం

ఉదా: క్యాబేజీలో డయామ్నాన్ బాక్ చీడ నివారణకు ఇండియన్ ఆవ పంటను ఎరపంటగా వేయడం.

బహుళ ఎరపంటలు : కీటకాలను ఆకర్షించడానికి ఏకకాలంలో పలురకాల ఎరపంటలు వేయడం.

పుష్ -పుల్ ఎరపంటలు : ఎరపంటలు, కీటక వికర్షక పంటలు వేయడం.

ఉదా: మిరపలో బంతిపూలు, ఉల్లి పంట వేయడం.

ఎరపంటలు విజయవంతం కావడానికి సూచనలు

* ప్రధాన పంట కంటే ఎక్కువగా కీటకాలను ఆకర్షించే ఎరపంటను ఎంపిక చేసుకోండి.

* ఎరపంటను నిరంతరం పర్యవేక్షించండి. ఎరపంటలలో కనిపించే గుడ్లను వెంటనే నాశనం చేయండి.

*- పి. రుక్మిణి*



Sthanka_AprilBW2.indd 4 31/03/11 4:49 PM

**ప**టిష్టవంతంగా ప్రజల చెంతకు పథకాలను తీసుకువెళ్ళటమే 'రచ్చబండ' కార్యక్రమ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలలో లోటుపాట్లను సవరించి, ప్రతి పథకం ప్రజలకు చేరేలా, ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా కృషి చేయటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

### రచ్చబండ కార్యక్రమంలో ప్రాధాన్యతా అంశాలు

**1. రేషన్ కార్డులు :** ఇంటిగ్రేటెడ్ సర్వే ద్వారా సేకరించిన లబ్ధిదారులకు ఈ 'రచ్చబండ' కార్యక్రమంలో తాత్కాలిక కూపన్లను ఆయా గ్రామాలలో పంపిణీ చేశారు. తరువాత డి.పి.ఎల్. సెంటర్ల ద్వారా వారికి కొత్తరేషన్ కార్డులు ఇస్తారు. క్రొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కార్డులను ఇవ్వడానికి తగు చర్యలను తీసుకుంటారు.

**2. సామాజిక భద్రతా ఫించన్లు :** 'రచ్చబండ' కార్యక్రమంలో వికలాంగులు, వితంతువులు, వృద్ధుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు డేటాబేస్‌లో నమోదు చేశారు. మంజూరు కోసం ప్రభుత్వానికి పంపుతారు.

రోజువారీ వేతనాలు రూ. 90 నుంచి 121 రూపాయల వరకు పెంచారు. క్రొత్తగా జాబ్‌కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్నవారికి జాబ్ కార్డులను 'రచ్చబండ' కార్యక్రమంలో ఇచ్చారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'రచ్చబండ' కార్యక్రమాన్ని జనవరి 24 నుంచి ఫిబ్రవరి 12 వరకు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రజల నివేదనలకు ఇది వేదికైంది. 'రచ్చబండ' ను ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామాల్లో, వార్డుల్లో మొత్తం 26,679 చోట్ల గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రేషన్‌కార్డులు, ఫించన్లు, అభయహస్తం, గృహనిర్మాణం, ఆరోగ్యశ్రీ, ఉపాధిహామీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు పావలావడ్డీ, అభయహస్తం అంశాల పై దృష్టి సారించారు. వీటికి అవసరమైన నిధులను ప్రభుత్వం ముందు కేటాయించింది.

# ప్రజలకు అండ 'రచ్చబండ'



**3.(ఎ) : డా॥ వై.యస్. ఆర్. అభయహస్తం :** డా॥ వై.ఎస్.ఆర్. అభయహస్తం కింద అర్హులైన వారి నమోదు కార్యక్రమం పూర్తి అయింది. బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఎస్.సి., ఎస్.టి., సభ్యులే కాక, మిగిలిన వారి నుంచి కూడా దరఖాస్తులు స్వీకరించారు.

**3.(బి) పావలావడ్డీ :** స్వయం సహాయక సంఘాలకు మార్చి 2010 వరకు వడ్డీ రాయితీ క్రింద మంజూరు కోసం పంపిన ప్రతిపాదనలు మంజూరు చేసి జనవరి 23, 2011లో ప్రభుత్వం నుంచి మండల సమాఖ్యలు సంబంధిత గ్రామ సమాఖ్యలకు వడ్డీ రాయితీ, ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేశారు. రచ్చబండ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ లబ్ధిదారులకు చెక్ ద్వారా సబ్సిడీ పంపిణీ చేశారు.

**4. ఆరోగ్యశ్రీ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకంలో కొత్తగా రేషన్‌కార్డులు ఇచ్చే వారందరికీ అర్హత సర్టిఫికెట్స్ ఇచ్చారు. అర్హత పొందినవారికి, అర్హులు, అవసరమైన వారికి 'నెట్‌వర్క్' హాస్పిటల్స్ ద్వారా చికిత్స చేయించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించడమే కాక, ఆరోగ్య శిబిరాలు, వాటి ఆవశ్యకత గురించి 'రచ్చబండ' కార్యక్రమంలో తెలిపారు. 'రచ్చబండ' కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 18004257788 ఉపయోగాలను తెలియచేశారు.

**5. గృహనిర్మాణం :** జి.ఓ. 171 ప్రకారం గుర్తించబడి, అర్హులైన గృహ నిర్మాణ లబ్ధిదారులకు 'రచ్చబండ' కార్యక్రమంలో గృహ నిర్మాణం మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

**6. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం :** 2010-11 సంవత్సరంలో పని దినాలలో 100 రోజుల నుంచి 125 రోజులు పెంచారు.

### ప్రాధాన్యాతాంశాలు

4.59 లక్షల తాత్కాలిక రేషన్ కార్డులను అందచేశారు. క్రొత్త కార్డులను కోరుతూ 31.99 లక్షల దరఖాస్తులు అందాయి. వీటిని పరిశీలించి అర్హులకు కార్డులను అందచేస్తారు. 'రచ్చబండ' కార్యక్రమంలో 1.31 లక్షల మందికి అన్ని రకాల ఫించన్లు పంపిణీ చేశారు. 12.10 లక్షల మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.

**వై.యస్.ఆర్ అభయహస్తం :** రచ్చబండ కార్యక్రమంలో 2.96 లక్షల మందిని కొత్తగా చేర్చడం జరిగింది. క్రొత్తగా 2.95 లక్షల దరఖాస్తుల అందాయి. గృహనిర్మాణం క్రింద 2.68 లక్ష ఇళ్ళ మంజూరు పత్రాలు, 1.73 లక్షల మందికి అనుభవ హక్కుల పట్టాలను రచ్చబండలో అందచేశారు.

3 లక్షల ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయటం జరిగింది. 4.47 లక్షల విజ్ఞాపన పత్రాలు అందాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డులు కావాలని 4.82 లక్షల దరఖాస్తులు అందాయి.

అపరిష్కృతంగా ఉన్న 'పావలావడ్డీ' రాయితీని ప్రభుత్వం విడుదల చేసింది. పావలా వడ్డీ రాయితీ కింద 358 కోట్ల రూపాయలను మహిళా స్వయం సహాయక సంఘాలకు రచ్చబండ కార్యక్రమంలో అందచేశారు. మిగిలిన రూ 350 కోట్ల వడ్డీ రాయితీని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందచేస్తారు.

వై.ఎస్.ఆర్ అభయ హస్తంలో స్కాలర్ షిప్‌ల నిధులను, బాండ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల ఆశలకు, ఆశయాలకు అండగా ఉంటుందని, 'రచ్చబండ' కార్యక్రమం ప్రజలకు నమ్మకం కల్గించింది.

*- కె. కోటేశ్వరరావు*



Sthanka_AprilBW2.indd 1 31/03/11 4:49 PM

**సునామి అంటే అలల భీభత్సం అని అర్థం. ఈ పదం జపాన్ భాషకు సంబంధించినది. జపాన్ భాషలో 'సు'అంటే రేవు, నామి అంటే అల అని అర్థం. తీరంపై విరుచుకు పడే భయంకరమైన అలకు సునామిగా పేరు పెట్టారు.**

1963లో అంతర్జాతీయ శాస్త్రవేత్తల మహాసభ ఈ పదాన్ని రూపొందించింది. సునామీలు 80% పసిఫిక్ మహాసముద్రంలోనే సంభవిస్తాయి. ఈ విపత్తు గురించి 20వ శతాబ్దం వరకు పెద్దగా అవగాహన ఏర్పడలేదు. భారతదేశంలో 2004 వరకు సునామి గూర్చి పూర్తి అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు.

### సునామీలు ఎలా సంభవిస్తాయి?

సముద్రంలో సాధరణంగా అలలు గాలికి ఎగిసిపడుతుంటాయి. ఇలా అలల్లో శృంగం -శృంగంకు మధ్య దూరం 100 మీ. దాకా ఉంటుంది. ఎత్తు సుమారు 2 మీ. ఉంటుంది. కానీ సముద్ర గర్భంలో భూకంపం సంభవిస్తే ఈ అలల్లో పెనుమార్పులు సంభవిస్తాయి. అలాంటి అలల్లో శృంగం-శృంగంకు మధ్య దూరం 200 మీ. దాకా ఉంటుంది. ఈ అలలు గంటకు సుమారు 800 కి.మీ. వేగంతో పయనిస్తాయి. పెద్దగా శక్తిని కోల్పోకుండా సముద్రాలు సైతం దాటుతాయి.



శక్తితరంగాలు దాని కేంద్రకం నుంచి నలువైపులకూ తీవ్ర వేగంలో దూసుకెళతాయి. భూకంప తీవ్రత, లోతు ఈ ప్రాంతంలో నీటి లోతు, సముద్ర గర్భం ఎంతమేరకు కదిలింది వంటి అనేక అంశాల ఆధారంగా సునామి తీవ్రత ఉంటుంది. సముద్ర గర్భంలో వుండే అగ్ని పర్వత విస్ఫోటాలు, సముద్రాంతర్భాగంలో విస్ఫోటాలు (అణు పరీక్షలతో సహా), కొండచరియలు విరిగిపడటం, భారీగ్రహ శకలాలు సముద్రంలో వచ్చిపడటం వంటి వాటి కారణంగా కూడా అలలు పుట్టుకొచ్చే అవకాశం ఉంది.

# సునామి - భారతదేశ సంసిద్ధత

కానీ తీరం దగ్గరకు వచ్చే కొలది శృంగం మధ్యదూరం 20మీ.లకు దించుకుపోతుంది. ఈ దూరం తగ్గటంతో ఎత్తు విపరీతంగా పెరిగి పోతుంది. తీవ్రతను బట్టి 30 అడుగుల వరకు ఎగిసిపడతాయి. అందుకే అలల ఉధృతి అధికంగా ఉంటుంది.

సాధారణంగా భూకంపం సముద్ర గర్భంలో సంభవించినప్పుడు సునామీ పుడుతుంది. భూప్రకంపనల కారణంగా భారీ స్థాయిలో నీరు స్థానభ్రంశానికి గురి అవుతుంది. భూకంపం వచ్చాక వెలువడే




సునామీ అలల కారణంగా తీర ప్రాంతానికి తీవ్రస్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుంది. నేల మీదకు దాదాపు 3 కి.మీ వరకూ దూసుకొస్తాయి. ఫలితంగా అక్కడున్న నిర్మాణాలను వృక్షాలను నేల మట్టం చేస్తుంది. నేల కోతకు గురి అవుతుంది. వంతెనలు ధ్వంసమవుతాయి. పడవలు, కార్లు నీట్లో కొట్టుకుపోతాయి. ఇవి తేలుకుంటూ వచ్చి మరింత నష్టాన్ని కలిగిస్తాయి. విద్యుత్‌లైన్లు తెగి పోతాయి. తీర ప్రాంతంలోఉన్న చమురు నిల్వ ట్యాంకులు, చమురు శుద్ధి కర్మాగారాల్లో విధ్వంసం జరిగి భారీ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. సముద్ర నీరు చొచ్చుకు రావటం వల్ల భూగర్భజలాలు కలుషితమవుతాయి. సముద్రాల్లో కలిసే నదుల్లోకి ఉప్పు నీరు ప్రవేశిస్తుంది.

సునామీలు సంభవించే కారకాలను శాస్త్రీయంగా పరిశోధించిన తరువాత శాస్త్రజ్ఞులు సునామీలు సంభవించటానికి ఈ దిగువ కారకాలు దోహదపడతాయనే అంచనాకు వచ్చారు.

- సముద్రగర్భంలో భూకంపం వలన 75%
- అగ్ని పర్వతాలు బద్దలవటం వలన 5%
- సముద్రంలో భూమి కుంగిపోవటం వలన 5%
- వాతావరణంలో ప్రతి కూల మార్పుల వలన 2%
- తెలియని కారణాల వలన 10% సంభవిస్తున్నాయి.




Sthanka_AprilBW2.indd 2 31/03/11 4:49 PM

### సునామి అప్రమత్తతకు ప్రభుత్వం తీసుకొనవలసిన చర్యలు

- సునామి హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటం
- భూకంపం వచ్చిన 3 నిమిషాల లోపు సునామి హెచ్చరికలు అందరికీ పంపేలా వ్యవస్థను తీర్చిదిద్దటం.
- భూకంపం రాగానే దాని తీవ్రత, వచ్చిన ప్రాంతం వెంటనే టీవిల్లో ప్రత్యక్ష ప్రసారం చేయటం. హెచ్చరికలకు లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేసుకోవటం.
- గ్రామీణ ప్రాంతాలలో రేడియోల ద్వారా ప్రమాదాన్ని తెలపటం
- పిల్లలకు సైతం స్కూళ్ళలో భూకంపాలను తట్టుకొనే పద్ధతులను తెలపటం, నేర్పించడటం.
- న్యూక్లియర్ పవర్ ప్లాంటులను తాత్కాలికంగా షట్‌డౌన్ చేయడానికి పరిజ్ఞానం సంపాదించటం.



### సునామి ముప్పును పసిగట్టటం ఎలా?

- భూకంప తొలి ప్రకంపనాలను సునామి ప్రాథమిక హెచ్చరికలుగా గుర్తించాలి. ఇవి ఏర్పడినప్పుడు అప్రమత్తంగా ఉండాలి.
- ఒక్కోసారి సముద్రం వెనుక్కు వెళుతుంది. వీటిని సునామి రాకకు హెచ్చరికగా భావించాలి. స్థానికులు తీరానికి కనీసం 4 మైళ్ళ దూరం వెళ్ళి తలదాచుకోవాలి.
- సునామి తీరం వైపు వస్తున్నపుడు రైలు లేదా జెట్ విమానం దూసుకొస్తున్నట్లు శబ్ధం వెలువడుతుంది. దీనిని గమనించాలి.
- అలల తీవ్రత ఒక్కో ప్రదేశంలో ఒక్కో విధంగా ఉంటుంది. తీరాన్ని తాకే తొలి సునామి కెరటం అంత ప్రమాదమైంది కాదు కానీ, దాని తర్వాత వివిధ కాల వ్యవధుల్లో ఎగిసిపడే కెరటాలు భారీ నష్టాన్ని కలుగచేస్తాయి.
- సునామి కెరటాలపై సర్ఫింగా చేయకూడదు. ఇది అత్యంత ప్రమాదకరం.

సునామి గుర్తించటం రెండు లక్ష్యాలు సాధన వలన ఫల వంతమౌతుంది.

ఎ) ముందుగా గుర్తించటం

బి) సకాలంలో తీర ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించటం

సునామి హెచ్చరికలను 2 రకాలుగా విభజించారు.

1) అంతర్జాతీయం 2) ప్రాంతీయం

హవాయిలో తొలిసారి 1920లో ముందస్తు సునామి హెచ్చరిక కేంద్రం ఏర్పాటయింది. జపాన్‌లో 1952లో సునామి హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా కనీసం 10 నిమిషాల ముందు ప్రజలకు హెచ్చరిక ఇస్తారు. ప్రత్యేక ఛానళ్ళ ద్వారా సహాయ సిబ్బంది సమాచారం చేరవేస్తారు. సునామి అలలవల్ల తీరంలోకి చొచ్చుకొచ్చిన నీటిని దారి మళ్ళించటానికి ప్రత్యేక కాలువలను నిర్మించారు. జపాన్ సునామి హెచ్చరిక వ్యవస్థ అత్యంత ఆధునికమైనదిగా గుర్తించారు భారత దేశంలోని హైదరాబాదులో 2004 సునామి భారత సముద్ర సమాచార సేవల కేంద్రం తరువాత ఏర్పడింది.

భారత తీర ప్రాంతం 7517 కి.మీ. ఇందులో 50 కి.మీ. లోపు గల ప్రజల సంఖ్య 25 కోట్లు అంటే 1/4వ వంతు. చేపల వేటపై ఆధారపడ్డ గ్రామాలు 3600. ప్రధాన ఓడరేవులు 12. పోర్టులు 185. సునామి తొలిసారి 2004లో వచ్చింది. ఈ ఘోర విపత్తులో ప్రపంచ వ్యాప్తంగా 2.50,00 మంది మృత్యువాత పడ్డారు. ఈ తొలి అనుభవంతో భారీ ముందస్తు చర్యలకు భారతదేశం శ్రీకారం చుట్టింది. ఇందులో ప్రధానంగా-

1. హైదరాబాద్‌లో భారత సముద్ర సమాచార సేవల జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం.
2. సముద్ర గర్భంలో 6.5 అంతకంటే ఎక్కువ తీవ్రత ప్రకంపనాలు వెలువడి, భారీ అలలు భూమిని తాకే ప్రమాదం ఏర్పడినప్పుడు కనీసం గంట ముందు లేదా 40 నిమిషాలు ముందుగా హెచ్చరించ గలుగుతుంది.
3. సునామి లాంటి విపత్తులను ఎదుర్కోవటానికి జాతీయ ప్రకృతి వైపరీత్యాల స్పందన దళం (National Disaster Response Force) పేరుతో ప్రత్యేకదళాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ దళంలోకి సి.ఆర్.పి.ఎఫ్., బి.ఎస్.ఎఫ్, సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బందిని తీసుకుంటారు.
4. 2004 సునామీ తరువాత 2005 నాటికి విపత్తు నిర్వహణ చట్టం ద్వారా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (NDMA) ఏర్పాటైంది. ఈ సంస్థ వివిధ రకాల విపత్తు నిర్వహణలపై కార్యాచరణ రూపొందిస్తోంది.
5. సునామి ముందు, తరువాత తీర ప్రాంతలోని ప్రజలు పాటించాల్సిన మార్గదర్శకాలను చీణహీూ రూపొందించింది.

అత్యంత ఆకస్మికంగా వచ్చే సునామీల నుండి ఏ వ్యవస్థ ప్రజలను కాపాడలేదన్నది నిపుణుల వాదన. ముఖ్యంగా భూకంప కేంద్రం తీరప్రాంతానికి అతి దగ్గరంలో ఉన్నప్పుడు ప్రమాదం నివారించటం సాధ్యం కాదు. కావున ప్రజలు ప్రభుత్వ చేసే హెచ్చరికలను తేలికగా తీసుకొనరాదు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండటం, అవగాహన పెంచుకోవటం చేయాలి.

*- డా॥ ఎ. నిర్మలా దేవి*
*ఫ్యాకల్టీ, విపత్తు నిర్వహణ విభాగం*



Sthanka_AprilBW2.indd 3 31/03/11 4:49 PM

# వెలపొడుపు

– బి.వి.ఎన్.స్వామి

**ఇంటి ఓనరు ఆమెకు తండ్రితో సమానం. ఇంటి ఓనరుకు ఆమె కూతురితో సమానం. అందుకే ఇవాళ ఆయన నిలదీసే స్థానంలో నిలుచుని ఉన్నాడు. ఆమె బదులు చెప్పుకోవాల్సిన అవస్థలో కూరుకుని ఉంది.**

"ఇలా ఎన్నాళ్లమ్మా?" అన్నాడాయన.

"అవసరం కొద్ది బాపు" అందామె.

"పెళ్లి చేసుకుంటాడటనా?"

"చేసుకుంటానన్నా నేను చేసుకోను బాపు. వాడి పెళ్లాం ఉసురు నాకెందుకు?"

"మరైతే ఎలాగమ్మా ? నీ పిల్లలది ఊహ తెలిసే వయసు. అతడు వచ్చిపోతూ ఉంటే వాళ్లు ఏమనుకుంటారు? ఇలా అయితే ఇక మీదట నువ్వు మా యింట్లో ఉండొద్దు. ఖాళీ చెయ్యి . . . "

ఆమెకు బాధ కలిగింది. నొప్పిగా అనిపించింది. ఇక్కడి నుంచి ఎక్కడికెళ్లాలి. ఇంకో ఇల్లు ఎక్కడ వెతుక్కోవాలి.

ఆమెకు ఇరవై ఐదేళ్లుంటాయి. కాని, ఈ కాసింత వయసులోనే దేవుడు పోయాల్సినంత పసరు గొంతులోనూ కళ్లలోనూ పోసేశాడు. మొగుడు తాగి, తాగి చచ్చాడు. ఆదరించాల్సిన తల్లి, తానే కోడళ్ల దయాదాక్షిణ్యాల మీద బతుకుతుండటం వల్ల తరిమేసింది. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అని అత్తామామలు గెంటేశారు. మరి ఆమె ఎక్కడికెళ్లాలి ?

పుట్టింది చిన్న కులం. బతుకంతా కలకలం. ఆమె రోజూ మార్కెట్‌లో చేపలు శుభ్రం చేసే పనికి కుదిరింది. రోజూ ఎవరెవరో వచ్చి చేపలు కొంటారు. బేరాలు చేసి చేపలు కొంటారు. వాటిని అక్కడే శుభ్రం చేయించుకొని వెళతారు. కిలోకు అయిదూ. గిరాకీ ఉంటే పది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పనిచేస్తే ఆమెకు నోట్లో నాలుగు ముద్దలు వెళతాయి. వాటిలో రెండు తన ఇద్దరు పిల్లలకి.

ఆమె గట్టెక్కానని అనుకుంది. మొగుడు పోయినా పరిస్థితి ఫర్వాలేదులే అనుకుంది. కాని - ఒంటరి ఆడదానికి అన్నీ అనువుగా ఉంటాయా? ఒక రోజు మార్కెట్‌లో గొడవ జరిగింది. ఇరుగుపొరుగు చేపల వాళ్లే . . . నా బేరం నువ్వు ఎగరేసుకుపోయావు అంటే నా గిరాకీని నువ్వు తన్నుకుపోయావు అని ఆమెను సతాయించారు. ఇలాంటి సమయంలో ఆదుకునేది ఎవరు? అందుకే మగతోడు ఉండాలి అంటారు. తోడు లేకపోయినా కనీసం అండ.

అలా అండగా నిలబడటానికి అతడు పరిచయం అయ్యాడు. అదే మార్కెట్‌లో చేపలు తెచ్చి అమ్ముతాడతడు. సొంత కులం. అతడికీ పెళ్లయ్యింది. పిల్లలున్నారు. కాని. ఏం చేస్తాం.. . కొన్ని తూకాలకు రాళ్లు ఉండవు.

ఆమే, అతడూ సన్నిహితం అయ్యారు. కొందరు చెవులు కొరుక్కున్నారు. మరికొందరు నోరు నొక్కుకున్నారు. మరికొందరు ఈ సంబంధం గొంతు నొక్కుదామని చూశారు. ఆమె ఆ చికాకుల్లో ఉండగా ఇప్పుడు ఇంటి ఓనరు తాకీదు.

ఇంతకాలం ఈ సంబంధం సజావుగా సాగింది. కనుక ఆమెకు ఏమీ తెలియదు. దానికి ఎదురయ్యే ఆటంకాలు అర్థమయ్యాక ఆమెకు ఈ సంబంధం పట్ల, సంబంధం పెట్టుకున్న అతడి పట్ల చిరాగ్గా ఉంది.

ఆమె ఇల్లు మారక తప్పలేదు. అలా ఇల్లు మారిన రోజున ఆమె పనికి వెళ్లలేదు. ఆలోచిస్తూ కూచుంది. దీనికి పరిష్కారం ఏమిటి? ముగింపు ఏమిటి? తన బతుక్కు స్థిమితం ఎప్పుడు?

మరికాసేపటికి అతడు వచ్చాడు. మార్కెట్‌కు రాలేదేం అన్నాడు. పని చేయకపోతే ఎలా అన్నాడు.

ఆమెకు విసుగ్గా అనిపించింది.

"రోజూ పనేనా . . . ఎటైనా వెళ్లొద్దాం. పుష్కరాలున్నాయట. మునిగొద్దాం" అందామె.

"డబ్బులూ?" అన్నాడతడు.

"వందో రెండొందలో . . . అంత కూడా పెట్టలేవా?" అన్నదామె.

అతడు నవ్వాడు. "మన ఊరి చెరువు నిండిన నాడు ఇక్కడే మనిద్దరం పుష్కరాలు ఆడదాం. సరేనా?" అన్నాడు.

"కొత్త బేరం ఒప్పుకున్నాను. ఇవాళ్టి నుంచి పది కిలోల చేపలు కడిగి సప్లయి చేయాలి. నీకూ లాభం. నాకూ లాభం. పదా" అన్నాడు.

ఆమె లేచింది.

పిల్లలు వచ్చి "మమ్మల్ని బడిదాకా దింపి మీరు మార్కెట్‌కు వెళ్లండి" అన్నారు.

ఆమె, పిల్లలు, అతడు కలిసి - అక్కణ్నుంచి బయలుదేరారు.

ఆమె డబ్బు అతడికక్కర్లేదు. అతడి డబ్బు ఆమెకివ్వడు. అతడి కష్టనష్టాలకు ఆమె బాధ్యత లేదు. ఆమె ఇబ్బందులకు అతడు పూచీ కాడు. కాని - గాలి వీచినప్పుడు, వాన కురిసినప్పుడు, కుదుళ్లు కదిలినప్పుడు అతడొక కర్రపుల్ల వలే ఆమెను ఆదుకుంటాడు. ఆమె ఈ కాసిన్ని నీళ్లలోనే ప్రాణాలు నిలుపుకుంటుంది. మొప్పలు ఆడించుకుని ఊపిరి పీల్చుకుంటుంది.

అతడికి - అంతవరకే. ఆమెకూ - అంతవరకే.

కథ ముగిసింది.



వస్తాయి బతుకులో కష్టాల వలలు. ఎగరేసుకుపోతాయి సంతోషాన్ని. నీళ్లల్లో ఉంచి లేపి అమాంతం గట్టున పడేస్తాయి. మనుషుల్ని మగవాళ్లైతే పర్లేదు. ఆడవాళ్లు విలవిలలాడిపోతారు. కళవళపడిపోతారు. గట్టున తన్నుకులాడి తన్నుకులాడి, ఎండి, ప్రాణాలు విడవడం కన్నా కాసిన్ని నీళ్లను తామే కల్పించుకుందామని ఇదిగో ఇలాంటి సంబంధాలు ఏర్పరచుకుంటారు.

ఇది తప్పు అని చెప్పడానికి లేదు. ఇది కాదు అని చెప్పడానికి లేదు. ఇది వద్దు అని చెప్పడానికి లేదు. వారి దారిలో వాళ్లను వెళ్లనివ్వడమే. కనీసం ఆ దారిలో కొత్త అడ్డంకులు సృష్టించకుండా ఉండటమే. తర్వాత కథ తర్వాత. ముందు బండి నడవాలి కదా.

☆



Sthanka_BW April.indd 31 31/03/11 1:31 PM

# విస్తృతమవుతున్న పంచాయితీరాజ్ సంస్థల పరిధి

**రాజకీయ ఆలోచనలు, భావాలు, భావజాలం రాజకీయం సంస్థలు అనగానే జ్ఞాపకం వచ్చేది - ప్రాచీన గ్రీక్ రాజ్యానికి చెందిన ప్లాటో రచించిన 'రిపబ్లిక్', అరిస్టాటిల్ రాసిన 'పాలిటిక్స్' అనే పుస్తకాలు. అంతే స్థాయిలో ప్రాచీన నాగరికత చరిత్ర కల్గిన భారతదేశంలో కూడ చారిత్రక, పురాణాల ఆధారాలతో కూడిన రాజకీయ ఆలోచనలు, సంస్థలు వున్నాయి. వేల సంవత్సరాలుగా మన దేశ సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ మానవ సంబంధాలతో అత్యంత గాఢంగా పెనవేసుకున్న రెండు సంస్థలు నిరంతరంగా మారిన పరిస్థితులకు అనుకూలంగా మారుతూ పనిచేస్తున్నాయి.** అవి :

1. కుల వ్యవస్థ
2. పంచాయితీరాజ్ వ్యవస్థ

మొదటి సామాజిక వ్యవస్థపై డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్, రామ్‌మనోహర్ లోహియా, డాక్టర్. కంచ ఐలయ్య వంటివారు లోతైన అధ్యయనం చేశారు. అందువల్ల ఆ అంశాన్ని పక్కన పెట్టి, రాజకీయ పరిపాలనా సంస్థ అయిన పంచాయితీరాజ్ వ్యవస్థపైన ఈ వ్యాసంలో చర్చిస్తాను.

రామాయణం, మహాభారతం, పురాణాలు, బౌద్ధ, జైన్ సాహిత్య ఆధారాల ప్రకారం ప్రాచీన భారత గ్రామీణ ప్రాంతాలలో 'పంచ పరమేశ్వరులు' అంటే ఐదుగురు పెద్ద మనుషులు వుండేవారు, భార్యభర్తలు, అన్నతమ్ముళ్ళు, తండ్రి కొడుకులు, పొరుగువారు, బంధువుల మధ్యే కాక, ఒక కులానికి మరొక కులానికి మధ్య వచ్చే వివాదాలను పరిష్కరించడంలో పాటు, ఆ గ్రామ సంక్షేమాన్ని చూడడం కూడా వారి బాధ్యత. ఆ నాటి సామాజిక, మానవ సంబంధాలను బట్టి కుల, మత ధర్మాలను కాపాడడం వీరి ప్రధాన కర్తవ్యం.

ఆనాడు వున్న రాజకీయ వ్యవస్థ లక్షణం రాజరికం. రాజుగా ఎవరు పదవుల్లో వుండాలన్నది నిర్ణయించేది - యుద్ధాలలో విజేతలైన వారు. అందువల్ల రాజరిక వ్యవస్థలో పెత్తనం చెలాయించేందుకు ఎన్ని యుద్ధాలు జరిగినా, ఎన్ని రాజ్యాలు మారినా, ఎంతమంది రాజులు వచ్చినా, పోయినా గ్రామాలలో 'పంచాయితీ వ్యవస్థలు బలంగా పనిచేయడమే కాకుండా, ప్రాచీన, మధ్యయుగ, బ్రిటిష్ పరిపాలన అంతమయ్యేవరకు రాజ్యానికి కావలసిన ఆర్థిక వనరులు, యుద్ధానికి కావలసిన సైనికులను సమకూర్చాయి. ఇటువంటి విషయాలను కౌటిల్యుడు 'అర్థశాస్త్రం'లో వివరించాడు. బ్రిటిష్‌వారు పంచాయితీరాజ్ వ్యవస్థను వ్యాపార, రాజకీయ ప్రయోజనాలకోసం ఉపయోగించుకున్నారు. అయితే జాతీయోద్యమ కాలంలో మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యాన్ని భారత ప్రజలకు దగ్గరయ్యేందుకు సాధనంగా ఉపయోగించారు.

పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించి మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేద్కర్ మధ్య వున్న అభిప్రాయ భేదాల వల్ల రాజ్యాంగ తొలి ముసాయిదాలో పంచాయితీరాజ్ వ్యవస్థను చేర్పించలేదు. రాజ్యాంగం తొలి ముసాయిదాలో పంచాయితీరాజ్ వ్యవస్థను చేర్పించలేదని తెలుసుకున్న గాంధేయ వాదుల వత్తిడిమేరకు ఆదేశ సూత్రాలలో పొందుపర్చారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్, బల్వంత్ రాయ్ మెహతా వంటి గాంధేయ వాదులు 'అఖిల భారత పంచాయితీ పరిషత్' వంటి సంస్థలను స్థాపించి పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని సుదీర్ఘమైన వుద్యమం చేసిన ఫలితంగా జాతీయ, రాష్ట్రాల స్థాయిలలో అనేక కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలు చేసిన సిఫారసులను క్రోడీకరించి రాజ్యాంగ సవరణకు కావలసిన రాజకీయ వాతావరణం 1988-93 మధ్యలో అనుకూలంగా వుండడం వల్ల 73,74వ రాజ్యాంగ సవరణ జరిగింది. ఈ సవరణల ఫలితంగా దేశంలో మొట్టమొదటి సారిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మౌలికమైన మార్పులు వచ్చాయి.

### 1. క్రింది స్థాయి నుండి బలమైన నాయకత్వం

పంచాయితీరాజ్ వ్యవస్థను రాజ్యాంగంలో భాగం చేయడం వల్ల, దేశ వ్యాప్తంగా ఒకే విధమైన మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడింది. అందువల్ల ప్రస్తుతం దేశంలో 543 జిల్లా పంచాయితీలు, 6094 పంచాయితీ సమితులు, 233506 గ్రామ పంచాయితీలు వున్నాయి. వీటికి ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రతినిధుల వివరాలు క్రింది పట్టికలో ఇవ్వటం జరిగింది.

**పట్టిక - 1**

| క్రసం | పంచాయితీరాజ్ సంస్థలు | సాధారణ | షె.కు | షె.తి | మొత్తం | మహిళలు |
|---|---|---|---|---|---|---|
| 1. | గ్రామ పంచాయితీలు | 1850334 | 506385 | 321464 | 2678183 | 984273 |
| 2. | పంచాయితీ సమితులు | 113684 | 32779 | 11510 | 157973 | 58112 |
| 3. | జిల్లా పంచాయితీలు | 11193 | 2699 | 1691 | 15583 | 5763 |
| | **మొత్తం** | **19,75,211** | **5,41,863** | **3,34,665** | **28,51,739** | **10,48,148** |

*(ఆధారం: స్టేట్ ఆఫ్ పంచాయత్స్: 2007 - 08, వాల్యూం: 3, కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ పేజినం: 33)*

భారతదేశంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు సుమారు 30 లక్షల ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగా ఎన్నిక అయ్యారు. వీరితో పాటు సుమారు 10 లక్షల సిబ్బంది స్థానిక సంస్థలల్లో పనిచేస్తున్నారు. 30 లక్షల మంది ప్రజాప్రతినిధుల సామాజిక, ఆర్థిక, విద్య విషయాలను పరిశీలించినట్లైతే వీరిలో 1) నిరక్ష్యరాసుల నుండి పిహెచ్‌డి చేసిన వారి వరకు 2) నిరుపేద కూలీల నుండి కోటీశ్వరుల వరకు వున్నారు. 73వ రాజ్యాంగం సవరణ జరిగిన తర్వాత నాయకత్వ సామాజిక, ఆర్థిక ప్రణాళికలో మౌళికమైన మార్పు వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణకు ముందు భూస్వాములు, పెట్టుబడి దారులు, అగ్రకులాలు, పురుషులు మాత్రమే స్థానిక సంస్థలకు ఎన్నికవుతుండగా, రాజ్యాంగ సవరణ తర్వాత క్రింది కులాల వాళ్ళు, నిరుపేదలు, మహిళలు, ఆదివాసులు, దళితులు, వెనుకబడిన కులాలకు చెందినవారు స్థానిక సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు భిన్నమైన సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన తేడాలు వుండడం వల్ల వీరికి పంచాయితీరాజ్ సంస్థల పట్ల సరైన అవగాహన కల్పించేందుకు శిక్షణను అత్యంత ముఖ్యమైన అంశంగా ప్రభుత్వం గుర్తించింది. ఒక ఉద్యోగిని నియమిస్తే, ఆ ఉద్యోగికి ప్రాథమికమైన శిక్షణ యిచ్చి, ఉద్యోగం చేస్తుండగా మధ్యమధ్యలో కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. అటువంటప్పుడు 5 సంవత్సరాల పాటు పదవిలో వుంటూ కోట్లాది రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు తయారు చేసి, అమలు చేయడాన్ని పర్యవేక్షించే ప్రజాప్రతినిధికి కూడ శిక్షణ అత్యంత ముఖ్యమైన అవసరంగా కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి గుర్తించింది. ఇందుకు అనుకూలంగా చర్యలు కూడా తీసుకుంది.

## 2) జాతీయ శక్తి సామర్థ్యాల పెంపు చట్రం

దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 2004లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. పంచాయితీరాజ్ ప్రత్యేక మంత్రిత్వశాఖగా ఏర్పడిననాటి నుండి కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా 2004 జూన్ నుంచి డిశంబర్ వరకు రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రులతో అనేక రాష్ట్రాలలో 7 సమావేశాలు నిర్వహించింది. 7వ సమావేశాన్ని రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో పంచాయితీరాజ్ సంస్థల శక్తి సామర్థ్యాల నిర్మాణం, శిక్షణ అనే అంశంపై నిర్వహించింది. ఈ సమావేశంలో జరిగిన చర్చలు, సలహాలు, సూచనలకు మేరకు భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ శాఖ 'జాతీయ శక్తి సామర్థ్యాల నిర్మాణ చట్రాన్ని రూపొందించింది. (National Capacity Building Framwork)

i. ఈ చట్రం(Frame work) ముఖ్య ఉద్దేశ్యం స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలు నిర్వహించేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, పెంపొందించి, వారి ఆలోచన విధానంలో మార్పు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమైన శక్తియుక్తులు రూపొందించడం.

ii. స్థానిక సంస్థలకు బదలాయించిన విధులు నిర్వహించే సిబ్బందిని సాంకేతిక సలహాదార్లుగా, శిక్షకులుగా, ప్రజలతో మమేకమై పనిచేసే విధంగా తయారుచేయడం.

iii. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు తమ అవసరాలను తీర్చుకునేందుకు గాను భాగస్వామ్య ప్రణాళికలు తయారు చేయడం, అమలుచేయడం, పర్యవేక్షించడం, సమాచార హక్కు వుపయోగించుకోవడం, సామాజిక తనిఖీ చేసేందుకు వేదికైన 'గ్రామసభ'ను సమర్థవంతంగా నిర్వహించడం.

iv. పంచాయితీ రాజ్ సంస్థలపై ప్రచార సాధనాలు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీలు కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా స్వయం సహాయక సంఘాలు డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదుల వంటి వారికి సరైన అవగాహన కల్పించడం.

పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధులకు శక్తి సామర్థ్యాలు పెంపొందించేందుకు తయారు చేయబడిన జాతీయ శక్తి సామర్థాల నిర్మాణ చట్రాన్ని అమలు చేసేందుకు కేంద్ర పంచాయితీ శాఖ రెండు కార్యక్రమాలను చేపట్టింది.

a. వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (Back ward Regions Grant Fund) (BRGF)

b. జాతీయ గ్రామస్వరాజ్ ప్రణాళిక (Rashtriya Grama Swaraj Yobana) (RGSY)

ప్రస్తుతం దేశంలో స్థానిక సంస్థల ప్రతినిధులకు పై రెండు కార్యక్రమాలతోపాటు ప్రపంచబ్యాంక్, ఐక్యరాజ్యసమితి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (DFID) వంటి సంస్థలు కూడా సహాయ సహకారాలను అందిస్తున్నాయి. ప్రత్యేకించి మహిళా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు గాను భారత్ - నార్వే దేశాలమధ్య సెప్టెంబర్ 2010లో ఆనాటి కేంద్ర గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖమంత్రి డాక్టర్. సి.పి.జోషి నాయకత్వంలో వెళ్ళిన బృందం ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఈ బృందంలో సభ్యులుగా ఈ వ్యాస రచయిత నార్వేలో 'భారతదేశంలో స్థానిక పాలన' అనే అంశంపై ఉపన్యాసం చేశారు.

## 3) ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు

దేశ విస్తీర్ణం చాలా విశాలంగా ఉండటం, భిన్న జాతులు, సంస్కృతులు, కులాలు, మతాలు, ప్రాంతాలు, తెగలు, భాషలు ఉండటంతో వనరుల లభ్యత, పంపిణీలో అసమానతలు వున్నందున అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు అవసరం అయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వమే 1939లో సుప్రసిద్ధ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య రాసిన 'జిల్లాభివృద్ధి ప్రణాళిక - ఆర్థిక ప్రగతి'లో మొట్టమొదటసారిగా వికేంద్రీకృత ప్రణాళిక పద్ధతిపై చర్చ జరిగింది.

1917లో సోవియట్ యూనియన్‌లో సామ్యవాద విప్లవం విజయవంతమై ప్రణాళికా బద్ధంగా అతికొద్ది కాలంలోనే సాధించిన ప్రగతికి ముగ్ధుడైన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను రూపొదించేందుకు కేంద్రీకృత ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. 1959ల దశకం నుండి దేశంలో ప్రణాళికా ఆర్థికవ్యవస్థ నడుస్తుంది. దేశంలో ప్రణాళికలు మొదలైన నాటి నుండి కేంద్రీకృత ప్రణాళిక కోసం అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్నింటిని క్రింది పట్టికలో వివరించాను.

పట్టిక - 2

**వికేంద్రీకృత ప్రణాళికలు**

| క్రసం. | సంవత్సరం | కార్యక్రమం / కమిటీ | భావాలు/ సిఫారస్‌లు |
|---|---|---|---|
| 1 | 1951-56 (మొదటి ప్రణాళిక) | కమ్యూనిటి డెవలప్‌మెంట్, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ | జాతీయ రాష్ట్ర, జిల్లా, స్థానిక ప్రణాళికలుగా విభజించడం. |
| 2 | 1956-57 (రెండవ ప్రణాళిక) | జిల్లా అభివృద్ధి సమితులు. | ప్రజాస్వామిక వికేంద్రీకరణ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ స్థాయి ప్రణాళికలను తయారు చేయడం. |
| 3 | 1957 | బల్వంత్‌రాయ్ మోహతా కమిటి పంచాయితీల ఏర్పాటు | గ్రామ, సమితి (బ్లాక్) జిల్లా |
| 4 | 1967 | మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం | స్థానిక అవసరాలను తీర్చేందుకు వనరులను వికేంద్రీకరించడం. |
| 5 | 1969 | ప్రణాళికా సంఘం | వార్షిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక జిల్లా ప్రణాళికలు తయారు చేసేందుకు మార్గదర్శకాలు, పద్ధతులు రూపొందించింది. |
| 6 | 1978 | ప్రొఫెసర్ దంత్‌వాలా కమిటీ ప్రణాళికల మధ్య వారధిగా | గ్రామ పంచాయితీ, జిల్లా - పంచాయితీ సమితి స్థాయి ప్రణాళికలు తయారు చేయడం. |
| 7 | 1983-84 | రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా | జిల్లా ప్రణాళికలను, జిల్లా రుణ ప్రణాళికను తయారు చేయడం. |
| 8 | 1984 | హనుమంతరావు కమిటీ | నిధులు, విధులు, సిబ్బందిని వికేంద్రీకరించడం, |
| 9 | 1985 | జి.వి.కె. రావు కమిటి | గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు జిల్లా పంచాయితీలు, పరిపాలన సంస్థలను ఏర్పాటు చేయడం. |
| 10 | 1993 | 74వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ బద్ధత. | జిల్లా ప్రణాళిక సంఘానికి |
| 11 | 2006 | బి.రామచంద్రన్ కమిటీ | 11వ పంచవర్ష ప్రణాళికలో ప్రజల ప్రణాళికలకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక. |
| 12 | 2007 | వి.రామ చంద్రన్ కమిటీ | 1×41×- A రాజ్యాంగ పరిధిలో లేని ప్రాంతాలు, 6వ షెడ్యూలు (ఈశాన్య భారతదేశం)కు అవసరమైన ప్రణాళిక. |
| 13 | 2007-12 | 11వ పంచవర్ష ప్రణాళిక | సమీకృత జిల్లా ప్రణాళిక మార్గదర్శకాల ప్రణాళిక పద్ధతులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం. |
| 14 | 2007 | రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం (6వ రిపోర్టు) (స్థానిక సంస్థలు) | - అభివృద్ధి అధికారులు / సంస్థలు జిల్లా ప్రణాళిక సంఘానికి సాంకేతిక సహకారాన్ని అందించాలి. - ప్రణాళిక సంఘం 2006లో ఇచ్చిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించటం. |

| | | | |
|---|---|---|---|
| | | | - ప్రజల భాగస్వామ్య, ప్రణాళికలకు పద్ధతులను (Metnodology) తయారు చేయడం.<br>- జిల్లా ప్రణాళికలను రాష్ట్ర ప్రణాళికలలో అనుసంధానం చేయడం. |
| 15 | 2010 | వెనుకబడిన ప్రాంతాల నిధి పై జాతీయ సలహా సమీక్ష సమితి | - జిల్లా ప్రణాళిక సంఘానికి కార్యనిర్వాహక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం.<br>- సామాజిక, సాంకేతిక నిపుణుల సహకారం<br>- జిల్లా ప్రణాళికాదికారిని జిల్లా ప్రణాళిక సంఘం కార్యనిర్వహణాధికారిగా నియమించడం |

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ఇప్పటి వరకు వికేంద్రీకృత ప్రణాళికల కోసం ప్రయత్నాలు జరగుతున్నప్పటికీ, అతికొద్ది రాష్ట్రాలలో మాత్రమే ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారవుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి వచ్చిన తరువాత 250 జిల్లాల్లో జిల్లా ప్రణాళికల సంఘాలు ఏర్పడ్డాయి. వీటికి ఇంకా అవసరమైనంత స్థాయిలో శక్తి సామర్థ్యాలను పెంపొందించ వలసిన అవసరం వుంది. రాజ్యాంగ బద్ధమైన వికేంద్రీకృత ప్రణాళికల తయారీకి భారత ప్రభుత్వంతో పాటు ఐక్యరాజ సమితి అంతర్జాతీయ బాలబాలికల అత్యవసర నిధితో పాటు అనేక సంస్థలు పని చేస్తున్నాయి.

### 4) 13వ ఆర్థిక సంఘం

కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలకు సంబంధించి ఆదాయ పంపిణీ, సమీక్ష, సిఫారసులు చేసేందుకు భారత రాజ్యాంగంలోని 280వ అధికరణ ప్రకారం విజయ్ కేల్కర్ అధ్యక్షతన నవంబర్ 13వ తేదీ 2007వ సంవత్సరంలో 13వ ఆర్థిక సంఘాన్ని నియమించారు. 13వ ఆర్థిక సంఘం తన నివేదికను సర్పించడానికి ముందు విస్తృతంగా సంప్రదింపులు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సమావేశాలు, క్షేత్రపర్యటనలు, అధ్యయనాలు, వర్కింగ్ గ్రూపులు, టాస్క్‌ఫోర్స్‌లు యిచ్చిన సమాచారం ఆధారంగా నివేదికను తయారు చేసి, భారత్ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక అనేక అంశాలను చర్చించింది. వీటిలో ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర, స్థానిక సంస్థల ఆర్థిక సంబంధాలు ముఖ్యమైనవి.

**పట్టిక - 3**

**గత ఆర్థిక సంఘాలు - పంచాయితీరాజ్ సంస్థల కేటాయింపులు**

| క్ర.సం. | ఆర్థిక సంఘాలు | పంచాయితీలకు కేటాయింపు | ఉపయోగించిన నిధులు | ఉపయోగించిన నిధులు |
|---|---|---|---|---|
| 1. | 10వ ఆర్థిక సంఘం (1995-2000) | 4380.93 కోట్లు | 3576.35 (66.46%) | 804.58 (33.54%) |
| 2. | 11వ ఆర్థిక సంఘం (2000-05) | 8000 కోట్లు | 6601.85 (82.52%) | 1398.15 (17.48%) |
| 3. | 12వ ఆర్థిక సంఘం (2005-09) | 18000 కోట్లు | 16664.77 (92.58%) | 1335.23 (7.43%) |

(ఆధారం : Thirteenth Finance Commission 2010 - 2015 Volume 1 : Report. Table 10.1, Page. 151)

73,74వ రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత మొట్టమొదటగా నియమించబడినది 10వ ఆర్థిక సంఘం. ఈ సంఘం 1995 - 2000 సంవత్సరాలను గాను (5 సంవత్సరాలకు) రూ. 438.93 కోట్లు కేటాయించింది. అయితే, ఇందులో 66.46% అంటే 3576.35 కోట్లు మాత్రమే ఉపయోగించుకొనగా, 33.54% నిధులు (804.58 కోట్లు) పంచాయితీరాజ్ సంస్థలు ఉపయోగించుకోలేకపోయాయి. అలాగే 11వ ఆర్థిక సంఘం (2000-05) 8000 కోట్లు కేటాయించగా, 82.52% (6601.8 కోట్లు) వినియోగించుకొనగా, 17.48% (1398.15) వినియోగించుకోలేదు. 12వ ఆర్థిక సంఘం (2005-09) 18000 కోట్లు కేటాయించగా, 92.58% (16664.77) వుపయోగించుకుంది. అంటే, 7.42% (1335.23) కోట్లను ఉపయోగించుకోలేదు. గతంలోని ఆర్థిక సంఘాలు కేటాయించిన నిధులతో పోల్చినప్పుడు 12వ ఆర్థిక సంఘం నిధులను వుపయోగించుకోవడంలో మెరుగుగా వున్నప్పటికీ, 100% నిధులను ఉపయోగించుకోలేక పోయింది.

13వ ఆర్థిక సంఘానికి దేశ వ్యాప్తంగా పంచాయితీరాజ్ సంస్థల నుంచి కేంద్రనిధిని పెంచమని వచ్చిన వత్తిడి, కేంద్ర పంచాయతీరాజ్

శాఖ పంచాయితీలకు ఇచ్చే గ్రాంట్‌ను పెంచవలసిన అవసరంవుందని చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని 2010 -11 ఆర్థిక సంవత్సరంలో రూ. 8182 కోట్లు, 2011-12లో రూ. 12724 కోట్లు, 2012-13లో రూ. 18653 కోట్లు, 2013-14లో రూ. 22004 కోట్లు, 2014-15 ఆర్థిక సంవత్సరంలో 25955 కోట్లు కేటాయించింది. అంటే, 2010 నుండి 2015వరకు 13వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వ పన్నుల నుండి స్థానిక సంస్థలకు మొత్తం రూ. 87,519 కోట్లు లభిస్తుంది.

13వ ఆర్థిక సంఘం కేటాయింపులను ప్రతి ఆర్థిక సంవత్సరం జులై, జనవరి 1వ తేదీలలో గతంలో తీసుకున్న దానికి యుటిలైజేషన్ సర్టిఫికెట్ (Utilization Certvicate) ను అందజేసి రెండవదఫా నిధిని పొందవచ్చు. 13వ ఆర్థిక సంఘం యిచ్చే నిధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలనిధి, రాష్ట్ర స్థాయి ఆర్థిక సంఘనిధి, స్థానిక సంస్థలు పన్నుల రూపంలో సమకూర్చుకున్న ఆర్థిక వనరులకు అదనంగా వస్తుంది.

## 5) రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం - పంచాయితీరాజ్ వ్యవస్థ

దేశంలో మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు ఆధారంగా పరిపాలనలో సంస్కరణలు తీసుకు వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 1969లో మొదటి పరిపాలన సంస్కరణల సంఘాన్ని ఏర్పాటు చేయగా, రెండవ పరిపాలనా సంస్కరణల సంఘాన్ని 20 సంవత్సరంలో ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించి సమాచారాన్ని స్వీకరించిన పరిపాలన సంస్కరణల సంఘం అనేక సిఫారసులు చేసింది. అందులో ముఖ్యమైనవి.

1. ప్రిన్సిపాల్ ఆఫ్ సబ్సిడియారిటీ (Principle of subsidiaity) కి కార్యరూప మిచ్చేందుకు 243(G) నిబంధనను సవరించడం.
2. స్థానిక సంస్థలకు బలంచేకూరేందుకు అన్ని రాష్ట్రాలలో స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకున్న సభ్యులతో రాష్ట్ర శాసనమండళ్లను ఏర్పాటు చేసేందుకు పార్లమెంట్ చట్టం చేయడం.
3. స్థానిక సంస్థల నిర్మాణానికి సంబంధించి 243(B) (1) సవరించడంతో పాటు స్థానిక సంస్థలల్లో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు 'సభ్యులు'గా వుండకూడదు.
4. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రాతినిధ్యంతో ప్రతి జిల్లాలో 'జిల్లా మండలి' (District Courel) ని ఏర్పాటు చేయాలి.
5. డీలిమిటేషన్, రిజర్వేషన్లకు సంబంధించిన బాధ్యతలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి వదిలివేయాలి.
6. రిజర్వేషన్లను 10 సంత్సరాల పాటు గాని లేక లిస్ట్ పద్ధతి (List System) ద్వారా ఎన్నుకోబడిన బహుళ సభ్యుల నియోజక వర్గాలను ఏర్పాటు చేయడం.
7. ఎన్నికలు జరిగిన మూడు నెలలోపే జిల్లా ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. జిల్లా ప్రణాళిక సంఘానికి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రణాళిక అధికారిని పూర్తి స్థాయి అధికారిగా నియమించాలి.
8. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా క్యాలెండర్‌ను తయారుచేసి, ఆ తేదీల ప్రకారం అన్ని స్థాయిల్లో స్థానిక సంస్థలు పై స్థాయి సంస్థలకు తమ ప్రణాళికలు చేరే విధంగా చూడాలి.
9. రాష్ట్ర ప్రణాళిక సంఘం జిల్లా ప్రణాళికలను సంఘటితం చేసి, రాష్ట్ర ప్రణాళికను తయారు చేయాలి. ఈ విధానమంతా జరిగేందుకు జాతీయ ప్రణాళిక సంఘం చొరవ తీసుకోవాలి.
10. జవాబుదారీతనం, పారదర్శకత వుండేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఆడిట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీకి అన్ని శాఖల నుండి సమాచారాన్ని కోరే స్వాతంత్రం, సాంకేతిక నిపుణులకు అర్థమైయ్యే విధంగా చేయడం, ప్రజలకు జవాబు దారీగా వుండడం వంటి బాధ్యతలు ఉంటాయి.
11. స్థానిక సంస్థల చట్టాలలో 'అంబుడ్స్‌మాన్' (Ombudsman) ను అంతర్భాగం చేస్తూ రాష్ట్ర స్థాయి చట్టాలను సవరించాలి.
12. ప్రజలకు సేవలందించడంలో వున్న నియమనిబంధనలను సులభతరం చేసే విధంగా, జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందే విధంగా స్థానికసంస్థలు సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని వుపయోగించాలి.

అధికార వికేంద్రీకరణ, వార్డు సభ, స్థానిక సంస్థల్లో సిబ్బంది నియామకం, పంచాయితీరాజ్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సంబంధాలు, విధులు బదలాయింపునకు సంబంధించిన యాక్టివిటి మ్యాపింగ్ (Activity Mapping), వనరుల సమీకరణ, నిధుల బదలాయింపు, స్థానిక సంస్థలకు రుణ సదుపాయం, గ్రామీణాభివృద్ధి, 5వ షెడ్యూలులో స్థానిక సంస్థలు తదితర అంశాలకు సంబంధించి రెండవ పరిపాలనా సంఘం విలువైన, లోతైన సూచనలు చేసింది.

## 6) స్థానిక సంస్థల భవిష్యత్

11వ పంచవర్ష ప్రణాళిక, రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసుల వెలుగులో కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ పంచాయితీరాజ్ సంస్థల భవిష్యత్ అఖిల భారత్ దృక్పథం (2011-16) (Road map for the Panchayathi Raj) (2011-16 Aw AuIndia Perspective) ను రూపొందించింది. ఇందులో పంచాయితీరాజ్ సంస్థల చరిత్రను విశ్లేషిస్తూ వర్తమానంలో ఏలా బలోపేతం చేయాలో వివరించారు. ఇందులో ప్రధానంగా పంచాయితీరాజ్ వ్యవస్థ ప్రజాసామ్య బద్ధంగా పని చేసే విధంగా బలోపేతం చేయడం స్థానిక సంస్థల నిధులు, విధులు, సిబ్బంది, శక్తిసామర్థ్యాల పెంపుదల, వికేంద్రీకృత ప్రణాళిక తదితర అంశాలను చర్చించారు.

## 7) జాతీయ పంచాయితీరాజ్ సంస్థ

(National Institute of Panchayathi Raj) జాతీయ స్థాయిలో స్థానిక సంస్థల శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకుగాను ఒక సంస్థను ఏర్పాటు చేసేందుకు పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఇటీవల యు,యన్.టి.సి కో - ఆర్డినేటర్ సంజీవి శర్మ Decwatch @ google groups. com లో Centre of Excellence on Local Governance. Detailed Final Report, October లో ఈ మెయిల్ ద్వారా సభ్యులకు పంపించారు.

ఈ విధంగా పంచాయితీరాజ్ వ్యవస్థ భవిష్యత్ విస్తృతమవుతూనే వుంది.

**- డాక్టర్ ఇ.వెంకటేశు**
అసిస్టెంట్ ప్రొఫెసర్, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (NIRD)

# పంచాయితీ నాయకురాలి వినూత్న దిశానిర్దేశం

**కర్ణాటకలోని సామెధనహళ్ళి పంచాయితీలో తమ ఇళ్ళలో ఇంకా మరుగుదొడ్లను ఏర్పాటుచేసుకోకముందే గ్రామస్తులు కోట్లు వచ్చినట్లు కలలు గనడం ప్రారంభించారు. బెంగళూరు గ్రామీణ జిల్లా వాసకోదె తాలూకాకు చెందిన ఈ గ్రామపంచాయతీ సమీపంలోని వైట్‌ఫీల్డ్, సర్జాపూర్‌లలో ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (సెజ్‌లు) ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఎన్నో ఐటి పరిశ్రమలు నెలకొల్పి వేలాదిమందికి ఉపాధి కల్పించారు.**

అంతేగాక 2002వ సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ (స్థలాల ధరలు పెరగడం) రంగానికి విపరీతమైన గిరాకీ ఏర్పడటం, కర్ణాటక ప్రభుత్వం 2006లో ప్రత్యేక ఆర్థిక మండలాన్ని తమ పంచాయితీ పరిసరాలలోకి ఏర్పాటు చేయదలచడం వంటి కారణాల వల్ల సామెధన హళ్లి ప్రజలు కోట్ల గురించి కలలు కనడానికి ఆస్కారం ఏర్పడింది. ఈ కారణంగా గ్రామపంచాయతీ ప్రాధాన్యతలు మారిపోయాయి. అయితే 2008 ఆగస్టులో దళిత మహిళ శ్రీమతి ఎం.హేమావతి గ్రామపంచాయతీ అధ్యక్షురాలు కావడంతో దారి తప్పిన ప్రాధాన్యతలను మళ్ళీ సక్రమంగా అమలు చేయడానికి వీలైంది.

హేమావతికి 36 ఏళ్ళు. ఇద్దరు పిల్లల తల్లి. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచినందుకు గాను హేమావతికి జాతీయ నిర్మల్ గ్రామపురస్కారం లభించింది. హేమావతి సామెధనహళ్ళి పంచాయతీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించాక పంచాయతీ పరిధిలోని 5 గ్రామాలలో కొత్తగా 660 మరుగుదొడ్లను నిర్మించారు. ఆ పంచాయతీ పరిధిలో నివసించే 1,880 కుటుంబాలలో 300 కుటుంబాల వారు దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీవితం గడుపుతున్నవారే. ప్రస్తుతం వారందరికీ ఇళ్ళలో సొంత మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చారు. దారిద్ర్యరేఖకు ఎగువనవున్న 260 కుటుంబాలకు కూడా వారి ఇళ్ళలో సొంత మరుగుదొడ్లు, నిర్మించారు.

ప్రస్తుతం సామెధన హళ్ళి పంచాయతీ పరిధిలోని ఇళ్ళ వారందరికీ సొంత మరుగు దొడ్లున్నాయి. ఈ మరుగు దొడ్ల సంఖ్య తక్కువని మీరనుకోవచ్చు. అయితే బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జనకు వెళ్ళడం వల్ల ఆరోగ్యానికి కలిగే చెడు గురించి ప్రజలకు వివరించడానికి తాము ఎంతో ప్రయాస పడవలసి వచ్చిందని, ఈ విషయం గురించి వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్య పరిచామని గ్రామపంచాయతీ అధ్యక్షురాలు హేమావతి తెలియజేశారు.

ముఖ్యంగా మహిళలు బయట ప్రదేశాలలో మలవిసర్జనకు వెళ్ళినపుడు కొందరు వారిపై దాడి చేసి వేధించడం గురించి తాము



ఎంతో ఆందోళన చెందానని హేమావతి చెప్పారు. ప్రస్తుతం తమ పంచాయతీ పరిధిలోని అన్ని ఇళ్ళలోనే గాక అంగన్ వాడీ కేంద్రాలు పాఠశాలలు అన్నింటిలోనూ మరుగుదొడ్లున్నాయని చంద్రావతి తెలిపారు.

గ్రామపంచాయతీ జనాభా పెరుగుదల కారణంగా కొత్తగా రెండు పాఠశాలలు, 3 అంగన్ వాడీ కేంద్రాలను ప్రారంభించారు. అయితే బడికి వెళ్ళే వయస్సు బాలలలో ఇప్పటికీ 80 శాతం మంది పిల్లలు మాత్రమే పాఠశాలలకు వెళుతున్నారని చంద్రావతి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంచాయతీ పరిధిలో పిల్లలు నూటికి నూరుశాతం పాఠశాలలకు వెళ్ళేలా చూడటమే తన లక్ష్యమని ఆమె చెప్పారు.



తనకో కుమారుడు, ఓ కుమార్తె వున్నారని, 8వ తరగతి చదివే తన కుమార్తెకు కొంత వైకల్యముందని, అందువల్ల ఆమెకు మంచి చదువు చెప్పించాలని తాను భావిస్తున్నానని, చదువుకు తానెంతో విలువ ఇస్తానని, తన కూతురు వొసకోదెలో ఆంగ్లమాధ్యమ పాఠశాలకు వెళుతున్నదని పంచాయతీ అధ్యక్షురాలు హేమావతి వివరించారు. పెళ్ళికావడంతో డిగ్రీ చదువుతున్న హేమావతి మధ్యలో చదువు ఆపేశారు. అయితే ఆమెకు విషయాలు వివరించే పంచాయతీ కార్యదర్శి ఉన్నత విద్యాధికుడు. ఆయన పిహెచ్‌డి పూర్తి చేశారు.

ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు గురించి హేమావతి ఎంతో గర్వంగా చెప్పారు. ఎన్ఆర్ఇజిఏ పథకం గత మూడేళ్ళుగా తమ పంచాయతీ పరిధిలో అమలవుతుందని, మొదటి రెండేళ్ళూ ఎవరూ పని కోసం నమోదు చేసుకోలేదని, అయితే గత ఏడాది ఆ పథకం ప్రక్రియను క్రమబద్ధం చేసి, ఆ పథకం గురించి ప్రజలలో అవగాహన పెంపొందించామని, ప్రస్తుతం ఈ పథకం కింద 900 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని ఆమె తెలియజేశారు.

సామెధన హళ్ళి పంచాయతీలో పన్నుల వసూలు నూటికి నూరుశాతం జరుగుతుందని, వివిధ గృహ నిర్మాణ పథకాల కింద తాము 2008 నుండి 150 ఇళ్ళు నిర్మించి, 6 బోరు బావులు ఏర్పాటు చేసినట్లు హేమావతి చెప్పారు. మహిళా స్వయంసహాయక బృందాలు రుణాలు పొందేలా చొరవ తీసుకోవడం తన కార్యక్రమాలలో ముఖ్యమైనదని, అలాంటి రుణ ప్రతిపాదనలను తాను వెంటనే సిఫార్సు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇలా చేయడం వల్ల తమ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికవుతుందా అని హేమావతి అడిగారు.

*('అవుట్ లుక్' సౌజన్యంతో)*

*- వై. సరోజ*



Sthanka_Aprilcolo.indd 23 31/03/11 1:26 PM

కేంద్రప్రభుత్వ పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖకు 2011-12 సంవత్సరపు బడ్జెట్‌లో రూ. 5250.65 కోట్లు కేటాయించారు. పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ అమలు చేసే కార్యక్రమాల్లో ప్రధానంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కార్యక్రమం, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన, పంచాయిత్ మహిళా, యువశక్తి అభియాన్ పథకం, పంచాయితీ ఎంపవర్‌మెంట్, ఎక్కౌంటబిలిటీ పథకం, రూరల్ బిజినెస్ హబ్స్, మిషన్ మోడ్ ఇ-పంచాయితీ ప్రాజెక్టులు ముఖ్యమైనవి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను జతచేసుకొని అమలు చెయ్యాలి. కేవలం శిక్షణ అందచేయటానికే కాక, పంచాయితీ రాజ్ సంస్థలకు అవసరమైన పంచాయితీ భవన నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కూడా నిధులను వినియోగించుకోవచ్చు. పంచాయితీ రాజ్ సంస్థలకు బదలాయించబడిన అధికారాలను, విధులను నిర్వర్తించటానికి అవసరమైన సామర్థ్యాలను సంతరించుకోవటానికి ఈ నిధులను వినియోగించుకోవచ్చు. ఈ పథకం క్రింద 2011-12 బడ్జెట్‌లో రూ. 73.50 కోట్లు కేటాయించారు.

# కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాలు

## బడ్జెట్ 2011-12

పంచాయితీ రాజ్ సంస్థల బలోపేతానికి కృషి చేయటం, 73వ రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారాలు, నిధులు, విధులు బదలాయించేలా చూడటం ఈ మంత్రిత్వ శాఖ ముఖ్య విధులు. 2007-08 ఆర్థిక సంవత్సరం నుండి అమలు చేయబడుతున్న బి.ఆర్.జి.ఎఫ్. కార్యక్రమం ఈ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాలన్నిటిలో ప్రధానమైనదని చెప్పవచ్చు.



### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి

అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయటానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి అవరోధాలుగా ఉన్న అడ్డంకులను తొలగించటానికి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను, ఒక్క త్రాటిపై తెచ్చేందుకు ఉద్దేశించిన కార్యక్రమమే బి.ఆర్.జి.ఎఫ్. కార్యక్రమం.

అభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలను తగ్గించటానికి వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టటానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. అన్ని స్థాయిలలోని పంచాయితీ రాజ్ సంస్థలు ఈ కార్యక్రమ ప్రణాళికీకరణ, అమలులో భాగస్వామ్యులౌతారు. తద్వారా దేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న అసమానతలు తగ్గుతాయన్నది ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం క్రింద 2011-12 ఆర్థిక సంవత్సరానికి రూ. 5050 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కూడా ఇంతే మొత్తం కేటాయించారు.

### రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన

పంచాయితీ రాజ్ సంస్థలలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల సామర్థ్యాల పెంపుదలకు అవసరమైన శిక్షణను అందచేసేందుకు నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే కార్యక్రమం ఇది. 75:25 నిష్పత్తిలో

### పంచాయత్ ఎంపవర్‌మెంట్ అకౌంటబిలిటీ ఇన్‌సెంటివ్ స్కీమ్

రాజ్యాంగం 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించిన విధులు, నిధులు, సిబ్బందిని పంచాయితీ రాజ్ సంస్థలకు బదలాయించిన రాష్ట్ర ప్రభుత్వాలను ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. వాస్తవానికి పంచాయితీ రాజ్ అంశం రాష్ట్ర ప్రభుత్వ జాబితాలోని అంశం కనుక, చాలా రాష్ట్రాలు పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారాలను బదలాయించటానికి సుముఖంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని మార్చి, పంచాయితీ రాజ్ సంస్థలను సాధికారికంగా, పారదర్శకతతో, జవాబుదారీతనంతో పని చేసేలా ప్రోత్సహించేలా చేసేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లయిడ్ ఎకనామిక్స్ రీసెర్చి వారు రూపొందించిన అధికారాల బదలాయింపు సూచికను అనుసరించి పంచాయితీ రాజ్ సంస్థలకు అధికారాల బదలాయింపులో చొరవ చూపిన రాష్ట్రాలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయి.

ఈ పథకం క్రింద 2011-12 బడ్జెట్‌లో 27.90 కోట్లు కేటాయించారు. 2010-11లో కేవలం 9 కోట్లు కాగా, ప్రస్తుత బడ్జెట్‌లో 3 రెట్లు అధికంగా కేటాయింపు జరిగాయి.

### పంచాయత్ మహిళా ఏవం యువశక్తి అభియాన్

పంచాయితీ రాజ్ సంస్థలకు ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులను, యువ ప్రజాప్రతినిధులను సమీకరించి ప్రజాప్రతినిధులను సంఘటిత పర్చేందుకు ఉద్దేశించిన పథకమిది. పంచాయితీ రాజ్ సంస్థలకు


Sthanka_Aprilcolo.indd 27 31/03/11 1:26 PM

# రామాయణం జీవన పారాయణం



**రామ కథ నిత్యనూతనమైనది. ఎన్నిసార్లు చదివినా ఎప్పుడూ ఒక కొత్తసందేశాన్నిచ్చే నవనవోన్మేష మయినది. రామ అన్న పదంలోనే దివ్యశక్తి ఉంది. రాముడి చుట్టూ కన్పించే పాత్రలు సన్నివేశాలు, నీతులు అన్నీ ఎన్నో సందేశాలకు ప్రతీకలు. రామాయణంలోని ఏ పాత్రను చూసినా ఏ సందర్భాన్ని తడిమినా ఒక పట్టాన అంతుచిక్కేది కాదు. ప్రతిభకే అందని ఒక అద్భుతమయిన కథ వాల్మీకి మహర్షి కలం నుండి జాలువారింది.**

మానవుడు లౌకికంగా ఎలా ఉండాలో ఎలా నడుచుకోవాలో చేసి చూపిన మహితాత్ముడు రాముడు.

*'రామో విగ్రహవాన్ ధర్మః'*

అన్నాడు వాల్మీకి మహర్షి. అంటే రాముడే మూర్తీభవించిన ధర్మానికి నిలువెత్తు సాక్ష్యం లాంటి వాడు. సమాజంలోని వ్యక్తుల పట్ల, పశుపక్ష్యాదులపట్ల ఎలా ప్రవర్తించాలో... ప్రకృతి శక్తులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో... వాటికి పరిమితులేమిటో తన ప్రవర్తన ద్వారా లోకానికి అందచేసిన ఉదాత్తనాయకుడు. ఒక్క మాటలో చెప్పాలంటే మంచి సామాజికవేత్త.

ఏ ఆలోచన ఏ విధంగా రామ పాత్ర చేస్తుందో ఎవరికీ అర్థం కాదు. లోకంలో ఒక ప్రసిద్ధి ఉంది.

*'భక్త్యా భగవతం భక్త్యా యుక్త్యా చ భారతం'* అని.

భాగవతాన్ని అర్థం చేసుకోవాలంటే భక్తి ఒక్కటి ఉంటే చాలు. భారతాన్ని అర్థం చేసుకోవాలంటే భక్తితో పాటు యుక్తి కూడా కావాలి. మరి రామాయణం అర్థం కావాలి అంటే. . . . భక్తి యుక్తితో పాటు, వ్యుత్పత్తి కూడా ఉండాలి. అప్పుడే రామాయణం పూర్తిగా అవగతమవుతుంది.

ఉదాహరణకి రామాయణంలోని కొన్ని పాత్రలు వాటి వ్యుత్పత్తుల ను పరిశీలించడం ద్వారా ఈ విషయాన్ని గ్రహించవచ్చు.

1. **రామ** - ఈ శబ్దంలో రకారం అగ్ని. ఆత్మకు ప్రధానమయినదే అగ్ని. అకారం నిత్యత్వం. మకారం జన్మ పరంపర
2. **సీత** - ఈ శబ్దంలో సకారం ఆత్మశక్తి. ఈ కారం వ్యక్త స్వభావం. తకారం అమృతత్వం ప్రతిబోధకం

సీతారాములిద్దరూ ఒకటే, వేరు వేరు కాదు. అలాగే ఆత్మ, దాని శక్తి ఒకటే. వేరు కాదు. ఏ శక్తి వేరు చేయలేదు.

3. **వాల్మీకి** - వల్మీకం అంటే పుట్ట.

ఇక్కడ పుట్ట అంటే శరీరానికి ప్రతీకగా చెప్పుకోవాలి. శరీరం నిత్యం చైతన్యంతో చలిస్తూ ఉంటుంది. దీనినే వేదాంత పరంగా చెప్పుకొంటే - వాల్మీకి విజ్ఞానమయమయిన కోశం. పరమజ్ఞానమయిన పరబ్రహ్మతత్వాన్ని జీవాత్మనీ వేరు చేసేది విజ్ఞానమయ కోశమే.

4. **దశరథుడు** - దశరథుడంటే కళ్ళు, చెవులు, నాలుక, ముక్కు, కాళ్ళు, చేతులు అనే పది రథాలకూ అధిపతి.

దశరథుడంటే - ఈ పది ఇంద్రియాలలో ఉన్నవాడని కూడా అర్థం చెప్పుకోవచ్చు.

5. **దశరథుడి భార్యలు** - శక్తి మూడు విధాలు 1. జ్ఞాన శక్తి 2. క్రియాశక్తి 3. ఇచ్ఛాశక్తి

1. జ్ఞాన శక్తి - బుద్ధి - కౌశల్య
2. క్రియాశక్తి - మనస్సు - సుమిత్ర
3. ఇచ్ఛాశక్తి - అహం - కైకేయి

6. **దశరథ పుత్రులు** -

పరబ్రహ్మ చైతన్యానికి కావలసిన నాలుగు రూపాలే నలుగురు పుత్రులు - 1. జ్ఞానం 2. ఆలోచన 3. ఆశయం 4. ఆచరణ

1. **జ్ఞానం** - రాముడు. అందరిని నడిపించే వాడు.
2. **ఆలోచన** - లక్ష్మణుడు. ఆలోచనాశక్తికి ప్రతీక.
3. **ఆశయం** - భరతుడు. ఆశయసిద్ధి కోసం తపించేవాడు.
4. **ఆచరణ** - శతృఘ్నుడు. పెద్దలు చెప్పింది ఆచరణలో పెట్టే వాడు.

జ్ఞానానికి ఆలోచన ఎప్పుడూ వెన్నంటి ఉండాలి. అందుకే రాముడి వెంటే లక్ష్మణుడు. ఇలాంటి ఎన్నెన్నో ప్రతీకలు, సందేశాలు, మహనీయ సూక్తులు, ధర్మాది శాస్త్రాలకు వేదిక రామాయణం. అందుకే పారాయణ చేయడం ద్వారా తరించవచ్చని మంత్రశాస్త్ర యుక్తమయిన రామచరితం సత్ఫలితాలను ఇస్తుందని మహర్షులు ప్రవచించారు.

*శ్రీ రామరామ రామేతి రమే రామే మనోరమే*
*సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే*

*- డా॥ యస్.ఏ.టి. రాజ్యలక్ష్మి*

ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు, యువకులు తమ హక్కులు తాము పొందటానికి, వారి సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని వెళ్ళటానికి, వారు చేస్తున్న మంచి పనులు నలుదిక్కులా తెలియపర్చేందుకు ఈ పంచాయత్ నెట్‌వర్క్ ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి 2011-12 బడ్జెట్‌లో రూ. 2.90 కోట్లు కేటాయించారు.

## రూరల్ బిజినెస్ హబ్స్ (ఆర్.బి.హెచ్)

గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయేతర ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించటం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదల తీసుకొనిరావటానికి, ఉపాధి అవకాశాలు పెంచటానికి ఉద్దేశించిన పథకం ఇది. 11వ పంచవర్ష ప్రణాళికా వ్యూహంలో భాగంగా సమ్మిళిత అభివృద్ధి సాధనకు పంచాయితీరాజ్ సంస్థల భాగస్వామ్యంతో గ్రామీణ మార్కెటింగ్ సదుపాయాల కల్పనతో సంత నుండి హైపర్ మార్కెట్‌లకు అనుసంధానించటానికి ఆర్థిక సహాయం అందించటం. ఈ పథకం క్రింద 2011-12 బడ్జెట్‌లో రూ.2.70 కోట్లు కేటాయించారు.

## మిషన్ మోడ్ ప్రాజెక్టు ఇ-పంచాయత్

జాతీయ ఇ-గవర్నెన్సు లక్ష్యాలను సాధించటానికి గాను పంచాయితీ రాజ్ సంస్థలలో కంప్యూటర్‌ల వినియోగం ద్వారా ఈ సంస్థలు అందించే సేవలలో పారదర్శకతను, జవాబుదారీతనం తీసుకొని రావటానికి ఉద్దేశించిన పథకం. ఈ పథకంలో భాగంగానే పంచాయితీ రాజ్ సంస్థలలో ప్లాన్ ప్లస్ వినియోగం, ప్రియాసాఫ్ట్ వినియోగం, ఇ-పంచాయత్ పోర్టల్ వినియోగం, తదితర కంప్యూటరైజేషన్ ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయి. మిషన్‌మోడ్ ప్రాజెక్టులు అమలు చేయుటానికి రూ. 36.00 కోట్లు 2011-12 బడ్జెట్‌లో కేటాయించారు.

*- డా॥ వి. శివశంకర ప్రసాద్*



Sthanka_Aprilcolo.indd 28 31/03/11 1:26 PM

# అనుబంధ ఆదాయ వనరులుగా
# తేనెటీగల పెంపకం

**మన దేశంలో పంటలు పండే 16 కోట్ల హెక్టార్ల భూమిలో అయిదున్నర కోట్ల హెక్టార్లలో తేనెటీగలు, సీతాకోకచిలుకల వంటి కీటకాలపై ఆధారపడే పంటలను మన రైతులు పండిస్తున్నారు. 85 శాతం పంటలు పండడానికి ఈ కీటకాలే ప్రధాన కారణమవుతున్నాయి. (పరాగ సంపర్కం ద్వారా). ఒక హెక్టారు పంటకు సగటున మూడు తేనె తుట్టెలు (కాలనీస్) అవసరమవుతాయని శాస్త్రవేత్తల అంచనా. ఆ లెక్కన చూస్తే, దేశంలో 15 నుంచి 20 కోట్ల తేనెతుట్టెలు అవసరమవుతాయి. దేశం మొత్తం మీద ప్రస్తుతం పది లక్షల కోలనీస్ మాత్రమే ఉన్నట్లు అంచనా. ఈ రంగంలో అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని హర్యానాలోని హిస్సార్ తేనెటీగల పరిశోధనా కేంద్రం ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.కె.లక్రా అంటున్నారు.**

**గ్రామాలలో చిన్న వ్యవసాయదారులు, భూమిలేని పేదలు, ఇతర వృత్తుల వారు, మహిళలు తేనెటీగల పెంపకాన్ని కుటీర పరిశ్రమగా చేపడితే, అనుబంధ ఆదాయ వనరుగా కుటుంబాలను ఆదుకొంటుందనడంలో సందేహం లేదు. తేనెటీగల పెంపకాన్ని చేపట్టి ఉన్నత స్థానానికి చేరిన ఇద్దరు పేదింటి మహిళల విజయగాథను ఈ సంచికలో ఇస్తున్నాం.**

**- ఎడిటర్**

'Opportunities multiply as they are seiged' అని అంటాడు చైనా తత్వవేత్త సున్‌జు. అంటే, ఒడిసి పట్టుకుంటే అవకాశాలు వాటంతటవే మన కాళ్ళ దగ్గరికొస్తాయన్న"ది దీని అర్థం.

బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా, మారుమూల గ్రామం పటియాస జలాల్‌కు చెందిన 17ఏళ్ళ అనితాఖుష్‌వాహ్, పంజాబ్ రాష్ట్రానికి చెందిన జలంధర్ జిల్లా వాసి సంగీతాడియోల్ అచ్చం అలాగే చేశారు. వీళ్ళిద్దరూ పేదరికంలో పుట్టినప్పటికీ బాధపడుతూ కూర్చోలేదు. తమకు తోచిన రీతిలో అవకాశాలను దొరకబుచ్చుకొని వాటిని తమకు అనుకూలంగా మార్చుకొని దారిద్ర్య ఊబిలో చిక్కుకున్న తమ కుటుంబాలను ఒడ్డుకు లాగారు. అలా చేయడం ద్వారా మహిళాసాధికార విజయ గాథను దేశవిదేశాల మహిళలకు చాటి చెప్పారు.

**'అనిత'ర సాధ్యమే అయినా....**

అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాల్లాగానే పటియాస జలాల్‌లో ఓ పేద వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టింది అనిత. సాటి పిల్లలతో ఆడుతూ, పాడుతూ బడికి వెళ్ళాలని తెగ ఆరాట పడుతుండేది. కానీ, తల్లిదండ్రులు వెళ్ళనిచ్చేవారు కారు. తను చేసే పని దగ్గర కొద్ది సేపు విశ్రాంతి దొరికితే, వెళ్ళి మెల్లగా గప్‌చుప్‌గా క్లాస్‌రూంలోకి జొరబడి తన స్నేహితుల మధ్య కూర్చొని పాఠాలు వినేది. అది తెలుసుకొని తల్లిదండ్రులు కొట్టడం, ఇంటికి లాక్కెళ్ళడం మామూలే. పోరాడి పోరాడి చివరకు తల్లిదండ్రులను ఒప్పించి స్కూల్లో చేరింది. ఆ ఊళ్ళో చాలామంది 'లీచీ' చెట్లకు తేనెటీగలను పట్టించి తేనె తీసి జీవనం చేస్తుండేవారు. స్కూలుకు వస్తూ పోతూ వారిని చూస్తుండేది అనిత. ఒక రోజు ఆమెకు మెరుపు ఆలోచన వచ్చింది. "తాను కూడా తేనెటీగలను పెంచి, తేనెను అమ్మి పుస్తకాలు, బట్టలు కొనుక్కోవచ్చుగదా" అని అనుకొంది. వెంటనే ఆ ఆలోచనను అమల్లో పెట్టింది. కొద్దిరోజుల్లోనే తేనెటీగలపై విపరీతమైన మమకారం పెంచుకుంది అనిత. "తేనెటీగలు అంత చిన్నగా ఉండి నిరంతరం శ్రమపడుతూ, ఎక్కడెక్కడినుంచో తేనెను తెస్తాయి. వాటికన్నా ఎంతో పెద్దగా ఉన్న నేను మాత్రం ఎందుకు శ్రమ చేయలేను అని ప్రశ్నించుకొంది. వాటి లాగా నేనూ రోజంతా ఏదో ఒక పని చేస్తూ బిజీగా ఉండాలి అనుకొంది. అంతే, పురుగులను పెంచే చెక్క పెట్టెలను సేకరించడం, రాణీ ఈగలను పట్టి తెచ్చి అందులో వేసి తేనెపట్టు పెద్దదయ్యే వరకు వాటికి కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చేది. ఆ ప్రాంతంలో పురుషులే ఈ తేనెపట్టు పరిశ్రమలో ఉండేవారు. మొదటిసారి ఓ ఆడపిల్ల ఈ రంగంలో

**'రాణీ ఈగలు'**

ప్రవేశించడం మొదట్లో అందరికీ ఆశ్చర్యం అన్పించేది. ఆ విధంగా అనిత 'రాణీ ఈగ' (క్వీన్ బీ) గా పేరు తెచ్చుకుంది.

◆ ◆ ◆

కిందటి ఏడాది కాలేజీలో చేరినప్పుడు, తన ఫీజు, పుస్తకాలు, బట్టలను తాను తేనె అమ్మి సంపాదించిన డబ్బుతోనే కొనుక్కొంది. ఆమె ఇప్పుడు ముజఫర్‌పూర్ MDDM College లో B.A. (English) మొదటి సంవత్సరం చదువుతోంది.

ఆత్మవిశ్వాసంతో తన కాళ్ళపై తాను నిలబడి, తన పేద తల్లిదండ్రులకు బాసటగా నిలిచిన అనిత గాథ ఆ నోటా ఈ నోటా పడి పత్రికల్లోకి ఎక్కింది.

మొట్టమొదట అనిత విజయగాథ ఏప్రిల్ 10, 2007 టైమ్స్ ఆఫ్ ఇండియా పేపరులో అచ్చయింది. అనేక పేపర్లు ఈ స్టోరీని పునర్ముద్రించాయి. చివరకు, పాఠశాల విద్యార్థుల పాఠ్య పుస్తకాలను రూపొందించే 'NCERT' అనిత పేరును నాలుగో తరగతి పర్యావరణ శాస్త్ర పుస్తకంలో ఒక పాఠ్యాంశంగా చేర్చింది. అనిత తేనెటీగల పెంపకంతో చదువుకొని, తన తల్లిదండ్రుల కుటుంబ ఆదాయాన్ని పెంచి దేశంలోని విద్యార్థులందరికీ ఆదర్శప్రాయమైందని ఆ పాఠంలో పేర్కొన్నది.

ఎందరికో స్ఫూర్తినిచ్చే అనిత గాథ జనవరి 17, 2008లో 'ఇండో ఏషియన్ న్యూస్ సర్వీస్' ఈ వార్తను ప్రపంచ పత్రికలకు చేరవేసింది. 'ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల విద్యానిధి' (UNICEF) ఈ వార్తను పరిగణనలోకి తీసుకొని అనితను 'యూనిసెఫ్ మాస్కట్'గా (ప్రచార చిహ్నం) ప్రకటించింది.

అనిత ఇప్పుడు 100 బాక్స్‌లలో తేనెటీగలను పెంచుతోంది. ఏడాదికి లక్ష రూపాయలు సంపాదిస్తోంది. తన కుటుంబం కోసం ఒక ఇల్లు కట్టించింది. సోదరుడి కోసం ఒక మోటార్ బైక్ కొన్నది. "ఒక స్పష్టమైన లక్ష్యం, దాన్ని చేరుకోటానికి కష్టించే తత్వం ఉంటే ఎంతటి అసాధ్యాన్నైనా సాధ్యమనిపించ వచ్చు" అని అనిత రుజువు చేసింది.





### "అవిటితనం అడ్డు కానేకాదు..."

అనిత మాదిరిగానే ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థానాన్ని చేరుకొన్న మరో ధీర వనిత సంగీత. పంజాబ్ లోని దన్నల్‌కలన్ గ్రామం ఆమెది. చిన్నతనంలో పోలియో బారినపడి అవిటిదైంది. అతి కష్టంమీద స్కూలుకెళ్ళేది మొదట్లో. సాటి పిల్లల వెక్కిరింతలు భరించి స్కూలు,





కాలేజీ విద్యను పూర్తి చేసింది. "ఆడపిల్ల వ్యవసాయం చేయడం ఏమిటి? అందులో అవిటి పిల్ల కూడా" అని చాలా మంది అన్నప్పటికీ, తను పట్టుదలతో వ్యవసాయంలోకి అడుగుపెట్టింది. వ్యవసాయం చేస్తూనే ఆమె కోళ్ళ పెంపకాన్ని చేపట్టి అనుబంధ ఆదాయ వనరుగా మలచుకొంది. కొద్ది కాలంలోనే తేనెటీగలను వాణిజ్యసరళిలో పెంచడం ప్రారంభించింది.

◆ ◆ ◆

సంగీత భర్త సైనిక ఉద్యోగాన్ని వదిలిపెట్టి, మోటారు మెకానిక్‌గా స్థిరపడ్డారు. సంగీత 1984లో పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటి వారు నిర్వహించిన తేనెటీగల పెంపకం శిక్షణా శిబిరంలో శిక్షణ పొంది, 90 తేనెటీగల కాలనీస్‌తో తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఆ సంఖ్య 1999 నాటికి 2,100 కాలనీస్‌గా అభివృద్ధి చెందింది. అప్పట్లో ఏడాదికి 65 టన్నుల తేనెను, రెండు టన్నుల మైనం (Wax) ను ఉత్పత్తి చేసేది.

1986లో తేనెటీగలతో పాటు పుట్టగొడుగుల పెంపకాన్ని



ప్రారంభించింది సంగీత. నేడు ఆమె ఏటా 50 టన్నుల పుట్ట గొడుగులను ఉత్పత్తి చేస్తోంది. సంగీత భర్త తేనె, పుట్టగొడుగుల మార్కెటింగ్ విభాగాలను పర్యవేక్షిస్తున్నాడు.

◆ ◆ ◆

1988లో పంజాబ్ ప్రభుత్వం ఆమెకు ఉత్తమ 'బీ ఫార్మర్'గా టైటిల్‌నిచ్చి సత్కరించింది. 1999లో పంజాబ్ బీ కీపర్స్ ఫెడరేషన్ సత్కరించింది. ఇప్పుడామె పంజాబ్ బీ కీపర్స్ బోర్డు సభ్యురాలు, పంజాబ్ బీ అసోసియేట్స్ సంస్థ అధ్యక్షురాలు, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి చైర్ పర్సన్. అలాగే, జలంధర్ బీ కీపర్స్ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్ కూడాను. పంజాబ్‌లో ఆమె ఇప్పుడు అత్యంత పేరు ప్రతిష్ఠలున్న వ్యవసాయదారు.

**ఆమె సాధించిన అనేక మెడల్స్‌లో కొన్ని ముఖ్యమైనవి:**

1. గోల్డ్ మెడల్ ఫర్ అగ్రికల్చర్ డైవర్సిఫికేషన్
2. స్పెషల్ అవార్డ్ ఫ్రం పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ
3. స్పెషల్ అవార్డ్ ఫ్రం కిసాన్ క్లబ్ ఆఫ్ పంజాబ్

మహిళలకు వ్యవసాయరంగంలో ఎన్నో అవకాశాలున్నాయి. ఫుడ్‌ప్రాసెసింగ్, విత్తనాల మార్కెటింగ్ వంటి రంగాలలో అపరిమితమైన అవకాశాలున్నాయి. కాకపోతే, ప్రారంభించే ఏ వ్యాపారమైనా రొటీన్‌గా కాకుండా భిన్నంగా వినూత్నంగా, ఉన్నపుడే అది విజయవంత మవుతుందని సంగీత సాటి మహిళలకు చెబుతారు. వ్యవసాయంలో దిగే మహిళలకు ప్రభుత్వం రాయితీలివ్వాలని ఆమె కోరుతారు. బీ కీపింగ్, పుట్టగొడుగుల పెంపకాలకు తేలికగా రుణాలు దొరికేందుకు వీలుగా ఈ పరిశ్రమలను వ్యవసాయ రంగంలోకి చేర్చాలని ఆమె కోరుతున్నారు. ఉపాధి అవకాశాలపై మహిళలకు బ్లాక్ స్థాయిలో సదస్సులు నిర్వహించి, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి. ఆర్గానిక్ ఫార్మింగ్‌కు సంబంధించిన అవగాహనను పెంపొందించి, ఆ రంగంలో మహిళలను ప్రోత్సహిస్తే, అనేక ఉపాధి అవకాశాలు వస్తాయని సంగీత అంటారు.

**- కె.యస్.రెడ్డి**

# బుద్ధుని తరువాత చరిత్రలో నిలిచిన బోధిసత్వుడు

**తథాగత బుద్ధుడు మహాపరినిర్వాణం చెందిన 2500 ఏళ్ళ తరువాత బోధి సత్వుడు ఉదయిస్తాడని, భారతదేశంలో తిరిగి బౌద్ధ ధర్మం పునరుద్ధరింపబడుతుందని త్రి పీటకాలలో చెప్పబడింది. తథాగత బుద్ధుడు కూశనారలో మహాపరి నిర్వాణం చెంది 1956 నాటికి 2500 ఏళ్ళయింది.**

ఒక మనిషి బోధిసత్వుడవడానికి 10 దశలు పొందవలసి ఉంటుంది.

***1. ముదిత అనేది మొదటిదశ*** - సమస్త మాలిన్యాలు క్షాళనమై పునీతుడై అందరి మేలును కోరుతాడు. అంబేద్కర్ పుట్టుకతో అస్పృశ్యుడిగా వచ్చి, ఆ మాలిన్యాన్ని ప్రక్షాళణగావించాడు.



***2. రెండవదశలో విమలత్వం కలుగుతుంది*** - అంబేద్కర్ యవ్వనదశలో అందరివలె కాక, శారీరక మానసిక దుర్భలత్వాన్ని విడిచి, చెడును విడిచి, మంచి జ్ఞానాన్ని పెంపొందించుకున్నాడు.

***3. మూడవదశలో ప్రభాకరుడవుతాడు*** - అంబేద్కర్ తన జ్ఞానంతో సత్యాన్ని గ్రహించి, అనాత్మ, అనిత్యతలను తెలుసుకొని, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడి. జ్ఞానంతో ప్రకాశించే సూర్యుడయ్యాడు.

***4. నాల్గవ దశలో అర్చి ష్మతుడవుతాడు*** - అంబేద్కరుడు సమస్యలకు, అవమానాలకు, అనాగరిక చర్యలకు, సాంఘిక విచక్షణకు, దోపిడీకి భయపడక దురాచారాలకు లొంగక, భయపడక వాటి నిర్మూలనకు అవిరళంగా కృషి చేశాడు.

***5. ఐదవ దశలో సుదుర్జయుడవుతాడు*** - అంబేద్కర్‌కున్న జ్ఞానమే ఆయన్ని అజేయుడుగా నిలిపింది. ఒక దోపిడి, విచక్షణ, కులతత్వ సమాజాన్ని ప్రజాస్వామ్య, సమసమాజంగా నిర్మించడంలో విజయం సాధించాడు.

***6. ఆరవ దశలో అభిముఖుడవుతాడు*** - సర్వమానవ సమానత్వ సహజీవనమే అంబేద్కర్ ఆశయంగా ఉండటం ద్వారా ఆయన లోకానికి ఆదర్శమూర్తి అయ్యాడు.

***7. ఏడవ దశలో బోధిసత్వుడు దురంగముడవుతాడు*** - దురంగం అనగా అనంత దూరం. అన్ని కాలాలకు ఆమోదయోగ్యుడవుతాడు. కరుణ, సహనం జ్ఞానం పరిపూర్ణ స్థాయికి చేరుతాయి.

సమాజంలో మానవుని అంతిమ జీవన లక్ష్యం అందరితో ప్రేమతో బ్రతకడంగా అంబేద్కర్ భావిస్తాడు. దురాశ, ఆధిపత్యం అనేది సమాజాన్ని నాశనం చేసే కారకాలుగా గుర్తించాడు. అవి లోకానికి చాటి చెప్పాడు. చితికిన బ్రతుకుల పాలిట దైవంగా మారాడు. ధర్మం తెలిసినవాడు, వ్యతిరేకతలు, విమర్శలు, నిందలను సహనంతో, ఓర్పుతో, శక్తివంతంగా ఎదుర్కొంటాడు. రాజ్యాంగ నిర్మాణ క్రమంలో అంబేద్కరు తీరు దీనిని స్పష్టం చేస్తుంది.

***8. ఎనిమిదవ దశలో అచలుడవుతాడు*** - అనగా గతంలో ఉన్న అస్థిరతలు తొలగి, స్థిరత్వం కలిగి ఉంటాడు. అంబేద్కరు భారత సమాజంలో ఉన్న అస్థిరతలను పోగొట్టి, బడుగువర్గాలకు స్థిరత్వాన్ని ఏర్పరచి, భారతదేశంలో తిరుగులేని నాయకుడుగా అందర్నీ సమం చేయగల మహోన్నతునిగా కన్పిస్తాడు.

## అంబేద్కర్ 121వ జయంతి

***9. తొమ్మిదవ దశ సాధుమతి అవుతాడు*** - ఈ దశలో బోధిసత్వుడు అన్ని ధర్మాలలోనికి చొచ్చుకుపోయి, అన్నింటినీ అధిగమించి, నియమిత కాలమంటూలేని వాడవుతాడు. అంబేద్కర్ ఆలోచన ఒక కాలానికి పరిమితమయినది కాదు. అన్ని కాలాలకు ఆమోదిత, ఆచరణ యోగ్యమైనది.

***10. పదవ దశలో బోధిసత్వుడు ధర్మమేఘుడవుతాడు*** - ఈ దశలో తనకు దివ్యదృష్టి ఏర్పడి బుద్ధుడవుతాడు. అంబేద్కర్ చివరి దశలో అహింస, కరుణ, ప్రేమ, ఆదరణ ముఖ్య భూమికలు గల భారత బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడమే గాక, గౌతమ బుద్ధుని తరువాత వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు. బోధి సత్వుడయ్యాడు. భారతదేశంలోని సకల జనులు ఆచరించదగిన వేదాన్ని అందించాడు.

*(డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ పూర్తి పేరు భీమరావు రామ్జీ అంబేద్కరు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో మండల్‌గడ్ తహసీలు పరిధిలో 'అంబవాడె' అనే చిన్న గ్రామంలో రమాబాయి రాంజీపుత్రుడు మాలోజీ సకపాల్‌లకు 1891 ఏప్రిల్ 14న జన్మించాడు. డా॥ అంబేద్కర్ 14 వ సంతానం).*

*సంకలనం : డా॥ బి. నాగేశ్వరరావు*

*మూలం : శ్యామ్ తగాడే, ఐ.ఎ.ఎస్.*



Sthanka_Aprilcolo.indd 29 31/03/11 1:26 PM

# గ్రామీణ క్రీడలకు ప్రా

**కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు క్రికెట్ క్రీడ పట్ల కనబరిచే వ్యామోహం మన దేశంలోని సాంప్రదాయిక క్రీడలైన కబడ్డీ, ఖో- ఖో వంటి వాటిని మాయం చేసిందా? ఈ ప్రశ్నకు సమాధానం 'ఇంచుమించుగా 'అవును' అనే చెప్పకోవాల్సి వస్తుంది.**



భారతదేశంలో ఒకప్పుడు హాకీ బాగా ఆడేవారు. ఈ క్రీడపై మన దేశానికి ఏకఛత్రాధిపత్యం ఉండేది. 1960ల దశకం వరకు క్రీడా ప్రియులను అలరించిన హాకీ ఇవ్వడు పెద్దగా రంజింప చేయలేకపోతున్నది.

ఇక ఫుట్‌బాల్ విషయానికొస్తే, ఈ ఆటను తప్పనిసరిగా చూడాలనుకునే వారు బెంగాల్, గోవా, కేరళ వంటి అతి కొద్ది ప్రదేశాల్లోనే కనిపిస్తున్నారు.

గోపీ చంద్, సైనా నెహ్వాల్, చేతన్ ఆనంద్, జ్వాల, సానియా మీర్జా, లియాండర్ పేస్, సోమదేవ్ వర్మన్ వంటి వ్యక్తుల వల్ల బ్యాడ్మింటన్, టెన్నిస్ నేటికీ సజీవంగా ఉన్నాయని చెప్పక తప్పదు.

ఇతర క్రీడల్లో అత్యున్నత శిఖరాలకు చేరిన అభినవ్ బింద్రా, విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి, మేరికామ్ వంటి వారిపట్ల క్రికెట్ తారలతో పోలిస్తే ఆకర్షణ తక్కువే. క్రికెట్‌లో జూనియర్లు అనదగిన విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్, శ్రీశాంత్‌లకున్న ఆకర్షణ, గ్లామర్ కూడా ఈ ఉద్ధండులనదగిన క్రీడాకారులకు లేదు. ఇక క్రికెట్ ఆటలో ఉద్ధండులైన సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్, మహేంద్రసింగ్ ధోని వంటి వారి పట్ల ఉండే ఆకర్షణకు మరెవరైనా సాటి రాగలరా?

హాకీ, ఫుట్‌బాల్, టెన్నిస్, బ్యాడ్మింటన్ చెస్‌ల పరిస్థితే ఇలా ఉంటే, ఇక కబడ్డీ, ఖో-ఖో, టెన్నికాయిట్ ,హేండ్‌బాల్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చెరీల గురించి చెప్పేదేముంది! సాంప్రదాయిక ఆటలైన కర్రా - బిళ్ల, తొక్కుడు బిళ్ల, కోతి కొమ్మచ్చి, కప్పగంతులు, బొమ్మా-బొరుసు, అష్టా - చమ్మా, వైకుంఠపాళి, అచ్చెన గండ్లు, గుడుగుడు గుంజెం, దాగుడు మూతలు, మొదలైనవన్నీ పాశ్చాత్య ప్రభావంలో తుడిచిపెట్టుకుని పోయాయి.

ఒకప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో పిల్లలు ఈ ఆటలను ఎంతో మక్కువతో ఆడుకునేవారు. ఈ ఆటలు చిన్నారుల మెదళ్లకు పదును పెట్టడమే కాక, శరీరాన్ని దృఢపరిచేవి. కంప్యూటర్ గేమ్స్, ఇడియట్ బాక్స్ (టెలివిజన్) చివరికి గ్రామాల్లోకి కూడా ప్రవేశించి, అక్కడి పిల్లలను నగరాల్లోని పిల్లల మాదిరిగా టీవి వ్యసనపరులుగా, కంప్యూటర్ గేమ్స్ బానిసలుగా మార్చివేశాయి.

క్రికెట్ మినహా, మిగిలిన క్రీడలు, సాంప్రదాయిక ఆటల పట్ల ఈ నిర్లక్ష్యధోరణే కాక, రాష్ట్రంలో అరకొరగా ఉన్న క్రీడా సదుపాయాలు కూడా పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. నూతన సహస్రాబ్ది తొలి దశాబ్దిలో రాష్ట్రంలో క్రీడలకు మంచి ఊపు వచ్చింది. 2002లో 32వ జాతీయ క్రీడల నిర్వహణ, 2003లో ఆఫ్రో - ఆసియా క్రీడల నిర్వహణ, 2007లో ప్రపంచ సైనిక క్రీడల నిర్వహణ వల్ల క్రీడా రంగంలో మౌలిక సదుపాయాలు పెరిగాయి. అనేక కొత్త స్టేడియంలు, ఇతర సౌకర్యాలు వచ్చాయి.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేయడానికి ఇటీవల చేపట్టిన చర్యలలో అత్యంత ప్రధానమైనది - 'పైక్కా' (PYKKA). కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో పంచాయత్ యువ క్రీడా ఖేల్ అభియాన్ (Panchayat Yuva Kreeda and Khel Abhiyan) ప్రారంభమైంది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మాజీమంత్రి శ్రీ మణిశంకర్



# ...ణం పోస్తున్న ‘పైక్కా’



అయ్యర్ మదిలోని ఊహకు కార్యరూపమే ఈ ‘పైక్కా’. మూడేళ్లుగా ఈ పథకం అమల్లో ఉంది. అంతరించిపోతున్న మన ఇతర క్రీడలకు, సాంప్రదాయిక క్రీడలకు ఇది ఆశాకిరణంగా ఉందని చెప్పాలి.

### ప్రతి గ్రామపంచాయితీలో ‘పైక్కా’

రానున్న 10 సంవత్సరాలలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక ప్రాథమిక స్థాయి క్రీడా సౌకర్యాన్ని నెలకొల్పటం ‘పైక్కా’ పథక ధ్యేయం. గ్రామాల్లోని యువత క్రీడలు, ఇతర వ్యాయామ సంబంధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఈ సౌకర్యం అవకాశం కల్పిస్తుంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAI), రాష్ట్రాల్లోని ఈ సంస్థ అనుబంధ సంస్థలు గ్రామాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి



ప్రోత్సాహమిచ్చి, వారిని మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రాతిపదికను ఈ క్రీడా సౌకర్యాలు కల్పించనున్నాయి.

రకరకాల స్థాయిల్లో అన్ని రకాల క్రీడా పోటీలను నిర్వహించి, ఫైనల్ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తారు. జాతీయ స్పోర్ట్స్ ఫెడరేషన్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాల సహకారంతో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు 75 - 25 నిష్పత్తిలో వ్యయాన్ని పంచుకుంటాయి.

### ‘పైక్కా’ పథకం కింద నిధుల వెల్లువ

ఈ పథకం కింద ప్రతి గ్రామ పంచాయితీకి రూ. లక్ష, ప్రతి బ్లాక్ పంచాయితీకి రూ. 5 లక్షల వంతున ‘ఒకసారి సీడ్ కేపిటల్’ పేరిట క్రీడా మైదానాల అభివృద్ధికి ఖర్చు చేస్తారు. ఆపరేషనల్ గ్రాంటు కింద అదనపు నిధులను కూడా సమకూరుస్తారు. బ్లాక్ స్థాయి పోటీల నిర్వహణకుగాను రూ. 50,000లను, జిల్లా స్థాయి పోటీలకు గాను రూ. 3 లక్షలను ప్రతి బ్లాక్ పంచాయితీకి అందజేస్తారు. ఈ పోటీలలో నగదు బహుమతులను కూడా అందజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మండల, గ్రామస్థాయిల్లో క్రీడా సౌకర్యాలు చాలీచాలకుండా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ‘పైక్కా’ పెద్ద వరంలా ఆవిర్భవించింది. రాష్ట్రంలోని అన్ని 1128 మండలాలలో, 21,887 గ్రామ పంచాయితీలలో ఈ పథకాన్ని అమలు చేస్తారు.

మొదటి సంవత్సరం, అంటే 2008 - 09లో ఈ పథకం కింద 113 మండలాలను, 2190 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు. అన్ని గ్రామీణ జిల్లాల్లో ఈ ఎంపిక జరిగింది. 75 శాతం వ్యయం భరించటంలో భాగంగా వన్‌టైమ్ గ్రాంటుగా రూ. 20.66 కోట్లు ఇవ్వటంతో పాటు, వార్షిక నిర్వహణా గ్రాంటుల కింద ప్రతి ఏడాది రూ. 5.50 కోట్లను కేంద్రప్రభుత్వం ఇస్తుంది. క్రీడా పరికరాలు, వస్తువులు, ఫస్ట్‌ఎయిడ్, స్పోర్ట్స్ మెడిసిన్ కిట్లు, క్రీడా కార్యాకలాపాల నిర్వహణ, క్రీడాశ్రీ (కోచ్‌లు) లకు గౌరవ వేతనం తదితర అవసరాలకు ఈ మొత్తాన్ని ఖర్చు చేస్తారు.

### 300 మంది ‘పైక్కా’ పరిశీలకులు

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వెలికితీసి, వారికి మరింత శిక్షణ ఇచ్చే కృషిలో భాగంగా వివిధ క్రీడా రంగాలకు చెందిన 300 మంది నిపుణులను ‘పరిశీలకులు’గా నియమించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 50 మంది కూడా వీరిలో ఉన్నారు.

‘ద్రోణచార్య’ శ్రీ ఎ.వి. రమణరావు (వాలీబాల్ కోచ్), క్రికెటర్ మిథాలి రాజ్, వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరి, అథ్లెట్స్ షైనీ విల్సన్, అశ్విని నాచప్ప, ఇందుపురి మొదలైన ఉద్దండులంతా ఈ





'పరిశీలకుల'లో ఉన్నారు.

పలు అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన వీరు ప్రతిభావంతులను గుర్తించటంలోను, ఎంపిక చేయటంలోను, వారిని తీర్చిదిద్దటంలోనూ, 'పైక్కా' పథకం అమలులోను తమకు అప్పగించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారని ఆశించవచ్చు. వీరిలో ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన మూడు లేదా నాలుగు జిల్లాల్లో పర్యటించి, స్థానిక కోచ్‌ల సహకారంతో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ చర్యలను సూచిస్తారు.

### 'పైక్కా' విజయవంతం

దేశ వ్యాప్తంగాను, ఆంధ్రప్రదేశ్‌లోనూ జరిగిన పలు క్రీడా ఈవెంట్లను గమనించినట్లయితే, 'పైక్కా' పథకం బాగానే అమలు జరుగుతున్నదని భావించవచ్చు. ఉదాహరణకు, కోడి రామమూర్తి, కరణం మల్లీశ్వరి వంటి ప్రముఖుల సొంత జిల్లా అయిన శ్రీకాకుళం ఇటీవలే 'పైక్కా' జాతీయ గ్రామీణ క్రీడల పోటీలను నిర్వహించింది.. దేశం నలుమూలలకు చెందిన దాదాపు 3000 క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

ఈ పోటీలు బాగా విజయవంతమయ్యాయి. మల్ఖాంబ్, ఎద్దుల బండి పరుగు పందాలు, కుస్తీ పోటీలు వంటి అనేక క్రీడలను ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేశారు.

జనవరి నెలలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్ విజయవాడలో గ్రామీణ క్రీడలను నిర్వహించగా, అవి కూడా విజయవంతమయ్యాయి. చెడుగుడు (కబడ్డీ), కర్రా - బిళ్లా (గిల్లీ దండా), బిళ్లంగోడు, వప్పులకుప్ప వంటి పూర్తి స్థాయి గ్రామీణ క్రీడలకు ఈ పోటీలు వేదికగా నిలిచాయి. ప్రేక్షకులను క్రికెట్ ఎంతగా కట్టిపడేస్తుందో, ఈ క్రీడలు కూడా అదే విధంగా ప్రేక్షకులను సమ్మోహితులను చేశాయి. 'పైక్కా' పథకం కింద రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇటువంటి క్రీడలు జరిగాయి.

### మూడవ స్థానంలో రాష్ట్రం

పంజాబ్‌లో ఇటీవల జరిగిన రెండవ జాతీయ గ్రామీణ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడవ స్థానంలో నిలిచింది. పంజాబ్ మొదటి స్థానంలో, హర్యానా రెండవ స్థానంలో నిలిచాయి.

ఇదేవిధంగా చెక్కుచెదరని అంకిత భావం, పట్టుదల









కొన్నాళ్ల పాటు కనబరిస్తే మన సాంప్రదాయిక క్రీడలకు వాటి గత వైభవం, ప్రజాదరణ మళ్లీ చేకూరుతాయని ఆశించవచ్చు.

### 1980 నాటి గుంటూరు గ్రామీణ పోటీలు

1980లో గుంటూరులో జరిగిన అఖిల భారత గ్రామీణ పోటీల గురించి మాట్లాడు కోకుండా ఉండలేము. ఆనాటి టోర్నమెంట్ గురించి ఈ వ్యాసరచయిత వార్తా కథనాలు రాయటం జరిగింది. పోటీల జ్ఞాపకాలు ఇంకా తాజాగా, సజీవంగా నిన్న మొన్న జరిగినట్లుగానే ఉన్నాయి.

పోటీలు జరిగినన్నాళ్లూ బ్రహ్మానందరెడ్డి స్టేడియానికి మొత్తం పట్టణ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు క్యూ కట్టారు. సాధారణంగా క్రీడా ఈవెంట్లలో కనపడేటటువంటి క్రీడాభిమానులు కాదు వీళ్లు. సాదా సీదా పల్లె జనం. అన్ని వయసులకు చెందిన పురుషులు, స్త్రీలు.

### 300 మందికి పైగా గుర్తింపు<br>క్రీడా మైదానాల్లోకి 2 కోట్ల మంది

దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి 300 మందికి పైగా అత్యద్భుతమైన క్రీడా ప్రతిభ కలిగిన గ్రామీణ యువతీ యువకులను గుర్తించినట్లు 'పైక్కా' అధికారుల ద్వారా తెలుసుకోవటం ఎంతో ఆనందదాయకం. దాదాపు 2 కోట్ల మంది బాలురు, బాలికలు 'పైక్కా' ఫలితంగా క్రీడా మైదానాల్లోకి అడుగుపెట్టారు. మన దేశ క్రీడలకు మంచి భవిష్యత్తు ఉందని ఈ వివరాలు వెల్లడిస్తున్నాయి.

### 34వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్

ఇటీవల జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన 34వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ సాధించిన గెలుపు గురించి ఒక్కమాట. మన రాష్ట్రం 5 బంగారు పతకాలను, 19 వెండి పతకాలను, 25 కాంస్య పతకాలను సాధించింది. గౌహతిలో జరిగిన 33వ జాతీయ క్రీడల్లో 17 బంగారు పతకాలను సాధించిన రాష్ట్రం ఈ సారి సంతృప్తికరమైన ఆట తీరు కనబరచలేక పోయింది.

అథ్లెట్ల బృందం మటుకు బాగా ఆడి, 5 బంగారు పతకాలతో సహా, 10 పతకాలను సాధించింది. 200 మీటర్ల పరుగు పందెంలో జి. మౌనిక బంగారు పతకాన్ని, 100 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకాన్ని 4×400 మీటర్ల రిలే ఈవెంట్‌లో మరో వెండి పతకాన్ని మౌనిక సాధించింది.

400 మీటర్ల హర్డిల్స్‌లో ఇ. రాజన్ కూడా ఒక బంగారు పతకం సాధించాడు. అనేక ఆశలు రేపిన అబ్దుల్ నజీబ్ ఖురేషి నిరుత్సాహపరిచాడు. ఇతను కేవలం ఒక వెండిపతకాన్ని, కాంస్య పతకాన్ని సాధించాడు.

బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్ టైటిల్‌ని గురుదత్త సాయి సాధించగా, బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్ టైటిల్‌ని సిక్కిరెడ్డి సాధించింది. ఉమెన్స్ డబుల్స్ టైటిల్‌ని సిక్కిరెడ్డి, జోత్స్న గెలుచుకున్నారు.

**- దాసు కేశవరావు**
**(అనువాదం : వై .సరోజ)**



# సుశిక్షిత యువకులు కావాలి

**గ్రామ వ్యవహారాల సక్రమ నిర్వహణకు సుచరితులు, సుశిక్షుతులు అయిన యువకులు నేడు అత్యవసరంగా కావాలి. స్థానిక సంస్థల ప్రయోజనం ప్రజాసేవలోనే రూఢి కాగలదు. స్వార్థత్యాగులగు, సేవాపరాయణులు ఈ సంస్థలలో ప్రవేశించిననాడే ప్రజలకు నిజమగు శ్రేయస్సు చేకూరుతుంది. వారి సేవఫలితంగానే పంచాయతీ రాజ్యం ప్రజారాజ్యమగునని మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఈ వ్యాసంలో పేర్కొన్నారు.**



**శ్రీ కల్లూరు చంద్రమౌళి గారు**

### భారతదేశం గ్రామాలమయం

అధిక సంఖ్యాకులగు ప్రజలు గ్రామాలలోనే నివసిస్తున్నారు. నిత్యజీవిత నిర్వహణకు కావలసిన ఆహార పదార్థాలన్నీ గ్రామాలందే పండిస్తున్నారు. కాబట్టి మనదేశం సకల సంపదల కొలువై, సుఖంగా, శాంతి జీవితాన్ని ఒడిదుడుకులకు లోనుగాక సమత్వాదరణ జీవితాన్ని గడపాలంటే గ్రామమే దానికి మూలంగా ఉండాలి. రాజ్యాంగ విధానానికి పునాది గ్రామమే. గ్రామపాలనా విధానాలు సుస్థిరం గావించి, సక్రమంగా నడపినవాడే దేశపాలన బలిష్టమై, సమష్టి శ్రేయస్సు చేకూర్చగలదు. భద్రతా రక్షణ నొసగకలదు. గ్రామజీవితం సరళ మార్గాన నడచిననాడే దేశపాలన చిరస్థాయిగా ఉంటుంది. బలిష్టమైన పునాదుల పైనే సుందర భవనాలు నిర్మించుకొని హాయిగా జీవింపగలం.

గ్రామాలు సంపదలకాలవాలమై వెలగుచు సుఖజీవితం చేకూర్చుకొన్నదే తడవుగా దేశం శాంతిమయమై, ఆనందాన్ని అందజేస్తుంది. లేనిచో అసంతృప్తి-అరాచకం చెలరేగి దేశాన్ని అల్లకల్లోలపరుస్తాయి.

ప్రాచీన భారతి తన గ్రామాల నీతినియమాలను కాలవాలమొనర్చి, సిరిసంపదలను గావించి సర్వవ్యవహారాలు గ్రామ పెద్దలచే నిర్వహించి సర్వతోముఖాభివృద్ధి చెందాయి. కాని పెక్కు కాలం పరపాలనకు లోనై, పర విధానాలను అలవరచుకోనారంభించింది. ప్రాచీన గ్రామజీవిత విధానంలో నియమాలు సన్నగిల్లి, క్రమశిక్షణ క్షీణించి గ్రామాలు పతనావస్థను పొందాయి. మన అదృష్టం వలన మహాత్ముడు దేశానికి అనువైన సంస్కృతిపై ఆధారపడి స్వరాజ్యాన్ని సాధించారు. ఆ స్వరాజ్య స్థాపనను గ్రామ పంచాయితీలను సుస్థిరమైన పునాదులపైనే ఏర్పాటు చేయగలమని ఆయన స్పష్టం చేశారు.

గ్రామపంచాయతీలు తమదైనందిన కార్య నిర్వహణను తామే స్వయంగా, స్వతంత్రంగా నిర్వహించుకోవాలి. స్వాతంత్ర్యం నియమబద్ధం, ఈ పంచాయతీలకు చక్కని కట్టుదిట్టాలుండాలి. పంచాయతీలు ప్రతి అల్పవిషయాలకు రాష్ట్రప్రభుత్వం వంకకు తమ దృష్టిని నిల్పే దుస్థితి ఉండకూడదు.. ప్రతి స్వల్పవిషయం రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించే కేంద్రీకరణ విధానం, ప్రజాపాలనకు ప్రధాన సమగ్ర స్వయం నిర్ణయత్వానికి ముప్పు తెస్తుంది. కొద్దిమంది పాలకులు ఎక్కడో ఒక చోటనుండి, సర్వ గ్రామాలకు సంబంధించిన సమస్యలన్నిటినీ పరిష్కరించటం అసంభవం.

ఈ విధానం వల్ల స్వల్పకార్యాలను కూడా సత్వరంగా అనుభవించు చున్నప్పుడు తగవులకు తావుండదు. ఐకమత్యం, సహకారం ప్రబలుతాయి.

### మద్రాసు పంచాయతీలు

మన మద్రాసు ప్రభుత్వం గావింపనున్న పంచాయతీ చట్టంలో స్వయం నిర్ణయ సూత్రం ప్రధానమైంది. కొన్ని గ్రామాలు కలిసి సమిష్టిగా తమకు తావే సౌకర్యాలు చేకూర్చుకోటానికి చక్కని అవకాశాలు ఉన్నాయి. ఈ విధానం చుట్టుపట్ల గ్రామాలలో పరస్పర సంఘీభావాన్ని చేకూరుస్తాయి. ప్రతి గ్రామం తమకు సంబంధించిన సర్వవిషయాలను పరిష్కరించుకోటానికి ఈ పంచాయతీ కేంద్రబిందువుగా ఉంటుంది. ప్రతి గ్రామ పంచాయితీ కుటీర పరిశ్రమలను నిర్వహించవచ్చు. ప్రోత్సహింపవచ్చు. అందువలన ప్రతి ఒక్కరూ ఏదో ఒక వృత్తిని నిర్వహించుకుంటూ, స్వతంత్ర జీవితం గడిపే సదవకాశం కలుగుతుంది.

ప్రజలకు కావలసిన వస్తువులు గ్రామాలలో ఉత్పత్తి అయి, అందరికీ అవి సులభంగా లభిస్తాయి. నవీన యుగాన ధనానికి ప్రాధాన్యత గలదు. నిర్మాణయుతమగు ప్రజల శ్రమయే ధనాన్ని చేకూరుస్తుంది. కుటీర పరిశ్రమలే సంపదను ఉత్పత్తిగావించి అభివృద్ధిని చేకూరుస్తాయి. ఈ కుటీర పరిశ్రమలే ప్రజలను నిరాడంబరులను గావించి వారిలో కళాశక్తిని వికసింపజేస్తాయి. అందువల్లే గాంధీ మహాత్ముడు నిర్మాణ కార్యక్రమాన్ని సదా నిర్వహిస్తుండాలని ప్రభోదం గావించారు.

పంచాయితీ బిల్లులోని సూత్రాలు ఫలవంతాలుగా ఉండాలంటే, ప్రజలే వాటిని ఆచరణకు తేవాలి. ఆచరణ స్వార్థరహితంగా ఉండాలి. అప్పుడే సుఖపడతారు. సహకారం వికసించి సంఘీభావాన్ని ఘనీభవింప జేస్తుంది. ప్రజలను ఏకమార్గాన నడిపే సంస్థగా ఆ పంచాయితీ పరిణమిస్తుంది. అప్పుడప్పుడు లోపాలకు అవి గురి గావచ్చు. ప్రమాదాలకు పాల్పడవచ్చు. వీటిని సరిదిద్ది చక్కబరచుకోవాలి.

చట్టమెంత చక్కగా ఉన్నా, అది జీవరహిత యంత్రం వంటిది. దానికి ప్రాణం దానిని నడిపే ప్రతినిధులే. వారి ప్రవర్తనను అనుసరించే దాని ఫలితం. గ్రామవ్యవహారాలు సక్రమంగా నిర్వహించటానికి సుచరితులైన యువకులు అత్యవసరం. స్థానిక సంస్థల ప్రయోజనం ప్రజాసేవలో ఉంటుంది. స్వార్థత్యాగులగు సేవాపరాయణులు ఈ సంస్థలలో ప్రవేశించిననాడే ప్రజలకు నిజమైన శ్రేయస్సు చేకూరుతుంది. ఇట్టి సేవయే ప్రతి పౌరుని పవిత్ర ధర్మం. దానిని తన సాటి గ్రామవాసులకు అందించిననాడే పంచాయతీ రాజ్యం ప్రజారాజ్యమవుతుంది.

సక్రమ నివాసాలపై నిర్వహించే పంచాయతీపాలన ప్రజలను పరిపాలనాదక్షులుగా చేస్తుంది. విశాల దృక్పథాన్ని, ఉచిత శిక్షణావిధానాన్ని ఇస్తుంది. ప్రజలను నిర్మల హృదయులుగా ఉంచుతుంది. తరచూ కలసిమెలసి తమ కోసం సర్వకార్యాలు సాధించుకొనే సదవకాశం కలుగుతుంది.



Sthanka_Aprilcolo.indd 20 31/03/11 1:26 PM

# పంచాయితీలకు తొలి చట్టబద్ధత కల్లూరి చంద్రమౌళి చలవే

"నగర జీవనం నాగరికత కాదు" నగరాలు అంటూ పరుగెత్తితే పాలే కాదు నీళ్ళు కూడా దొరకవు. గ్రామాలకు ఆర్థిక వనరులు పెంచాలి. న్యాయ పరిపాలనా బాధ్యతలు పెంచాలి. వాటి పని తీరు మెరుగుపర్చాలి. గ్రామాలను ప్రాథమికమైన పరిపాలక కేంద్రాలుగా తయారు చేయాలి. గ్రామాల వనరుల మీద గ్రామానికి అధికారాలు ఉండాలి. గ్రామాల్ని పంచాయతీలుగా విభజించి వాటి సమగ్ర అభ్యున్నతికి అవకాశం కల్పించాలి. భారత సంస్కృతికి, సత్ప్రవర్తనకూ గ్రామమే ప్రధాన కేంద్రం. మన దేశపు ఉత్తమ సంప్రదాయాలకు ఉదాత్త ఆశయాలకూ గ్రామమే ఉత్పత్తి స్థానం".

స్వేచ్ఛా భారత్‌లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో స్థానిక స్వపరిపాలన సహకార శాఖా మంత్రిగా పనిచేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కల్లూరి చంద్రమౌళి నోట జాలువారిన మాటలివి. 1924లో ఇంగ్లాండులో వ్యవసాయ శాస్త్రంలో పట్టభద్రుడై స్వదేశానికి తిరిగి వచ్చిన కల్లూరి చంద్రమౌళి బ్రిటీష్ పాలనలో భారతదేశ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను చూసి చలించిపోయి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యక్షంగా పోరాటానికి నడుం బిగించారు.

ఆంధ్రదేశంలో మహాత్మాగాంధీకి అత్యంత సన్నిహితులలో ఒకరైన కల్లూరి చంద్రమౌళి, మహాత్మాగాంధీ చూపిన బాటలో నడిచి ఆనాటి మేటి ఉద్యమాలైన సైమన్ గో బ్యాక్, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన, హరిజనోద్ధరణ, సహాయ నిరాకరణ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు నాయకత్వం వహించి పలుమార్లు జైలు జీవితం అనుభవించాడు.

1938-42 మధ్య కాలంలో గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షునిగా ఎన్నో ప్రజోపయోగమైన పనులు చేపట్టి జిల్లాలోని మారుమూల గ్రామాలలోని ప్రజలకు కూడా చేరువయ్యాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనేందుకు జిల్లా బోర్డు అధ్యక్ష పదవిని త్యజించాల్సి వచ్చినా లెక్క చేయక ఉద్యమానికి నాయకత్వం వహించి జైలు జీవితం గడిపిన త్యాగమూర్తి.

1933లో ఆయన వ్రాసిన నానా దేశ రాజ్యాంగాలు, రైతు రాజ్యాంగం పుస్తకాలు కల్లూరి చంద్రమౌళికి వివిధ దేశాల రాజ్యాంగాలపై ఉన్న పట్టుకి నిదర్శనాలుగా నిలుస్తాయి. అందువల్లనే ఆయనని భారత రాజ్యాంగ పరిషత్తుకి సభ్యునిగా ఎన్నుకొన్నారు. రాజ్యాంగ పరిషత్తు సమావేశాలలో పాల్గొని అమూల్యమైన సలహాలనందచేశాడు.

23 మార్చి 1947న మద్రాసు ప్రావిన్సులో స్థానిక స్వపరిపాలన, సహకార శాఖా మంత్రిగా పనిచేసిన కాలంలో ఆయిన సుమారు 20,000 సహకార సంఘాల ఏర్పాటుకు, వాటి అభివృద్ధికి కృషి చేశాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం రావటంతో మరల స్థానిక స్వపరిపాలన సహకార శాఖ మంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేశాడు.

అనునిత్యం ప్రజలతో మమేకమయ్యే మనస్తత్వంగల చంద్రమౌళి గతంలో జిల్లా బోర్డు అధ్యక్షునిగా పనిచేయటం వల్లనూ, స్వతహాగా స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయాలనే ఆకాంక్ష గలిగిన వ్యక్తి కావటం చేత ప్రాచీన గ్రామ పంచాయితీ వ్యవస్థను పునరుద్ధరించి గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదలను తీసుకొని రావాలని ఆకాంక్షించేవాడు. ఎప్పటినుండో తాను కంటున్న కలలను సాకారం చేసే ఉద్దేశ్యంతో స్థానిక స్వపరిపాలనా మంత్రిగా పనిచేస్తున్న చంద్రమౌళి చొరవ తీసుకొని స్వాతంత్ర్యానంతరం గ్రామ స్వరాజ్యానికి తొలి పునాదిగా సమగ్ర పంచాయితీ రాజ్ చట్టాన్ని 1950 సంవత్సరంలో గణతంత్ర భారతదేశంలోనే మొదటి సారిగా రూపొందించి మద్రాస్ రాష్ట్ర శాసన సభలో ఆమోదింపచేశారు.

ఆనాటి పంచాయితీ చట్టంలో ఇంటి పన్ను, వృత్తి పన్ను, మార్కెట్ పన్నులు వసూలు చేయటానికి గ్రామ పంచాయితీకి అధికారాలు కల్పించారు. గ్రామంలో జరిగే వ్యవసాయ పంటల క్రయ విక్రయాలపై పన్నులు (కొలగారం పన్ను) వసూలు చేసుకొనే హక్కును పంచాయితీలకు కల్పించారు. పంచాయితీ అధ్యక్షులకు చెక్ పవర్ ఇవ్వటం అన్నది మొట్టమొదటిసారిగా ఈ చట్టం ద్వారానే అమల్లోకి వచ్చింది. ఏ ప్రజా ప్రతినిధికి లేని అధికారం గ్రామ పంచాయితీ అధ్యక్షునికి కల్పించటంలో శ్రీ చంద్రమౌళి ముందు చూపు నేటికీ ఆదర్శనీయం.

గ్రామ పంచాయితీలకు పునరుజ్జీవనాన్ని ప్రసాదిస్తూ వాటిని స్వయం పాలనా సంస్థలుగా తీర్చిదిద్దటానికి అవసరమైన అన్ని అధికారాలను బదలాయిస్తూ చేయబడింది మద్రాస్ పంచాయితీ రాజ్ చట్టం (1950). భారతదేశం రిపబ్లిక్‌గా ప్రకటించుకున్న తరువాత రూపొందించిన తొలి చట్టం కూడా ఇదే. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులుగా పని చేసిన కల్లూరి చంద్రమౌళి, భద్రాచల క్షేత్రాన్ని పునరుద్ధరించటంలో చూపిన చొరవవల్లే నేడు భద్రాచల పుణ్యక్షేత్రం శ్రీరామచంద్రుడు భక్తులకు దివ్య సుందర రూపంతో దర్శనమిస్తున్నాడంటే అతిశయోక్తి గాదు.

రైతు రాజ్యాంగం, నానాదేశ రాజ్యాంగాలు, భారతీయ ప్రతిభ, రామాయణ సుధాలహరి, మతం-భౌతిక శాస్త్రం, ఆండాళ్ వైభవం, పురుషార్థాలు, యుగ సమీక్ష, వేద సుధాకరం, ఉజ్వల తరంగిణి, భాగవత సుధ, ఆర్ష సంస్కృతి సీతామహా సాధ్వి, వివేకానందస్వామి' వంటి 14 పుస్తకాలను కూడా ఆయన రచించారు.

ఫలాపేక్షరహితమైన సేవే నిజమైన సేవ. నిష్కామ కర్మ మాత్రమే నిజమైన తృప్తిని, ముక్తిని ప్రసాదిస్తుందని నమ్మే వ్యక్తి చంద్రమౌళి. స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం ఇచ్చే 5 ఎకరాల భూమిని తీసుకొనేందుకు నిరాకరించారు చంద్రమౌళి. తనకంటూ ఎటువంటి సంపదనూ కూడగట్టుకోకుండా తన కుటుంబ యావదాస్థిని ప్రజల కోసం ఖర్చు చేసిన దాన కర్ణుడు చంద్రమౌళి. స్వామి రామానంద తీర్థ భూదాన ఉద్యమ స్ఫూర్తితో 1950లో గుంటూరు జిల్లా పొన్నూరు సమీపాన కొండముది గ్రామంలో తనకు గల 5 ఎకరాల మాగాణి భూమిని దానం చేసిన ప్రగతిశీల నాయకుడు కల్లూరి చంద్రమౌళి. ఆఖరికి స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం ఇచ్చే స్వాతంత్ర్య సమన్ పింఛను సదుపాయం తీసుకోవటానికి కూడా నిరాకరించిన ఆదర్శమూర్తి. శాసన సభ్యునిగా పనిచేస్తున్న కాలంలో జీత భత్యాలు తీసుకోవటానికి నిరాకరించి 'గాంధీ' గారిలా ఒక ఆదర్శ కాంగ్రెస్ వాది అంటే చంద్రమౌళిలా ఉండాలి అని అనిపించుకొన్న ఘనత ఆయనకే దక్కుతుంది.

ఎంతో ఆదర్శవంతమైన, దార్శనికమైన జీవనం గడిపిన శ్రీ చంద్రమౌళి జనవరి 21, 1992 న దివంగతులయ్యారు. రిపబ్లిక్ భారత్‌లో పంచాయితీ రాజ్ సంస్థలకు తొలిసారిగా చట్టబద్ధత తీసుకొని రావటానికి కల్లూరి చంద్రమౌళి చేసిన కృషిని గూర్చి 1950 పంచాయితీరాజ్ చట్టం వచ్చాక 60 సంవత్సరాల సందర్భంగానూ, జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24 సందర్భంగా స్ఫురణకు తెచ్చుకోవటం ఎంతైనా అవసరం.

*- డా॥ శివశంకర ప్రసాద్*



Sthanka_Aprilcolo.indd 21 31/03/11 1:26 PM

పెక్కుకాలం పరపాలనకు లోనై పర విధానాలను అలవరచుకో నారంభించిందే తడవుగా ప్రాచీన గ్రామజీవిత విధానమందలి చక్కని నియమాలు సన్నగిల్లి- క్రమ శిక్షణ క్షీణించి గ్రామాలు పతనమయ్యాయి. మన అదృష్టం వలన మహాత్ముడు దేశానికి అనువైన సంస్కృతిపై ఆధారపడి స్వరాజ్యాన్ని సాధించారు. ఆ స్వరాజ్య స్థాపనను, గ్రామ పంచాయితీలను సుస్థిరమైన పునాదులపైనే నిర్మించవచ్చని వివరించారు. దానికి మన దేశ నాయకులందరూ ఏకీభవించారు.

గ్రామపంచాయతీలు తమ దైనందిన కార్య నిర్వహణను తామే స్వయంగా, స్వతంత్రంగా నిర్వహించుకోవాలి. స్వాతంత్ర్యం నియమబద్ధం. ఈ పంచాయతీలకు చక్కని కట్టుదిట్టాలుండాలి. పంచాయతీలు ప్రతి అల్ప విషయాలకు రాష్ట్రప్రభుత్వం పైనే తమ దృష్టిని నిల్పే దుస్థితి ఉండకూడదు.

ప్రతి స్వల్పవిషయం రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించే 'కేంద్రీకరణ విధానం', 'ప్రజాపాలనకు ప్రధాన సూత్రమైన స్వయం నిర్ణయత్వానికి' ముప్పు తెస్తుంది. కొద్దిమంది పాలకులు ఎక్కడో ఒక చోట నుండి, సర్వ గ్రామాలను పర్యవేక్షించి సమస్యలన్నిటినీ పరిష్కరించటం అసంభవం.

ఈ విధానం వల్ల స్వల్పకార్యాలను కూడా వెంటనే పరిష్కరించలేము. కాలానికి తోడు ఎక్కువ వ్యయ ప్రయాసలకు గురికావలసి ఉంటుంది. గ్రామాలు తమ స్వశక్తిపై ఆధారపడకుండా, పరులపైనే ఆధారపడే దుస్థితికి లోనవుతాయి. తమ వ్యవహారాలను తామే నిర్వహించుకునే ఉత్సాహం సన్నగిల్లుతుంది. కానీ వికేంద్రీకరణ అత్యవసరం. దేశ నిర్మాణానికి ప్రతి గ్రామం ఒక్కో మెట్టుగా ఉంటే ప్రజలే తమ ప్రతినిధులను ఎన్నుకొని వారితో తమ గ్రామ వ్యవహారాలు చక్కదిద్దుకొనే సదవకాశం కలిగి వుండాలి. అపుడే నిజమైన ప్రజాపాలన అమలులోకి వస్తుంది. ఈ విధానం ప్రజలను నిర్మాణవంతులుగా చేస్తుంది. వారిలో అన్యోన్యతను ప్రబలం చేస్తుంది. సహకారాన్ని నెలకొల్పుతుంది. పరస్పర తోడ్పాటు సమష్టి కృషికి దోహదం చేస్తుంది. అపుడే గ్రామాలు చైతన్య పూరితాలై వికాస జీవితాన్ని విస్తరింప జేసుకొనగలవు.

"గ్రామ ప్రజలు విద్యావిహీనులు, సదా కలహాలతో కాలం గడుపుతున్నారు. అట్టివారు అధికార నిర్వహణ కనర్హులు" అని కొందరు అనుమానిస్తున్నారు. కానీ ఇది సమంజసం కాదు. చదవటం, రాయటం నేర్వటం విద్య కాదు. ఇట్టి చదువు కంటే సద్గుణం అవసరం. సుచరితులకు సదవకాశం ఇస్తే సేవా తత్పరులై యోగ్యతతో అభివృద్ధి సాధిస్తారు.

ప్రజలు తమకు విశ్వాస పాత్రులయినవారినే పంచాయితీలకు సభ్యులుగా ఎన్నుకుంటారు. ఒకవేళ స్వార్థపరులను ఎన్నుకుంటే దాని ప్రతిఫలం వారిని ఎన్నుకొన్నవారే అనుభవిస్తారు. అందువలన, తమ అనుభవాన్ని, తమ తప్పును గ్రహించి సరిదిద్దుకొనే సదవకాశం కలిగి ఉంటారు. ఇదియే నిజమైన స్వపరిపాలన.

ప్రజల ఉత్సాహం నిర్మాణవంతమైన మార్గం పట్టించిన గ్రామాలలో కలహాలకు తావుండదు. కలసికట్టుగా పనిచేసే స్వభావాన్ని అలవరచుకుంటారు. అందువలన ప్రజల నిత్య జీవితానికి, ఆరోగ్యానికి, సౌకర్యాలు కల్పించుకోగలరు. గ్రామాలలో దారిద్ర్యం నశిస్తుంది. ప్రజలు సుఖజీవనం గడుపుతారు. సహకారం వికసించి సంఘీభావాన్ని ఘనీభవింప చేస్తుంది. ప్రజలను ఏకమార్గాన నడిపే సంస్థగా ఈ పంచాయితీ పరిణమిస్తుంది. అప్పుడప్పుడు లోపాలకు అవి గురికావచ్చు. ప్రమాదాలకు పాల్పడవచ్చు. వీటిని సరిదిద్ది, చక్కబరచుకోవాలి.




చట్టం ఎంత చక్కగా ఉన్నా, అది జీవరహిత యంత్రం లాంటిది. దానికి ప్రాణం దానిని నడిపే ప్రతినిధులే. వారి ప్రవర్తనను అనుసరించే దాని ఫలితాలు నిర్ణయిస్తారు. కాబట్టి ప్రస్తుతం గ్రామవ్యవహారాలు సక్రమంగా నిర్వహించటానికి సుచరితులైన యువకులు అత్యవసరం. స్థానిక సంస్థల ప్రయోజనం ప్రజాసేవలోనే ఉంది. స్వార్థత్యాగులైన సేవాపరాయణులు ఈ సంస్థలలో ప్రవేశించిననాడే ప్రజలకు నిజమైన శ్రేయస్సు చేకూరుతుంది. ఇట్టి సేవే ప్రతి పౌరుని పవిత్ర ధర్మం. ఆ సేవను తన సాటి గ్రామ వాసులకు అందించిననాడే పంచాయతీ రాజ్యం ప్రజారాజ్యమవుతుంది.

సక్రమ విధానాలపై నిర్వహించే పంచాయతీ పాలనే ప్రజలను పరిపాలనాదక్షులుగా ఉంచుతుంది. విశాలదృక్పథంతో ఉచిత శిక్షణావిధానాన్ని చేకూరుస్తుంది. ప్రజలను నిర్మల హృదయులుగా ఉంచుతుంది. తరచూ కలసిమెలసి తమకు తామే సర్వకార్యాలు సాధించుకొనే సదవకాశం కలుగుతుంది. మన కలయికలే మన భిన్నభావాలను సహించి, సమీకరణ భావానికి అనువైన వాతావరణం ఆవిష్కరింపజేస్తుంది. ప్రజల శ్రమ శక్తి నిర్మాణవంతమై కార్యదక్షులుగా చేస్తుంది.

పంచాయతీలకు వివిధ బాధ్యతలు ఇవ్వటం జరిగింది. అప్పుడప్పుడు తమకు వచ్చే తగవులను పరిష్కరించుకొనే న్యాయ నిర్ణయాధికారాలు కూడా ఇచ్చారు. సర్వ వ్యవహారాలను సక్రమంగా నిర్వహించే సదవకాశాలను నొసగు పెక్కు విషయాలు ఈ పంచాయతీ బిల్లులో ఉన్నాయి. వీటిని ప్రజలు తమ జీవిత వికాసానికి సద్వినియోగం చేసుకోవాలి.

మన ప్రభుత్వం ఈ శాసనాన్ని రూపొందించి సంకల్పానికి దోహద పడింది. గ్రామాలను స్వశక్తిపై ఆధారపడే స్వయంపోషక స్థితికి తేవాలి. ఇదే సమిష్ఠి కల్యాణాన్ని చేకూర్చే వ్యక్తి స్వాతంత్ర్యం. ఇట్టి స్వాతంత్ర్య వాతావరణంలో ప్రతివ్యక్తీ తన ఇరుగుపొరుగు వారికి సాయపడతారు. స్త్రీగాని, పురుషుడు గాని తన నిత్య జీవితావసరాలను స్వీయ కృషిపై చేకూర్చుకోగలిగినప్పుడే ఉన్నత పథాన్ని చేరుకోగలరు. తమ పరిశ్రమ ఫలితాలను పరులు కూడా అనుభవింపజాలని సమయంలో తాము కూడా అనుభవించరాదనే పరోపకార చింతన ప్రబలినాడే ప్రజా కల్యాణం, ప్రపంచ శాంతి చేకూరుతాయి.

*(ఆంధ్రప్రతిక, 1951, మార్చి 3న ప్రచురితం)*



Sthanka_Aprilcolo.indd 22 31/03/11 1:26 PM

# శ్రీకరం ... శుభకరం ...
# ఉగాది పర్వదినం



**దేనికైనా ఒక ఆది ఉండాలి. కాదు ఉంటుంది. సృష్టికీ ఒక ఆది ఉంటుంది. అదే లోకానికి ప్రారంభదినం. దానినే ఉగాది అనీ, సంవత్సరాది అనీ మనం వ్యవహరిస్తున్నాం. ఈ ఉగాది చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వస్తుంది.**

*చైత్రే మాసే జగద్ బ్రహ్మ ససర్జ ప్రథమ అహని*
*శుక్ల పక్షే సమగ్రం తు తథా సూర్యోదయే సతి*

ఈ పాడ్యమి తిథి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడు. అందువల్ల దీన్ని యుగాదిగా వ్యవహరిస్తారు. అనాదిగా వస్తున్న ఉగాది నవతకు నాంది. మానవతకు పునాది.

భగవానుడు కాలస్వరూపుడు. గ్రహ-నక్షత్ర-ఋతు-మాస-సంవత్సరాలనే 5 విభాగాలుగా కాలగణనాన్ని చేసి లోకవ్యాప్తి గావించాడు. అందుకే ఆయనకు యుగాది కృద్యుగావర్తుడనే నామప్రసిద్ధి సార్థకం అయ్యింది.

ఉగ అంటే నక్షత్ర గమనం. ఆది అంటే మొదలు. ఈ నక్షత్ర గమనం మొదలయ్యే రోజునే ఉగాది అంటారు. మనకున్న 12 నెలల్లో చైత్రం మొదటిది. ఉగాది వసంత ఋతువుతో మొదలవుతుంది.

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలవారు ఏదో ఒక రోజున సంవత్సరాదిని జరుపుకొంటారు. అందరూ జరుపుకొనేది ఇంచుమించు ఒకే సందర్భంలోనే. అది వసంతకాలంలోనే. అంతకు ముందున్న శిశిర ఋతువులలో మోడువారిన చెట్లన్నీ చిగురిస్తాయి. ప్రకృతి అందంగా ఉంటుంది. కోయిలలు మధురంగా కూస్తాయి. ఇదే ప్రకృతి అత్యంత రమణీయంగా ఉండే కాలం. వాతావరణం మారే కాలం. ఈ కాలంలో ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవలసిన అవసరం కూడా ఉందని నిరూపించి, దానిని నివారించే పండుగే ఉగాది.

## వేపపువ్వు పచ్చడి

ఇక ఉగాది అనగానే వేపపువ్వు పచ్చడి గుర్తుకువస్తుంది. మన ఆయుర్వేద శాస్త్రం ప్రకారం సంవత్సరం మొదలు కావడానికి ముందుగా పది రోజులు ముందు నుంచి ప్రకృతిలో వచ్చే మార్పులకి అనుగుణంగా శరీరానికి కావలసిన ప్రక్రియల్ని చేసుకోవాలి. ప్రతిదినం నువ్వులనూనె వంటికి పట్టించాలి. తలస్నానం చెయ్యాలి. వేపపూత, పచ్చి మామిడి ముక్కలు, కొత్త చింతపండు తినాలి. చెరకు రసం తాగాలి. ఇలా చేస్తే శరీరంలో ఉన్న దోషాలన్నీ పోతాయి.



అయితే ఈ విధానం మార్పు చెంది తరువాత ఉగాది పచ్చడిగా అవతరించింది. వేపపువ్వు పచ్చడిలో అన్ని రుచులు ఉండటానికి కారణం ఇదే. ఇందులో చింతపండు పులుసు, వేపపూత లాంఛనంగా వేస్తారు. అయితే వీటన్నింటినీ పదిరోజులు తినాలని చెప్పారు. అయితే కేవలం మొక్కుబడిగా ఒక్క ఉగాది రోజునే తినడం అలవాటుగా మారింది. ఉగాది పచ్చడిలో వివిధ రుచులు మంచి చెడులకు సంకేతమని చెప్తారు.

రాబోయే కొత్త సంవత్సరంలో కలగబోయే సుఖదుఃఖాలకు, తీపిగుర్తులకు, చేదు అనుభవాలకు ప్రతీక ఉగాది పచ్చడి. ఈ పచ్చడిలో ఔషధగుణాలు కూడా ఉన్నాయి. ప్రతి వస్తువు ఆరోగ్యాన్ని సమకూర్చి పెట్టేదే కావడం గమనార్హం. వేపపువ్వు రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మామిడి కడుపులో మంటలను, వడదెబ్బను నివారిస్తుంది.

## ఉగాది సంప్రదాయం - విశిష్టత

ఉగాది రోజున ఉదయం మంగళస్నానం చేసి కొత్త దుస్తులు ధరించాలి. ఈ రోజున కొన్ని పనులను విధిగా నిర్వర్తించాలి. భగవంతుడికి ఉపచారాలను సమర్పించడం, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలపడం సంప్రదాయం. సాయంకాలం పంచాంగ శ్రవణం చేయాలి. రాబోయే సంవత్సరంలో జరగబోయే మంచి చెడుల్ని ముందుగానే తెలుసుకోవడం పంచాంగ శ్రవణం ప్రత్యేకత. ఇది భారతీయ విజ్ఞానం ముందు జాగ్రత్తగా అందించే ఒక ప్రణాళికాయుతమైన జీవన విధానానికి సంకేతం. ఇది లోకానికే ఆదర్శం.

ఒక విధమైన భవిష్యత్ ప్రణాళికలు మన దేశ ప్రజల సంస్కృతిలో భాగం. అదే భారతీయ సంస్కృతీ సంప్రదాయాల విశిష్టత. తెలుగువారి ఉగాది పండుగలో ఉన్న పరమార్థం ఇదే. పంచాంగ శ్రవణంలో కొత్త సంవత్సరంలో దేశ, రాష్ట్ర పరిస్థితులను పండితులు తెలియజేస్తారు. మనది ప్రధానంగా వ్యవసాయిక దేశం. రైతులకు వర్షాల గురించి, పంటల గురించి, పశు



Sthanka_Aprilcolo.indd 24 31/03/11 1:26 PM

# వసంతం చేజారనివ్వకు



లేత కొబ్బరాకు కొస నుంచి జారే
జీవన బిందువుల్ని
ఏ మలుపులోనో కిందపడనీక
పట్టుకోవాలనే ఆరాటంలో
రంగుల్ని నలుపు చేసుకోవడం ఎందుకు?
ఎంత దట్టంగా అలుముకున్నా
చీకటి చీకటే.
భయం గుప్పిటలో ముడుచుక్కూర్చోవటం మొదలు పెడితే
చీకటి ఒక ప్రపంచం.
గుప్పెట విప్పి సగర్వంగా అరచేతిని అడ్డు పెడితే
చీకటి అరచేతిలో ఒకే ఒక చిన్న రేఖ మాత్రమే.
కొత్త రంగుల్ని పులుముకోవటం జీవనావసరమే అయినా
ఆ రంగుల వెనక స్వచ్ఛమయిన
తెలుపు కొట్టవచ్చినట్లు కన్పించాలి.
వెనుక తెల్లదనం లేని రంగులు ఎన్ని పులుముకొన్నా
అదంతా కృత్రిమత్వమే
ఎన్ని పర్వత శిఖరాలపై నీ కాళ్ళు జయకేతనాల్ని ఎగురవేసినా
మరిన్ని అకాశాలు అరచేతిలో వాలినా
సముద్రం చిన్నదైపోయి నీ కంటి పాపలో ఒదిగిపోయినా
మనసు వికసించటం నేర్చుకోకపోతే వ్యర్థం
అంతరాంతరాల్లో మనిషిని మనిషిగా చూడగలిగే స్థితి
స్వార్థాన్ని ఎండుటాకుల్లా రాల్చుకొనే పరిణామం
త్యాగం పుచ్చపువ్వులా విచ్చుకొనే
వసంతం చేజారనివ్వకు
అస్తిత్వ మూలాల్ని పెకళించే సందర్భాలనుంచి
ఆవేదనల పర్వాలను విస్ఫారితం చేసే సన్నివేశాల నుంచి



భద్రంగా..
శుభ్రంగా..
స్వచ్ఛంగా..
వసంతాన్ని గుండెల్లో పొదువుకో...!

*- డా. యస్.ఏ.టి. రాజ్యలక్ష్మి*

పక్ష్యాదుల యోగక్షేమాల గురించి తెలియజేస్తారు. మనకున్న అన్ని పండగలు దేవతలకు సంబంధించినవే ఉంటాయి. ఈ ఒక్క ఉగాది మాత్రం మానవుడికి సంబంధించిన పండుగ. పైగా మానవుడికి ఆయు రారోగ్య ఐశ్వర్యాలివ్వాలని కల్పించిన పండుగ.



ఉగాది రోజున వేపపువ్వు పచ్చడి తిన్నవారికి ఆరోగ్యం లభిస్తుందని, పంచాంగ శ్రవణం చేసిన వాళ్ళకి సూర్యుడు శౌర్యాన్ని, చంద్రుడు ఇంద్రుడితో సమానమయిన వైభవాన్ని, కుజుడు శుభాల్ని కలుగజేస్తారని మనవారి నమ్మకం.

ఈ రోజు కవిసమ్మేళనాల ద్వారా దేశ ప్రగతిని కవులు కీర్తిస్తారు. సమస్యల నివారణకు తగిన సూచనలను చేస్తారు. వాటిని పాటించడం ద్వారా దేశ అభివృద్ధి ఇనుమడిస్తుంది.

ఇంతటి ప్రాధాన్యం ఉన్నందు వల్లనే అందరూ ఈ పండుగను జరుపుకొంటారు. నూతనసంవత్సర ఆరంభాన్ని బెంగాలీలు పోయిల బైశాఖగా వ్యవహరిస్తారు. ఇది ఏప్రిల్ 13 లేదా 14 తేదీలలో వస్తుంది.



తమిళులు ఏప్రిల్ 14న ఉగాదిని (పుత్తాండ్) జరుపుకుంటారు. దీనిని తమిళ వరుడ పిరప్పు అంటారు.

పంజాబీలు ఏప్రిల్ 13 ని బైశాఖి... అస్సామీలు బిహు.. మహారాష్ట్రులు గుడిపడ్వా... మళయాళీలు విషుకైతనీమ్ అనే పేర్లతో ఉగాది పండుగను జరుపుకొంటారు.

ఉగాది రోజున జీవితం ఏ విధంగా ఉంటే ఆ సంవత్సరం మొత్తం ఆ విధంగా ఉంటుందని మనవారి నమ్మకం. కాబట్టి మనమంతా మనం చేసే పనులన్నీ చక్కని ఫలితాలను చూడాలని కోరుకుంటూ సదాశయాలతో ఉగాది పండుగనాడు కొత్త కార్యాలకు శ్రీకారం చుట్టాలి. ఆనందోత్సాహాలతో మెలగాలి. శ్రీకరమూ, శుభకరమూ అయిన ఉగాది మనకు సర్వదా సౌభాగ్యాలను ప్రసాదిస్తుంది.

*- డాక్టర్ అద్దంకి శ్రీనివాస్*



Sthanka_Aprilcolo.indd 25 31/03/11 1:26 PM

# గ్రామసభ సమర్ధవంతంగా, పారదర్శకంగా పనిచేయడానికి మార్గదర్శకాలు

**పల్లెలో పారదర్శకమైన రీతిలో ప్రణాళికాబద్ధంగా ఆర్థిక, సామాజికాభివృద్ధి సాధించడంలో గ్రామసభను కీలకమైన వేదికగా పని చేయించడానికిగాను పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ నిర్దిష్ట మార్గదర్శకాలను జారీ చేసింది. 2009-10ని 'గ్రామసభ' సంవత్సరంగా పరిగణించినందున, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (NREGS) సమర్ధవంతంగా అమలు చేయడం, సామాజిక లెక్కల తనిఖీ (ఆడిట్)కి సంబంధించి ఈ మార్గదర్శకాలను జారీ చేయడమైంది.**

ఈ మార్గదర్శకాల ప్రకారం ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజలు నేరుగా భాగస్వాములై వివిధ కార్యక్రమాలలో పాల్గొనేలా చూడటం, పారదర్శకంగా, జవాబుదారీగా, స్వయంపాలన సాధించడంలో 'గ్రామసభ' కీలకమైన ప్రజావేదికగా రూపొందేలా చూడటమే ఉద్దేశ్యం.

గ్రామపంచాయితీ చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించి, ఆమోదించడంలో ప్రజలను క్రియాశీల భాగస్వాములుగా చేయడమే లక్ష్యం. పేదలు, మహిళలు, అణగారిన వర్గాల వారు పంచాయితీ చర్చల్లో పాల్గొని, వివిధ ప్రతిపాదనలను ఆమోదించడం లేదా తిరస్కరించే సమానహక్కు కలిగి ఉంటారు. గ్రామపంచాయితీ పనితీరును కూడా వారు సమీక్షించవచ్చు.

అందువల్ల పంచాయతీలు, స్వయంపాలనా సంస్థలుగా తమ విధులను నిర్వహించడానికి అనువైన అధికారాలను, హక్కులను కల్పించడానికి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగం 11వ షెడ్యూలు 243జి అధికరణం గ్రామపంచాయితీలకు అలాంటి అధికారాలు కల్పిస్తున్నది.

రాజ్యాంగం 11వ అధికరణంలో ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం ఉద్దేశించిన ప్రణాళికలు, పథకాలు రూపొందించడం, వాటిని అమలు చేయడానికి గ్రామపంచాయతీలకు ప్రత్యేకించిన 29 అంశాలకు సంబంధించిన అధికారాలూ బాధ్యతల అప్పగింతకు వీలు కల్పిస్తున్నాయి.

ఈ విషయమై రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు పంపిన మార్గదర్శకాల ప్రకారం సామాజిక లెక్కల తనిఖీకి సంబంధించి గ్రామసభ అత్యంత క్రియాశీల, శక్తివంతమైన వేదికగా వుండేలా చూడాలి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు పంచాయతీల పనితీరులో, జవాబుదారీతనాన్ని గౌరవించేలా ఈ మార్గదర్శకాలు ఉపకరిస్తాయి. వివిధ కార్యక్రమాల అమలుతీరుపై, లోపాలపై, అసమర్థత లేదా లోటుపాట్లపై గ్రామసభ గట్టి నిఘా వుంచితే లోటుపాట్లు లేకుండా అమలు చేయవచ్చు.

గ్రామసభకు సంబంధించిన సామాజిక లెక్కల తనిఖీ ఫోరం మూడు అంశాలను పరిశీలిస్తుంది.

1. ప్రచారం, తయారీ
2. సంస్థాగత, ఫోరం పనితీరుకు సంబంధించిన విధివిధానాలు
3. గ్రామీణ ఉపాధిహామీ చట్టం కింద తప్పనిసరిగా సామాజిక లెక్కలు, తనిఖీ అజెండా, గ్రామసభ, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సరిగా విధులకు హాజరవుతున్నారా లేదా, పాఠశాలలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్‌దుకాణాలు, ఇతర స్థానిక సంస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలిస్తుంది. పంచాయితీ స్థాయీ కమిటీ నివేదికల గురించి గ్రామసభ చర్చించవచ్చు. సాధారణంగా పొందలేని సమాచారాన్ని, సమాచారహక్కు చట్టం కింద ఓటర్లు పొందేలా చూడటంలో గ్రామసభ క్రియాశీల వేదికగా వ్యవహరిస్తుంది. అలాంటి విషయాలపై ప్రజలకు అవగాహన, కలిగిస్తుంది.

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం గ్రామసభ బాధ్యతలు ఇవే. అభివృద్ధి ప్రణాళిక గురించి, చేపట్టదగిన పనుల గురించి గ్రామపంచాయితీకి సిఫార్సు చేస్తుంది. పనుల అమలును పర్యవేక్షిస్తుంది. గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి నిరంతరం సామాజిక లెక్కల తనిఖీ చేస్తుంది. గ్రామసభకు తగిన అధికారాలు కల్పించి, క్రియాశీల వేదికగా పనిచేయడంపై జారీచేసిన మార్గదర్శకాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కూడా వర్తిస్తాయి.

గ్రామసభలు తగువిధంగా పనిచేసేలా చూడటం పంచాయితీలు ప్రభుత్వాధికారుల ఖచ్చితమైన విధి. వీరు ఎప్పటికప్పుడు గ్రామసభల నిర్వహణను, పరిశీలించి ప్రోత్సహించాలి. స్థానిక స్వపరిపాలనలో నాలుగో అంచెగా గ్రామసభ క్రియాశీలంగా పనిచేసేలా చూడాలి.

అనువాదం: **వై.సరోజ**

# పురుషులందు పుణ్యపురుషులు వేరయా...




**పురుషులందు పుణ్యపురుషులు వేరయా! అన్నాడు వేమన. మన సమాజాన్ని ఏ ప్రమాణానికా ప్రమాణంగా ఎన్నో విధాలుగా విభాగం చేయవచ్చు. స్థూల విభాగంలో వ్యక్తులకు మంచి, చెడు అనే రెండు వర్గాలుగా విభాగం చేయవచ్చు. ప్రలోభాలు, ఆశలు, ఆర్థిక సంబంధాలు రాజ్యమేలుతున్న సమాజంలో ఎవరు మంచివారో ఎవరు చెడ్డవారో ఎలా తెలుస్తుంది. చూడడానికి అందరూ ఒకేలా ఉంటారు. ఒకేలా మాట్లాడతారు. ఒకేలా ప్రవరిస్తారు. మరి వీరినెలా గుర్తించడం?! అంటే దీనికి నారాయణ పండితునీ మిత్రలాభం చక్కని సూచనలు చేస్తోంది.**

దీనినీ పైపై ఆధారాలతో నిర్ణయిం చేయకూడదు. ఏ నిర్ణయమూ శాశ్వతం కాదు. నేడు 'ఔను' అనిపించినది రేపు 'కాదు' అనిపిస్తుంది. అలాగే మంచి, చెడు ఇవన్నీ దేశ, కాల, ప్రాంతాలు ప్రాతిపదికలుగా మారుతూ ఉంటాయి. ఒకే రూపం ఉన్న వంద వస్తువులను ఒకేచోట చేర్చినా మన వస్తువుని మనం వెంటనే గుర్తుపడతాం. దీనికి కారణం ఆ వస్తువుతో మనకు ఉండే ఆత్మీయత. అలాగే వ్యక్తులలో ఎవరు మంచివారో ఇట్టే కనిపెట్టేయవచ్చునట. చూడండి-

**'నారికేళ సమాకారా దృశ్యన్తే పి హి సజ్జనాః**
**అన్యే బదరాకాకారా బహిరేవ మనోహరాః'**

సత్పురుషులు కొబ్బరికాయ లాంటివారు. పైకి కఠినంగా ఉంటారు కానీ లోపల సుమధుర జల హృదయులు. సత్పురుషులు కాని వారు రేగుపండులా పైకి మాత్రమే నిగనిగలాడుతూ కన్పిస్తారు. ఎవరైనా ఏదైనా చేసినా చేయాలన్నా ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశిస్తూ ఉంటారు. పుణ్యపురుషుల ఏ చేతలోనూ ఆశ ఉండదు. కోరిక అసలే ఉండదు. సత్పురుషుల స్నేహం ఎన్నటికీ వాడదు. కలిసి ఉన్నప్పుడు మనల్ని ఎక్కువగా పొగిడేస్తూ, విడిపోయిన తరువాత నిందించేవాడు సత్పురుషుడుకానే కాదు. స్నేహం చేసినా ఆయా వ్యక్తుల పట్ల అభిప్రాయాలను యథాతథంగా ఉన్నతంగా ఉంచుకొనేవాడే సత్పురుషుడు. అటువంటి వ్యక్తులకు పరిశ్రుత, దాతృత్వం, పరాక్రమం సుఖదుఃఖలలో సమానదృష్టి, దయ, అనురాగం, సత్యం అనే గుణాలు సహజాభరణాలుగా ఉంటాయి. ఇవి సర్వులకూ ఉపకరించే ప్రయోజనం కోసం ఒక జీవత్కాల శాశ్వత భరణాలు. పరిశుద్ధత శారీరకం మాత్రమే కాదు. అంతరంగ శుద్ధినీ సాధిస్తారు. దాతృత్వం సహజాభరణంగా ఉంటుంది. డాంబికం వెతికినా కన్పించదు. సమర్థుల పట్ల పరాక్రమాన్ని ప్రదర్శించడం, ధర్మ పరాక్రమాన్ని మెచ్చుకోవడం వీరికే సాధ్యం. సుఖాన్నీ, దుఃఖాన్నీ బాహ్యమైన లక్షణాలుగా భావించి సమానంగా ఉండడం, వాటి ప్రభావాలు చుట్టూ ఉన్న వ్యక్తులపై గానీ, వాతావరణంపై గానీ పడకుండా చూసుకోవడం వీరికి ఉంటే అధిక ప్రాధాన్యత కల అంశం. అన్ని ప్రాణులనూ తనతో సమానంగా భావించి దయ చూపడం, నిర్గుణుల పట్ల కూడా అనురాగాన్ని వహించడం, సత్య సంకల్పాన్ని నిత్యం ధరించడం వీరిలో నిరంతరం వెలిగే సలక్షణాలు. ఇంతటి గొప్ప వ్యక్తులు ఎక్కడైన లభిస్తారా?! అనే సందేహం కలగవచ్చు. నిస్సందేహంగా లభిస్తారు. వ్యక్తి, వ్యక్తినీ, ప్రతి హృదయాన్నీ అన్వేషిస్తే.. కేవలం దర్శన మాత్రం చేతనే మనకి ఆహ్లాదాన్ని పంచే వ్యక్తులు తారసపడితే.. వారే పుణ్యపురుషులు. వారి సాంగత్యంలో ఆనందం వాడిపోదు. సౌశీల్యం మాసిపోదు. సౌఖ్యం, శాంతి నిత్యనూతనంగా జీవనానికి రెండు నేత్రాలై దారిచూపుతూ ఉంటాయి. వారి మార్గమే సర్వులకూ మార్గదర్శి.

**- డా॥ అద్దంకి శ్రీనివాస్**

## అరచేతిలో విశ్వం

'రింగ్ టోన్ సుప్రభాతసేవ' తో కన్ను తెరచిన జీవితంలో
ప్రతిక్షణం వేళ్ళు అంకెలమీటల్ని నొక్కడానికే వెంపర్లాడతాయి.
ప్రపంచం మొత్తం ఆ చిన్ని యంత్రంలో ఘనీభవించి పరిచయాలకు 'సిగ్నల్' అందుతూనే ఉంటుంది
మానవశరీరంలో మరో కొత్త అంగమై ఎక్కడున్నా తన ఉనికిని చాటుతుంది
చేతిలో ఉంటే హస్తభూషణమై, జేబుకు తానే గుండెకాయయై,
కంఠంలో వేళ్ళాడే మోడ్రన్ కౌస్తుభమై
నడుంపై కితకితలు పెట్టే చరద్వాణియై
మాటల్ని గాల్లోకి ప్రసవిస్తున్నపుడు శ్రవణాలంకారమై...
వీటన్నిటినీమించి మానవత్వానికి అసలైన చిహ్నమై
మనిషి హోదాను శిఖరాగ్రాలపైకి ఎక్కించడమే కాదు...
తలకో సేల్ పథకంలా.. ఇప్పుడు తలనొప్పికి బదులు సెల్ నొప్పి మొదలయ్యింది
పేద గొప్ప అంతరాల 'నెట్ వర్కు'ను ఫెయిల్యూర్ చేసే శక్తితో
మాటల్ని శూన్యంలోకి తోసి విశ్వాన్ని అరచేతిలో ఆవిష్కరిస్తుందో లేక
అమాంతంగా పేలి గుబల్ని వాయగొడుతుందో తెలీదుగానీ
అందరూ అందరికీ నిత్యం 'టచ్'లో ఉండేందుకు స్వీయవారధిని నిర్మిస్తుంది
గొంతు నొక్కినా వైబ్రేటర్ ప్రకంపనాలతో మనల్ని వశం చేసుకోవాలని చూస్తుంది
ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరైనాసరే పదంకెల సమాహారంలో చిక్కవలసిందే..
మిస్ట్‌కాల్స్ ఆహ్వానాలకు బేలన్సులు నరుక్కోవాల్సిందే
మానవ అంతరంగం సెకన్లలో ముక్కగా విరిగిపోతుంది
పైసల్తో పరిచయాల్ని మితంగా కొనుక్కోవలసి వస్తోంది
మానవమేధకు విజ్ఞానానికి పుట్టిన ఈ సెల్ విప్లవం
మనుషుల్ని దగ్గరచేస్తున్నట్లే మనసుల్ని దూరం చేస్తోందనిపిస్తుంది
మానవసంబంధాల్ని 'అవుటాఫ్ కవరేజ్ ఏరియా' లోనికి నెట్టేస్తూ
అనుబంధాల విలువల్ని గడువు తేదీల్లో నలిపేస్తూంటే
ఆత్మీయతలు 'సిమ్‌కార్డ్ ఏక్టివేషన్ల' వలయాలకే పరిమితమై పోతున్నాయి
మనసు విప్పిన దగ్గరనుండి నిమిషాల్ని నములుతూ
గొంతు పెగల్చింది మొదలు మాటల్ని కాల్స్ లెక్కల్లో విరుపుతూ
ఎవరి శరీరంలో వారే రోగాల్ని రాజేసుకోవడం ఎంత విచిత్రం!
నేడు గ్లోబల్ శిశువు పుడుతూనే సెల్ అందుకొని, మాట పాట ఆట నేర్చుకొని
సెల్‌ఫోన్ స్క్రీన్ల ప్లేగ్రౌండ్స్‌లోంచి పాకుతూ జారిపోయిన తన బాల్యంలోకి తొంగిచూస్తాడు
ఈ యంత్రం చిన్నదయినా కంప్యూటర్లని, టివిలనీ తన బలమైన చేతుల్తో గుండెల్లోకి పొదువుకొంటూ
సౌకర్యాల జల్లెడలోంచి విపత్తుల్ని జలజలరాల్చే మాయదారి మాటకారి
గోరంతలో కొండంత విశ్వం చూపిస్తుండడంతో మురిసిపోయి
కొండంత మమతానురాగాలు గోరంతలైపోతున్నా పట్టించుకోకుండా
రేపటి పలకరింపుల పర్వంకోసమో, నీరసాన్ని జయించే ఛార్జింగ్ టానిక్ నింపడానికో లేక
ఏకాంతాన్ని పొదివిపట్టుకోవడానికో మొత్తానికి
బ్రౌటనవేలు అగ్రగహించి కసితీర్చుకొంటే 'స్విచ్ ఆఫ్' కొండమీద చీకటి ఉదయిస్తుంది

**- అద్దంకి శ్రీనివాస్**



# ఆమె ఇల్లు

– కవనశర్మ

**భర్త రామారావు పెద్ద ఉద్యోగి. అంటే? బాస్. అంటే? జీతం . . . దర్పం . . . హోదా . . . గౌరవం . . . మర్యాద.**

**భార్య కమల హౌస్‌వైఫ్. అంటే? గృహిణి. అంటే? ఏం లేదు. భర్తను చూసుకోవడం, అంట్లు తోముకోవడం, వంట చేసుకోవడం, పిల్లల్ని రెడీ చేసుకోవడం. వాళ్ళకు అన్నం తినిపించడం. భర్త ఆఫీసు నుంచి వచ్చాక అతడికి అలసట తెలియకుండా కాఫీ ఇవ్వడం. అతడు ఏమైనా చిరాకు పడితే ఓర్పుగా భరించడం.**

ఇలా ముప్పయి ఏళ్ళు గడిచిపోయాయి.

కమల ఏనాడూ భర్త రామారావు ముందు నోరెత్తలేదు. కొంచెం కూడా తిరగబడలేదు. కాని ఈ మధ్య ఎందుకో ఆమె మనసు చివుక్కుమంది.

మొన్నొకరోజు రామారావు కాఫీ పెట్టమన్నాడు. కమల ఇంతకు ముందే సిద్ధం చేసిన డికాక్షన్‌ను పొరపాటున వృధా చేసింది. మళ్లీ కొత్త డికాక్షన్ పెట్టాలి. అదేం పెద్ద తప్పు కాదు. పట్టించుకోవాల్సిన తప్పూ కాదు. ఒకవేళ పట్టించుకున్నా మాటలు తిన్నగా వాడాలి. కాని రామారావుకు చేత కాలేదు.

“సంసారపు బుద్ధులు బొత్తిగా లేవు నీకు. ఒక్క రూపాయి సంపాదిస్తే తెలుస్తుంది. సంపాదన ఎంత కష్టమో” అన్నాడు.

లోటాడు డికాక్షన్ దగ్గర ఇంత పెద్ద మాట! ఆమె బాధ పడింది. ముప్పయి ఏళ్లుకాదు. వందేళ్లు కాపురం చేసినా భర్తలు ఇలాంటి మాటలే మాట్లాడుతారు - భార్యలు ఆర్థికంగా సొంత కాళ్ల మీద నిలబడకపోతే అనుకుంది. వెంటనే పట్టుదలగా చిన్న ఉద్యోగం సంపాదించి చేయడం మొదలుపెట్టింది. రామారావు దానికి అభ్యంతరం చెప్పలేకపోయాడే. అభ్యంతరం చెప్పడానికి అతడి దగ్గర కారణం కూడా ఏమీ లేదు.

ఒక రోజు రామారావు అక్కగారు ఊర్లోకి వచ్చింది. ఆమెను రిసీవ్ చేసుకోవాల్సిన కమల ఆఫీసు నుంచి అనుకోకుండా లేటుగా వెళ్లింది. అక్కగారికి కోపం వచ్చింది. భార్య కావాలనే అలా చేసిందని రామారావుకు ఇంకా కోపం వచ్చింది. కోపం వచ్చినప్పుడు ప్రదర్శించవచ్చు. కాని తిన్నగా ప్రదర్శించాలి. రామారావుకు చేతకాలేదు.

“నా మాటంటే నీకు లెక్కలేదు. ఇలాగైతే నా ఇంట్లో ఉండక్కర్లేదు. వేరే ఇల్లు చూసుకు పో. ఇక్కడ నాతో కాపురం చెయ్యదల్చుకుంటే వాళ్ల దగ్గర పెట్టుకుని చెయ్యి” అన్నాడు.

ఆశ్చర్యం ! ఆమె గత ముప్పయి ఏళ్లుగా వాళ్ల దగ్గర పెట్టుకునే కాపురం చేస్తూ ఉంది. అతడు చెప్పినట్టే వింటూ ఉంది. అతడిని పెళ్లి చేసుకొని, అతడితో కాపురం చేసి, అతడే సర్వస్వం అనుకొని, అతడికి బిడ్డలు కనిపెట్టింది. అతడు ముందు నడుస్తుంటే తాను వెనక నడుస్తూ అతడు వెలుగు అయితే తాను నీడ అయింది. అతడు ఇల్లు కడితే, ఆ ఇల్లు తనదేనేమో అనుకొని దానిని అపురూపంగా చూసుకుంది. పగలూ, రాత్రి చాకిరీ చేసింది. అయినప్పటికీ - ఇన్నేళ్లు గడిచినప్పటికీ - ఆ ఇల్లు ఆమెది కాలేదు. అది భర్త ఇల్లు. ఎప్పటికీ అతడిదే. అందుకే అతడు. అతడే కాదు ఈ దేశంలోని మగాళ్లందరూ చీటికి మాటికి భార్యల్ని తిట్టి ‘పో . . . నా యింట్లో నుంచి’ అని బయటకు గెంటేస్తూ ఉంటారు. ఇది ఎంత బాధ?

భార్యలకే ఒక ఇల్లు ఉంటే, వాళ్లు పెళ్లి చేసుకొని భర్తలను ఇళ్లకు తెచ్చుకుని ఉంటే, వాళ్ళకు కోపం వస్తే భర్తలను పట్టుకొని ‘పో . . . నా ఇంట్లో నుంచి’ అనే అవకాశం ఉండేది కదా. కాని అలా అనగలిగే ఆడవాళ్లు ఈ దేశంలో ఎంతమంది? కమల మనసు విరిగిపోయింది. పట్టుదలగా ఆ ఊళ్లోనే వెతికి వెతికి చిన్న అద్దె ఇల్లు తీసుకుంది. తీసుకున్నాక ఆమెకు చాలా సంతోషం కలిగింది. ఎందుకంటే ఇది ఆమె ఇల్లు. తండ్రిది కాదు. సోదరుడిది కాదు. భర్తది కాదు. కుమారుడిదీ కాదు. కేవలం ఆమె ఇల్లే.

ఈ దేశంలో ఆడది ఎప్పుడూ తన ఇంట్లో ఉండదు. పెళ్లయ్యేంత వరకూ తండ్రి ఇంట్లో ఉంటుంది. పెళ్లయ్యాక భర్త యింట్లో ఉంటుంది. వృద్ధాప్యం వచ్చాక కొడుకు ఇంట్లో ఉంటుంది. సొంతగూడు లేని మనిషికి ఆత్మవిశ్వాసం కల్లా. అందుకే స్త్రీ ఆత్మవిశ్వాసం లేనిదయ్యి, ఒకరి మీద ఆధారపడేదిగా మారిపోయి, బిక్కుబిక్కుమని బతుకుతూ మగవాళ్ల మాటలు పడుతూ ఉంటుంది.

ఈ మాటలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి అని కమల ఒక అద్దె ఇల్లు తీసుకుంది. దానిని తీర్చి దిద్దుకుంది. భర్త వస్తే రావచ్చు. తన దగ్గర ఉండొచ్చు. తను వొండితే తినవచ్చు. తన దగ్గరే ఉండిపోవచ్చు. కాని తను మాత్రం ఇక మీదట కంఠంలో ప్రాణం ఉండగా ఎప్పుడూ భర్త ఇంట్లో ఉండదు. అక్కడసలు కాలే పెట్టదు. తన ఇంట్లోనే ఉంటుంది. ఎంతుకంటే ఇది తన ఇల్లు కనుక.

కానీ, ఎందుకనో ఆమె ఇంటిని చూసి భర్త విపరీతంగా కంగారు పడుతున్నాడు. భయపడుతున్నాడు. బంధువులందరూ వచ్చి, ఆమె ఇల్లు చూసి బెంబేలెత్తుతున్నారు. ఆమె తరుపు మగవాళ్లు, అతడి తరపు మగవాళ్లు అయితే నానా కంగాళీ పడుతున్నారు.

చూశారా? ఆమెకు ఇల్లు ఏకపోతే ఆమెకు మాత్రమే భయం.

కాని- ఆమె ఇల్లు ఉంటే సకల మగజాతికే భయం.

ఇల్లంటే నాలుగు గోడలు, ఒక పైకప్పు అనుకుంటాడు మగాడు. కాని దాని పునాది ఆడది అని మగాడు గ్రహించాలి.

*(1993లో రాసిన కథ)* ☆



Sthanka_BW April.indd 32 31/03/11 1:31 PM

# సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంతో గ్రామాలు శుభ్రం

**ప్రశ్న 1 : కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవి?**

**సమాధానం :** గ్రామీణ ప్రాంతాలలో సత్వతమే పారిశుద్ధ్య కల్పన లక్ష్యంతో భారత ప్రభుత్వం 1986లో కేంద్ర గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (RSP) ప్రారంభించింది. ఆ తర్వాత 1999లో గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పునర్వవస్థీకరించి, ఎన్నో మార్పులు చేసి, సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమం టిఎస్‌సి ఒక్కటే.

**ప్రశ్న 2 : సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం అంటే ఏమిటి?**

**సమాధానం :** సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారాన్ని 1999లో ఆయా కుటుంబాల ప్రమేయంతో, అవసరాల ఆధారంగా చేపట్టే విధంగా మార్పులు చేసి ప్రవేశ పెట్టారు. ఆయా కుటుంబాల ఆదాయం, వారు భరించే ఖర్చు ఆధారంగా వారి కిష్టమైన మరుగుదొడ్లు నిర్మించుకునే వీలు కల్పించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తగిన సమాచారం అందించడానికి, ఆ అంశాలపై అవగాహన కల్పించేందుకు, విషయాలు తెలియజేసేందుకు టిఎస్‌సి కార్యక్రమంలో అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాల ద్వారా పారిశుద్ధ్యానికి అవసరమైన పరికరాల సరఫరాకు, ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు (పిసి)కు, పాఠశాలల పారిశుద్ధ్యానికి, సామాజిక మార్కెటింగ్ ద్వారా గిరాకీ పెంచడానికి టిఎస్‌సి కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని అన్ని కుటుంబాలకు నూరుశాతం పారిశుద్ధ్యం కల్పించే లక్ష్యంతో ఈ సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (టిఎస్‌సి) ప్రచారోద్యమంగా నిర్వహిస్తారు. ఇళ్ళు, అంగన్ వాడీలు, పాఠశాలలన్నింటికీ మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజలకు గరిష్టంగా ఆరోగ్య సౌకర్యాలు లభ్యమయ్యేలా టిఎస్‌సి కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం**
**(టి ఎస్ సి)**
**కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 'ప్రధాన పథకం'లో తరచూ అడిగే ప్రశ్నలు, వాటికి జవాబులు**

**ప్రశ్న 3 : సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) లక్ష్యాలేమిటి?**

**సమాధానం :** సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం ప్రధాన లక్ష్యాలివి:

- పల్లె ప్రాంతాలలో ప్రజల జీవనంలో నాణ్యతను మెరుగుపరచడం.
- గ్రామీణ ప్రాంతాలకు పారిశుద్ధ్య కార్యక్రమాలను సత్వరమే వర్తింపజేయడం.
- ప్రజలకు ఆరోగ్య విద్యనందించడం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం ద్వారా పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడం.
- పల్లె ప్రాంతాలలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలలో పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, విద్యార్థులు, ఉపాధ్యాయులలో పారిశుద్ధ్య ప్రవర్తనను ప్రోత్సహించడం.
- పారిశుద్ధ్యం మెరుగుకు సరసమైన, ప్రభావశీలమైన సాంకేతిక నైపుణ్య అభివృద్ధిని, అమలును ప్రోత్సహించడం.
- నీరు, పారిశుద్ధ్యానికి సంబంధించిన వ్యాధులను తగ్గించడానికి కృతనిశ్చయం.
- ఇళ్ళనుండి మలాన్ని మనుషులు తీసుకెళ్ళి పారేసే పద్ధతిని పూర్తిగా నిర్మూలించడం. అలాంటి పాడు సౌకర్యాలన్నిటినీ పూర్తి పారిశుద్ధ్యం గల, నీటితో శుభ్రం చేసే మరుగుదొడ్లుగా మార్చడం.

**ప్రశ్న 4 : సంపూర్ణ పారిశుద్ధ్య ప్రకారం (టిఎస్‌సి) సూత్రాలేమిటి?**

**సమాధానం :** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రజలకు సమాచారమిచ్చి, అవగాహన కల్పించి వారి ప్రమేయంతో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అమలు చేయడమే టిఎస్‌సి కార్యక్రమ ప్రధానోద్దేశ్యం. ఇళ్ళల్లో, పాఠశాలల్లో, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య కల్పన ద్వారా ఆరోగ్యం మెరుగుకు సంబంధించిన అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించి, పారిశుద్ధ్య పరికరాలకు గిరాకీ పెంచి, వాటిని ఏర్పాటు చేయడం, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రత్యామ్నాయ పంపిణీ యంత్రాంగాన్ని నెలకొల్పడం. సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) ఈ క్రింది సూత్రాలపై ఆధారపడి అమలవుతుంది.

- **లేదనడానికి బదులు తక్కువ సబ్సిడీ :** పారిశుద్ధ్య మనేది ప్రజల జీవనవిధానం. ప్రజలు ఆ విధానాన్ని సొంతం చేసుకుని అమలు చేయాలి. పారిశుద్ధ్య సౌకర్యాలు కలిగి వుండటానికి సబ్సిడీ అనేది ప్రేరేపకంగా లేదని ఇటీవలి అధ్యయనాలలో తేలింది. పారిశుద్ధ్యంపై ప్రజలలో తగిన అవగాహన కల్పిస్తే ఇళ్ళలో అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి వారు సంసిద్ధంగా వున్నారు.
- **ప్రజలలో అవగాహన కల్పనకు ప్రాధాన్యం** (IEC) **:** పారిశుద్ధ్య సౌకర్యాలను ఆమోదించడానికై ప్రజలకు వాటిపై సమాచారం అందజేసి అవగాహన కల్పించడానికి, ఆరోగ్య పరిరక్షణకు ఆ సౌకర్యాల ఆవశ్యకతను వివరించడం. ఐఇసిని మరింత సమర్థవంతంగా సృజనాత్మకంగా, విస్తారంగా వినియోగిండం ద్వారా ప్రజా సమీకరణ, అవగాహన కల్గించడం. టిఎస్‌సి కార్యక్రమం కింద పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడం.

- **ప్రజలకు ప్రాముఖ్యత నివ్వడం :** పారిశుద్ధ్యంపై ప్రజల ఆమోదం, ఆ కార్యక్రమాలలో వారు పాల్గొనడం సహ సంబంధంగలవి. ఈ కార్యక్రమంలో మరింతగా యాజమాన్యం వహించేలా ప్రజలు పాల్గొనడానికి టిఎస్‌సి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. పారిశుద్ధ్యానికి సంబంధించిన ప్రణాళిక, నిర్వహణ, యాజమాన్యం మొదలైన అన్ని స్థాయిలలో ప్రజలు పాల్గొనడానికి టిఎస్‌సి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది.
- **గిరాకీ స్పందన వైఖరి :** సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) అనేది లక్ష్య ఆధారిత లేదా సరఫరా ఆధారంగా నిర్వహించే కార్యక్రమం కాదు. ఇళ్ళలో, పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనకై ప్రజలను సమీకరించడం ద్వారా గిరాకీ కల్పనకు ప్రాధాన్యం ఇస్తుంది.
- **సరఫరా గొలుసు :** గ్రామీణ పారిశుద్ధ్య వస్తువుల దుకాణాలు, ఉత్పత్తి కేంద్రం ద్వారా నిర్మాణ పరికరాలను సరఫరా చేయడం, శిక్షణ పొందిన ప్లంబర్లు, తాపీ పని వారిని అందుబాటులో వుంచడం ద్వారా పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించుకోవడంలో ప్రజలకు ప్రత్యామ్నాయ పంపిణీ యంత్రాంగాన్ని అందుబాటులో వుంచి వారి అవసరాలను తీర్చడమే టిఎస్‌సి ఉద్దేశ్యం ఆర్‌ఎస్‌ఎంలు సమాచార కేంద్రాలుగా, పారిశుద్ధ్య భావనను కల్పించి గృహ యాజమానుల నుండి పరికరాలకు ఆర్డర్లు పొందడానికి ప్రచార కార్యకర్తల సేవలువాడుకుంటారు.
- **పాఠశాలల్లో పారిశుద్ధ్యం & పరిశుభ్రతా విద్య :** పల్లె ప్రజలు పారిశుద్ధ్య కల్పనను విస్తృతంగా ఆమోదించాలంటే ముందుగా పాఠశాలల్లో పారిశుద్ధ్య కల్పన, పరిశుభ్రత విద్యనందించడం ముఖ్యమనే అంశం ఆధారంగానే గ్రామీణ పాఠశాలల పారిశుద్ధ్య భావనకు అంకురార్పణ జరిగింది. మొదట పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా, ఆ విధంగా ఆరోగ్యకరమైన అలవాట్లను, ఆశించిన ప్రవర్తనను పెంపొందించడం, తద్వారా అలాంటి మంచి అలవాట్లను వారి ఇళ్ళలో, ప్రజల్లో ప్రవేశపెట్టేలా చూస్తారు.
- **పంచాయతీరాజ్ సంస్థలు స్వచ్ఛంద సంస్థల పాత్ర :** ఏ కార్యక్రమమైనా విజయవంతంగా అమలు కావాలంటే, వికేంద్రీకృత సంస్థాగత నిర్మాణం అవసరం. 1992లో తెచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పారిశుద్ధ్యాన్ని 11వ షెడ్యూలులో చేర్చారు. ఆ విధంగా సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (టిఎస్‌సి) అమలు చేయడంలో పంచాయతీలు అత్యంత కీలక పాత్ర వహిస్తాయి. స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల ద్వారా ప్రజలను సమీకరించి మరుగుదొడ్లను నిర్మించడం, వ్యర్థాలను సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేయడం ద్వారా పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించే ప్రధాన బాధ్యత పంచాయతీలదే. గ్రామాలలో కల్పించిన ఉమ్మడి సౌకర్యాల నిర్మాణ, నిర్వహణ ప్రధాన బాధ్యత పంచాయతీలదే. పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనకు పంచాయతీలు తమ సొంత నిధులు ఖర్చు చేయవచ్చు. పంచాయతీలో స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను నిర్మించి నిర్వహించవచ్చు. ఎన్జీవోలు ఐఇసి, హార్డ్‌వేర్ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనవచ్చు.



**ప్రశ్న 5 : సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) లో ముఖ్య భాగాలేమిటి?**

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంలో 9 ముఖ్య భాగాలివి:**

- **ప్రారంభ కార్యకలాపాలు :** ప్రారంభ ప్రచారం, పారిశుద్ధ్యం పట్ల ప్రజలను ఆకర్షించే ప్రచారం, భారత ప్రభుత్వం నుండి సహాయం పొందడానికి గాను జిల్లా టిఎస్‌సి ప్రాజెక్టు అమలుకు సంబంధించిన ప్రణాళిక తయారీ, గిరాకీపై ప్రాథమిక సర్వే జరపడం. ప్రారంభ కార్యకలాపాలలో బేస్‌లైన్‌సర్వే (BLS), ప్రాజెక్టుల అమలు ప్రణాళిక (PIP) తయారీ వంటివి వున్నాయి.
- **ఐఇసి కార్యకలాపాలు :** ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యానికి సంబంధించిన సమాచారం తయారీ సంబంధిత విద్య గరపడం, సమాచారాన్ని చేరవేయడం వంటివి ముఖ్యమైనవి. పల్లె ప్రాంతాలలో పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడానికై వీటిని ఉద్దేశించారు. ఆరోగ్యం, పరిశుభ్రత పద్ధతులు, పర్యావరణ పారిశుద్ధ్యం అంశాలపై కూడా ఐఇసి కేంద్రీకరిస్తుంది.
- **గ్రామీణ పారిశుద్ధ్య వస్తు విక్రయ(RSM) దుకాణాలు, ఉత్పత్తి కేంద్రాలు:** పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పల్లెల్లో వ్యక్తులకు, కుటుంబాలకు, పాఠశాలకు అవసరమైన ఇతర పారిశుద్ధ్య పరికరాలను గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాల ద్వారా విక్రయిస్తారు. వివిధ రకాల మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన కోసం అవసరమైన పరికరాల సరఫరా, మార్గదర్శకం చేయడమే ఈ RSMల ఏర్పాటు లక్ష్యం. పల్లె ప్రాంతాలకు అనువైన, ఆర్థికంగా అందుబాటు ధరల్లో పరికరాలను ఆర్‌ఎస్‌ఎంల ద్వారా సరఫరా చేస్తారు. ప్రజలకు సరసమైన ధరల్లో పారిశుద్ధ్య పరికరాలను తయారు చేయడమే ఈ ఉత్పత్తి కేంద్రాల ప్రధాన విధి. జిల్లా, సమితి, గ్రామ పంచాయతీ స్థాయిలలో గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాలు ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో పంచాయతీలు,

స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రమేయం వుంటుంది.

- **ఇళ్ళలో వ్యక్తిగత మరుగుదొడ్లు :** (IHHL) దారిద్ర్యరేఖకు ఎగువన, దిగువన గల కుటుంబాలన్నింటికీ పారిశుద్ధ్య సౌకర్యం కల్పించడమే సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (TSC) ఉద్దేశం. అయితే సబ్సిడీలు, ప్రోత్సాహకాలు పొందడానికి దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాలు మాత్రమే అర్హమైనవి. ఇలాంటి పేదకుటుంబాలకు ఇచ్చే తక్కువ వ్యయం బేసిక్ యూనిట్ ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్ధిదారు భరిస్తారు.
- **ప్రజా పారిశుద్ధ్య సముదాయం :** ప్రజా పారిశుద్ధ్య సముదాయం ఏర్పాటు అనేది టిఎస్‌సిలో మరో ముఖ్యాంశం. ప్రజల ఆమోదయోగ్యమై, అందరికీ అందుబాటులో వున్న చోట అలాంటి ప్రజా పారిశుద్ధ్య సముదాయాలను నిర్మించి, ఇళ్ళలో పారిశుద్ధ్య సౌకర్యాలు లేని ప్రజలు వాటిని వాడుకోవడానికి వీలు కల్పిస్తారు.
- **పాఠశాలల్లో పారిశుద్ధ్యం :** పిల్లలు కొత్త భావనలను, పద్ధతులను వెంటనే అలవరచుకుంటారు. ప్రస్తుతం పల్లెల్లో బయట ప్రదేశాలతో మలవిసర్జనకు వెళ్ళే అలవాటు అధికం. ఇది అనారోగ్యకరం. ఆ అలవాటును మాన్పించి, మరుగుదొడ్లను వాడుకునేలా ప్రజలను చైతన్య పరచడానికి, ఇళ్ళలో మరుగుదొడ్ల ఏర్పాటుకు, ప్రజలు ఆలోచనను, అలవాట్లను మార్చడం ముఖ్యం. పారిశుద్ధ్య ప్రవర్తన మార్చడానికి తొలుత పాఠశాల అనువైంది. తొలుత పిల్లలకు పారిశుద్ధ్య అలవాట్లను అలవరిస్తే వారు ఇళ్ళలో సైతం తల్లిదండ్రుల ఆలోచనను మార్చి సొంత మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకునేందుకు దోహదం చేస్తారు. అందువల్ల ప్రతి టిఎస్‌సి ప్రాజెక్టులో పాఠశాల పారిశుద్ధ్యం పరిశుభ్రతా విద్య ముఖ్యమైన అంతర్భాగం. ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మించాలి. పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి.
- **నిర్వహణ చార్జీలు :** నిర్వహణ చార్జీలు లేదా ఖర్చులు అంటే శిక్షణకు చేసేవి, ప్రాజెక్టుల నిర్వహణ సమయంలో తాత్కాలికంగా నియమించే సిబ్బందికిచ్చే జీతాలు, అనుబంధ ఖర్చులు, ఇంధన ఛార్జీలు, వాహనాల టాక్సులు, స్టేషనరీ, టిఎస్‌సి ప్రాజెక్టు పర్యవేక్షణ, మదింపునకు సంబంధించిన ఖర్చులు మొ॥.
- **ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ :** ప్రాజెక్టు మొత్తం ఖర్చులో 10 శాతం ఘన, ద్రవ వ్యర్థాలను సురక్షితంగా తొలగించడానికి ఖర్చు చేయాలి.

**ప్రశ్న 6 : టిఎస్‌సి అమలు కాలవ్యవధి ఏమిటి?**

**సమాధానం :** ప్రాజెక్టు అమలు చేసే జిల్లాలలో నిర్దేశిత లక్ష్యాలను బట్టి సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) ప్రాజెక్టు అమలుకు నాలుగేదేళ్ళ వ్యవధి పడుతుంది. అయితే, కాలవ్యవధితో నిమిత్తం లేకుండా నిర్దేశిత లక్ష్యాలను సాధించేంత వరకు ప్రాజెక్టు అమలును ఆపనవసరం లేదు.

**ప్రశ్న 7 : జిల్లా స్థాయిలో సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారాన్ని (TSC) ఎవరు అమలు చేస్తారు?**




**సమాధానం :** రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని జిల్లాలలో, భారత ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల సహకారంతో టిఎస్‌సి అమలు చేస్తారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎంపిక చేసిన కొన్ని జిల్లాలకు టిఎస్‌సి ప్రాజెక్టును రూపొందిస్తారు. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు టిఎస్‌సి జిల్లాలను ఎంపిక చేస్తాయి. జిల్లా స్థాయిలలో జిల్లా పంచాయతీ టిఎస్‌సి ప్రాజెక్టును అమలు చేస్తుంది. జిల్లా పంచాయతీ పనిచేయకుంటే జిల్లానీరు, పారిశుద్ధ్య మిషన్ (DWSM) టిఎస్‌సిని అమలు చేయవచ్చు. అదే విధంగా పంచాయతీ సమితి, సంబంధిత గ్రామపంచాయతీలు టిఎస్‌సిని అమలు చేస్తాయి.

**ప్రశ్న 8 : టిఎస్‌సి అమలులో పంచాయతీరాజ్ సంస్థల పాత్ర ఏమిటి?**

**సమాధానం :** రాజ్యాంగం 73వ సవరణ చట్టం (1992) ప్రకారం పారిశుద్ధ్యాన్ని 11వ షెడ్యూలులో చేర్చినందున, పారిశుద్ధ్య పరిరక్షణ బాధ్యత పంచాయతీలదే, జిల్లా స్థాయిలో జిల్లాపంచాయతీ ప్రాజెక్టును అమలు చేస్తుంది. అదేవిధంగా సమితి, పంచాయతీ స్థాయిలలో పంచాయతీ సమితి, సంబంధిత గ్రామపంచాయతీలు టిఎస్‌సి ప్రాజెక్టుకు అమలు చేస్తాయి. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం, ఘన, ద్రవ వ్యర్థ పదార్థాలను సురక్షితంగా తరలించి, స్వచ్ఛమైన పర్యావరణాన్ని పరిరక్షించడం మొదలైన వాటిద్వారా టిఎస్‌సి అమలులో పంచాయతీలు కీలకపాత్ర వహిస్తాయి. నిర్మించిన ఉమ్మడి సౌకర్యాల నిర్వహణ వీటి ప్రధాన బాధ్యత. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పారిశుద్ధ్య పరిరక్షణకు పంచాయతీలు తమ సొంత వనరులను వెచ్చించవచ్చు. పంచాయతీలు గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల విక్రయ దుకాణాలను, ఉత్పత్తి కేంద్రాలను తెరచి, వాటిని నిర్వహించవచ్చు.

**ప్రశ్న 9 : టిఎస్‌సి అమలులో ఎన్‌జివోల పాత్ర ఏమిటి?**

**సమాధానం :** గ్రామీణ ప్రాంతాలలో టిఎస్‌సి అమలులో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ఎంతో ముఖ్యపాత్ర వహిస్తాయి. ఐఇసి కార్యకలాపాలు, ఉత్పత్తి కేంద్రాలు, గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల విక్రయకేంద్రాల ఏర్పాటులో ఎన్జీవోల ప్రమేయం వుంటుంది. పల్లెల్లో

పారిశుద్ధ్యంపై అక్కడి ప్రజలలో అవగాహన పెంపొందించడంతో బాటు, పరిశుభ్రమైన మరుగుదొడ్లను వినియోగించుకునేలా వారికి నచ్చజెప్పడంలో ఈ స్వచ్ఛంద సంస్థలు ముఖ్యపాత్ర వహిస్తాయి. గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల తయారీ, వాటి విక్రయ కేంద్రాలను కూడా ఎన్జీవోలు నిర్వహించవచ్చు. అయితే అంకిత భావం, అవగాహన గల ఎన్‌జివోలకు మాత్రమే టిఎస్‌సి అమలులో భాగస్వామ్యం కల్గించాలి.

**ప్రశ్న 10 : టిఎస్‌సి అమలులో నిబంధనలేమిటి?**

**సమాధానం :** ఈ పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువనగల పేద కుటుంబాలకు ప్రకటించిన ప్రోత్సాహకాలను వారికి అందజేయాలి. ప్రజలు పూర్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే, ఈ రాయితీలు అవసరం. పేద కుటుంబాలు తామే సొంతంగా ఇళ్ళలో మరుగుదొడ్లను నిర్మించుకుని, వాడుకుంటుంటే అలాంటి వారు సాధించిన విజయానికి గుర్తింపుగా వారికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలి. అలాంటి పేద కుటుంబాలకిచ్చే ఆర్థిక సహాయం స్వరూపమిదే.

| తక్కువ ఖర్చుతో | విరాళం | | | | | |
|---|---|---|---|---|---|---|
| కూడిన మరుగు | భారతప్రభుత్వం | | రాష్ట్రం | లబ్ధిదారు | | |
| దొడ్డి దాని ఖర్చు | బిపిఎల్ | ఎపిఎల్ | ఎపిఎల్ | బిపిఎల్ | బిపిఎల్ | ఎపిఎల్ |
| రూ॥ రూ 2,500/- | 60% | ఏమీలేదు | 28% | ఏమీలేదు | 12% | 100% |

కొండ ప్రాంతాలు, వెళ్ళడానికి వీలులేని దుర్గమ ప్రాంతంలో ఇలాంటి మరుగుదొడ్ల నిర్మాణానికి భారత ప్రభుత్వం ఒక్కో దానికి రూ.500 అదనంగా చెల్లిస్తుంది. లబ్ధిదార్లు అదనపు మొత్తాన్ని మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి ఖర్చు చేయవచ్చు.

**ప్రశ్న 11 : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమంలో లబ్ధిదారులెవరు?**

**సమాధానం :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, ఎగువన గల కుటుంబాలకు కూడా సార్వత్రిక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అమలు చేయడమే టిఎస్‌సి ఉద్దేశ్యం. పారిశుద్ధ్య సౌకర్యాల ఏర్పాటు, వాడకం కోసం పేద కుటుంబాలు నగదు ప్రోత్సాహకాలు పొందడానికి అర్హులు. దారిద్ర్యరేఖకు ఎగువన వున్న కుటుంబాలకు ప్రోత్సాహకాలేమీ వుండవు. అయితే వారు చక్రనిధి నుండి ఋణం తీసుకుని 12-18 వాయిదాలలో చెల్లించవచ్చు.

**ప్రశ్న 12 : పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్య కల్పనకు టిఎస్‌సి తోడ్పడుతుందా?**

**సమాధానం :** పాఠశాలల్లో పారిశుద్ధ్యం కల్పన, పరిశుభ్రతా విద్య గరపడం టిఎస్‌సిలో ప్రధాన కార్యక్రమం. పాఠశాలల్లో పారిశుద్ధ్య కల్పనకు కేంద్ర ప్రభుత్వం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిష్పత్తిలో నిధులిస్తాయి.

- కేంద్ర ప్రోత్సాహకం రూ 24,500/ కు పరిమితం చేశారు. కొండలు, తదితర దుర్గమ ప్రాంతాలకు ఇచ్చే మొత్తం పరిమితి రూ. 26,950 ఒక్కో యూనిట్ ఖర్చు రూ. 35,000. కొండలు, దుర్గమ ప్రాంతాల యూనిట్ ఖర్చు రూ. 38,500/- అయితే ఇందులో మిగతా మొత్తాన్ని రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతం, గ్రామపంచాయతీలు, తల్లిదండ్రులు టీచర్ల సంఘాలు తమ సొంత వనరుల నుండి వెచ్చించవచ్చు.




**ప్రశ్న 13 : టిఎస్‌సిలో సామాజిక సముదాయ నిబంధన లేమిటి?**

**సమాధానం :** సామాజిక పారిశుద్ధ్య సముదాయం నిర్మాణమనేది టిఎస్‌సిలో ముఖ్యాంశం. పల్లెల్లో పేదల ఇళ్ళలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగినంత స్థలం లేనపుడు, అలాంటి సముదాయాల నిర్మాణ నిర్వహణ బాధ్యత తీసుకోవడానికి ప్రజలు ముందుకొచ్చినపుడు మాత్రమే ఇలాంటి సముదాయాలను నిర్మించాలి. ఇళ్ళలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణమే ముఖ్యలక్ష్యం. అలా వీలు కానపుడే సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి. భూమి లేని పేదలు, స్త్రీ, పురుషుల అంగీకారంతో వారికి ఆమోద యోగ్యమైన చోట ఇలాంటి పారిశుద్ధ్య కేంద్రాలు నిర్మించాలి. ఒక్కో సామాజిక సముదాయ నిర్మాణానికి గరిష్టంగా రూ. 2 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. వాటి నమూనాను జాతీయ పథక మంజూరు కమిటీ ఆమోదించాలి. వాటి ఖర్చును భారతప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, లబ్ధిదారులు 10 శాతం నిష్పత్తిలో భరించాలి. లబ్ధిదారుల తరపున ఆ మొత్తాన్ని పంచాయతీలు చెల్లించవచ్చు.

**ప్రశ్న 14 : అంగన్‌వాడీ మరుగుదొడ్లు ఒక్కోదానికి ఎంత ఖర్చుచేయాలి?**

**సమాధానం :** అంగన్ వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి టిఎస్‌సి పథకంలో భాగంగా కేంద్రం 70శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిష్పత్తిలో ఖర్చు భరిస్తాయి.

- అయితే ఒక్కో యూనిట్‌కు కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ 5,600కు (కొండలు, దుర్గమ ప్రాంతాల్లో రూ. 7 వేలకు) పరిమితం చేశారు. రూ. 8వేల ఖర్చుయ్యే యూనిట్‌కు, కొండ ప్రాంతాలలో రూ. 10 వేలకు పరిమితం చేశారు.

**అనువాదం: రాధాకృష్ణ**

# గ్రామీణ పేదలకు వరం - ఎన్ఆర్ఎల్ఎం

**జాతీయ గ్రామీణ జీవనోపాధుల ప్రచార బృందం (NRLM)**

**గ్రామీణ పేదల కోసం ఉద్దేశించిన సమగ్ర స్వయం ఉపాధి కార్యక్రమం 'స్వర్ణజయంతి గ్రామస్వరాజ్ గార్ యోజన'ను పునర్వవస్థీకరించి, 'జాతీయ గ్రామీణ జీవనోపాధుల ప్రచార బృందం'గా పేరు మార్చారు. పునర్వవస్థీకరించిన ఈ కార్యక్రమాన్ని నిర్ణీత కాలవ్యవధిలో, లక్ష్య ఫలితాల సాధన దృక్పథంతో ఆ దిశగా అమలుచేస్తారు. దేశంలో పేదరికం బహుముఖంగా వున్నందున ఆ సమస్య పరిష్కారానికి బహుముఖ దృక్పథాన్ని అమలు చేయవలసిన అవసరముంది. దేశంలో దారిద్ర్య నిర్మూలన కోసం పేదలను సంఘాలలో చేర్చి, వాటిని పటిష్టం చేయడం ద్వారా, బహుముఖ వ్యూహాన్ని అమలుచేయడం ద్వారా గ్రామీణ పేదల అవసరాలను తీర్చడమే జాతీయ గ్రామీణ జీవనోపాధుల బృందం లక్ష్యం.**

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో భారీ ఎత్తున పేదలకోసం అమలుచేస్తున్న ఉపాధి కార్యక్రమాలను పరిశీలించిన తర్వాత, పేదలను సమీకరించి, వారికి సంఘాలను ఏర్పరచడం ద్వారా, కడు నిరుపేద కుటుంబంతో సహా పేదకుటుంబాల స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా 6-8 సంవత్సరాలలో వారిని పేదరికం నుండి గట్టెక్కించవచ్చునని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అంచనాకు వచ్చింది.

పేదలు ఈ సంఘాలను స్వయంగా నిర్వహించుకోవడానికి తగిన సహాయ సహకార వ్యవస్థను ఏర్పరచడం ద్వారా, వారికి చిన్న, పెద్ద అవసరాల కోసం దఫదఫాలుగా రూ. 1,00,000లను అందుబాటులో వుంచడం ద్వారా పేదల పరిస్థితిని మెరుగుపరచవచ్చునని గ్రామీణాభివృద్ధి శాఖ భావిస్తోంది. ఒకసారి గ్రామీణ పేదకుటుంబాలను




సంఘాలలోకి సమీకరించి, సామర్థ్యాన్ని పెంపొందించి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) ను, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను, ఆరోగ్య, విద్యాసేవలను వారికి అందుబాటులోకి తెస్తే, పేదల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాల అమలు సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది.

పేదలు కడు సమర్థులని, పేదరికం నుండి బయటపడి, మరింత మెరుగైన, నాణ్యమైన జీవితం గడపాలని కోరుకుంటున్నారని జాతీయ గ్రామీణ జీవనోపాధుల బృందం (NRLM) గాఢంగా నమ్ముతున్నది. రాజకీయ, మత, ఆర్థిక, సాంఘిక, మానసికపరమైన అనేక సమస్యలు, అవరోధాల కారణంగా పేదల సామర్థ్యం వెలుగులోకి రాకుండా అణచివేతకు గురవుతోంది. పేదలను సంఘాలలోకి సమీకరించి, ఆ సంస్థలకు తామే యజమానులనే భావన కలిగిస్తేనే పేదలలో సహజసిద్ధమైన సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయి. ఆ దృక్పథానికి అనుగుణంగా జాతీయ గ్రామీణ జీవనోపాధుల బృందం రూపొందించిన అంశాలివే.

జాతీయ గ్రామీణ జీవనోపాధుల లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా అన్ని ప్రాంతాల పేదలను సంఘాలలోకి సమీకరించడం.

ఇలా సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల పల్లెలలో దారిద్ర్యరేఖకు దిగువన వున్న నిరుపేద కుటుంబాల నుండి కనీసం ఒక్కరిని ప్రత్యేకించి ఒక మహిళను స్వయం సహాయక బృందంలో సభ్యులుగా చేర్చుకుంటారు. అత్యంత నిరుపేదలు, బడుగు బలహీనవర్గాలకు చెందిన ఎస్.సి, ఎస్.టిలను, ఒక్కరే వున్న మహిళలను, అల్పసంఖ్యాక వర్గాలవారిని, అంగవైకల్యం గల కుటుంబాల నుండి స్వయం సహాయ బృందాలలోకి సభ్యులుగా చేర్చుకోవడానికి ప్రాధాన్యత ఇస్తారు.

- బలమైన ప్రజాసంఘాలను నిర్మించడానికై గ్రామపంచాయతీ నుండి జిల్లాస్థాయి వరకు స్వయం సహాయక బృందాల సమాఖ్యల (SHG) ఏర్పాటుకు జాతీయ గ్రామీణ జీవనోపాధుల బృందం (NRLM) ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. వీటికి తోడు జీవనోపాధి

బృందాలు, ఉత్పత్తి కంపెనీలు వంటి క్రిందిస్థాయి సంఘాలను కూడా (NRLM) ప్రోత్సహిస్తుంది.

- ఇంతేగాక లబ్ధిదారులందరికీ బ్యాంకు ఖాతాలను తెరవడం ద్వారానే గాక బ్యాంకింగ్ రంగం నుండి వారికి ఋణ సహాయం ఇప్పించడం ద్వారా పేదలందరినీ సార్వత్రిక ఆర్థిక సమ్మిళిత అభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే లక్ష్యాన్ని సాధించడానికి NRLM మరింత కృషి చేస్తుంది. ఆర్థిక సంస్థల నుండి ఆర్థిక సహాయం పొందడానికి వీలుగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటుచేసి, వాటిని పటిష్టం చేయడానికి కూడా తోడ్పడుతుంది.
- అధిక వడ్డీల రుణాల ఊబి నుండి పేదలు బయటపడేందుకు (తక్కువ వడ్డీ రుణాలు ఇప్పించడం ద్వారా)
- ఆహారం, ఆరోగ్యం, విద్య తదితర వినియోగ అవసరాలు తీర్చడానికి
- ఆదాయం పొందే ఆస్తులు సంపాదించడానికి జీవనోపాధి బృందం NRLM సహాయ పడుతుంది.

## సామర్థ్యం పెంపుదల శిక్షణ

లబ్ధిదారులు అదే విధంగా వివిధ సంఘాల భాగస్వాముల సామర్థ్యాన్ని పెంపొందించడం వారికి శిక్షణ ఇవ్వడమనేది ఎస్‌జిఎస్‌వై ముఖ్యాంశాలలో ఒకటి. ప్రస్తుతం ఒక్కో లబ్ధిదారుకు సామర్థ్యం పెంచడానికి, శిక్షణకుగాను రూ. 5 వేలు ఇస్తుండగా, ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకం కింద ఆ మొత్తాన్ని రూ. 7500 వరకు పెంచుతారు.

స్వయం ఉపాధి, వేతన ఉపాధిలో నైపుణ్యవృద్ధికిగాను సంస్థాగత ఏర్పాటుకై పల్లెల్లో దారిద్ర్యరేఖకు దిగువన వున్న యువకులకు అంకిత భావంతో శిక్షణ ఇచ్చేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థను దేశంలో జిల్లాకొక్కటి నెలకొల్పదలిచారు.

## రివాల్వింగ్ (చక్రనిధి) ఫండ్, పెంచిన రేట్లతో పెట్టుబడి సబ్సిడీ

లబ్ధిదారుల వినియోగ అవసరాలు తీర్చడం, ఆదాయ కల్పన







కార్యక్రమాలు చేపట్టడానికిగాను ఒక్కో స్వయం సహాయ బృందానికి ప్రస్తుతం ఇస్తున్న రూ. 10,000 చక్రనిధిని ఎస్‌బిఎస్‌వై పథకం కింద రూ. 15 వేలకు పెంచాలని తలపెట్టారు. సాధారణశ్రేణి (జనరల్) స్వరోజ్‌గారిలకు (స్వయం ఉపాధి) ఇచ్చే సబ్సిడీని రూ. 15 వేలకు, ఎస్‌సి, ఎస్‌టిలకు, వికలాంగులకు ఇచ్చే సబ్సిడీని రూ. 20 వేలకు పెంచదలచారు. ప్రస్తుతం ఎస్‌జిఎస్‌వై క్రింద ఈ శ్రేణుల స్వయం ఉపాధిదారులకు రూ. 7,500, ఎస్.సి, ఎస్.టి, వికలాంగులకు రూ. 10వేలు ఇస్తున్నారు. ఒక్కో స్వయం సహాయక బృందానికి రూ. 20 వేల సబ్సిడీ గరిష్టంగా రూ. 2.5 లక్షల వరకు సబ్సిడీ ఏది తక్కువైతే ఆ మొత్తం ఇస్తారు. ప్రస్తుతం ఎస్‌జిఎస్‌వై క్రింద ఒక్కో ఎస్‌హెచ్‌జికి తలసరి రూ. 10వేలు, గరిష్టంగా రూ. 1.25 లక్షలు, ఏది తక్కువైతే అది సబ్సిడీగా ఇస్తున్నారు.

## వడ్డీ సబ్సిడీ పథకం

ప్రస్తుతం పేద కుటుంబాలకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న ప్రతి రుణానికి వర్తించే కనీస వడ్డీరేటు, ఎస్‌హెచ్‌జిలకు వర్తింపజేసే 7 శాతం వడ్డీ మధ్య గల వడ్డీరేటు మొత్తాన్ని సబ్సిడీగా ఇవ్వాలని సంకల్పించారు. సకాలంలో ఋణాలు చెల్లించే వారికి ఈ వడ్డీ సబ్సిడీ ఇస్తారు. ఒక్కో వ్యక్తి రూ. లక్ష వరకు గల రుణానికి మాత్రమే ఈ వడ్డీ సబ్సిడీ వర్తిస్తుంది.

- జాతీయ గ్రామీణ జీవనోపాధుల కల్పన పథకం NRLM కింద జాతీయ స్థాయి నుండి ఉప జిల్లాస్థాయి వరకు వివిధ శ్రేణులకు అవసరమైన వృత్తిపర మద్దతు అందించాలని సంకల్పించారు.
- స్వయం సహాయక బృందాలకు (SHG) అందించే వృత్తిపర సహాయం బాహ్య, అంతర అనే రెండు రూపాల్లో వుంటుంది. బయట నుండి అందించే తోడ్పాటు రాష్ట్ర, జిల్లా, ఉపజిల్లా స్థాయిలలో అంకిత భావంతో కూడిన వృత్తిపర సంస్థల రూపంలో లభిస్తుంది. అంతర్గత మద్దతు స్వరూపమనేది గ్రామ, సమితి, జిల్లా స్థాయిలలో స్వయం సహాయక బృందాల (SHG) సమాఖ్యల

రూపంలో వుంటుంది. కొంత కాలవ్యవధిలో ఈ అంతర్గత స్వరూపం లేదా సహాయం అనేది ఆ సంస్థలకు మద్దతు అందించి, వాటి విధుల నిర్వహణకు తోడ్పడుతుంది.

## ప్రత్యేక ప్రాజెక్టులు

ప్రస్తుతం ఎస్‌జిఎస్‌వై కింద ప్రత్యేక ప్రాజెక్టులకు 15 శాతం నిధులు కేటాయించే వీలుంది. ఇకపై ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పథకం క్రింద ప్రత్యేక ప్రాజెక్టులకు 20 శాతం నిధులు కేటాయించే అవకాశం కల్పించాలని ప్రతిపాదించారు. ఇందులో ఉపాధి కల్పనకు అవసరమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసే ప్రత్యేక ప్రాజెక్టులకు 15 శాతం, వినూత్న ప్రాజెక్టులకు 5 శాతం నిధులు కేటాయిస్తారు. ఈ 15 శాతంలో సగం ఆయా రాష్ట్రాలలో అంతర జిల్లా వృత్తి నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు, తద్వారా ఉపాధి కల్పనకు కేటాయిస్తారు. మిగిలిన మొత్తాన్ని అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల కోసం కేంద్రం వద్ద అట్టిపెడతారు.

- పేదల ఆర్థిక, ఆర్థికేతర అంశాలను, పరిగణనలోకి తీసుకుని రెండింటికీ వర్తించేలా జీవనోపాధి వ్యవస్థను మెరుగుపరచడానికి ఎన్‌ఆర్‌ఎల్‌ఎం సమగ్ర దృక్పథాన్ని అలవరచుకోవలసి వుంది.
- గ్రామీణ పేదలకు వేతనం, కూలిపని, వ్యవసాయం, పశుపోషణ, సేవలు, వ్యాపారం, వృత్తిపరమైన పనుల వంటి వ్యవసాయేతర కార్యకలాపాల ద్వారా ప్రధానంగా జీవనోపాధి లభిస్తుంది. ఎన్‌ఆర్‌ఎల్‌ఎం పేదలకు సుస్థిర జీవనోపాధుల వృద్ధికి, కీలకమైన జీవనోపాధుల విలువ వృద్ధికి తోడ్పడేలా తన కార్యకలాపాలు సాగిస్తుంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేసిన సుస్థిర వ్యవసాయ కార్యక్రమం సాధించిన సత్ఫలితాలను ఉత్తమ ఉదాహరణగా తీసుకోవచ్చు. ఆంధ్రలో ఐదేళ్ళ కాలంలోనే స్వయం సహాయక బృందాలు (SHG) 18 లక్షల ఎకరాల భూమిని మెరుగైన పద్ధతిలో సాగులోకి తేగలిగాయి.
- జీవనోపాధులను సమగ్ర దృష్టితో పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. విద్య, ఆరోగ్యం, బీమా తదితర అంశాలను అందులో







చేర్చాల్సి ఉంటుంది. ఇతర మంత్రిత్వ శాఖలు/విభాగాలు చేపట్టే ఇతర కార్యకలాపాలతో కలిపి వీటిని అమలు చేయవలసి ఉంటుంది. తద్వారా గ్రామీణ పేదలు ప్రాణాలు, ఆరోగ్యం, ఆస్తులు కోల్పోకుండా, ఆ సేవలు వారికి వర్తించేలా సమన్వయ పూర్వక ప్రయత్నాలు చేయడానికి వీలవుతుంది.

- ఎన్‌ఆర్‌ఎల్‌ఎం ఈ క్రింది సంస్థలతో భాగస్వామ్యం కలిగి వుంది.
- పౌర సమాజ సంస్థలు
- పరిశ్రమలు
- విద్యాసంస్థలు
- ఇతర వనరుల సంస్థలు

## ఆయా రాష్ట్రాల నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికలలో రాష్ట్రాల భాగస్వామ్యం లేదా పాత్ర

దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ రూపాలలో వున్న దారిద్ర్యాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రాలు తమ అభివృద్ధి ప్రణాళికల స్థాయి ఆధారంగా దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలను రూపొందించుకోవడానికి మరింత వెసులుబాటు కల్పించాలని ప్రతిపాదించారు. దారిద్ర్యంలో వైవిధ్యానికి అనుగుణంగా రాష్ట్రాలు తమ అభివృద్ధి స్థాయి, సామర్థ్యం ప్రాధాన్యతలు తమకు లభ్యమయ్యే వనరులను బట్టి దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు అమలుచేసే స్వేచ్ఛను కల్పించాలని సంకల్పించారు. అమలులో నాణ్యత తగ్గకుండా వుండటానికి, రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయడానికిగాను వచ్చే ఏడేళ్ళలో దశలవారీగా దారిద్ర్య నిర్మూలన పథకాలను అమలు చేయాలని ఎన్‌ఆర్‌ఎల్‌ఎం ద్వారా ప్రతిపాదించారు. జీవనోపాధుల కార్యక్రమాల అమలుకై తగిన మార్గదర్శకాలను, అవసరమైన సాంకేతిక సహాయాన్ని రాష్ట్రాలకు అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తలపెట్టింది.

**అనువాదం: టి. నర్మద**

# బి.ఆర్.జి.ఎఫ్. పరిధిని విస్తరించాలి

**భారతదేశ ప్రభుత్వం ప్రణాళికా సంఘం సూచనల మేరకు, దేశంలోని రాష్ట్రాలలో ప్రాంతీయ అసమానతలు తగ్గించే నిమిత్తం ప్రతి రాష్ట్రంలో జిల్లాల మధ్య ఆర్థిక వ్యత్యాసం తగ్గించి, వెనుకబడిన జిల్లాలు త్వరితగతిన అభివృద్ధి చెందటానికి 2006-07లో 'వెనుకబడిన ప్రాంతాల నిధులు' (బి.ఆర్.జి.ఎఫ్) పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల మధ్య సమన్వయం కోసం ప్రతి రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలను గుర్తించి, వాటికి అదనపు నిధులు సమకూరుస్తోంది. ఈ నిధులను ఈ క్రింది అంశాల కోసం వ్యయం చేయవచ్చు.**

1. మౌలిక సదుపాయాల మధ్య అంతరాన్ని తగ్గించి, మెరుగు పర్చటానికి,
2. పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సామర్ధ్యాలు పెంపొందించటానికి,
3. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందిని అవసరాల నిర్ణయీకరణలో, ప్రణాళికీకరణల అమలులో, మూల్యాంకనంలో భాగస్వాములు చేయటానికి.
4. వివిధ ప్రభుత్వాంగాలు, శాఖల నైపుణ్యత, సామర్ధ్యం పెంచుతూ, స్థానిక పాలనలో కలిగే లోటును భర్తీ చేయటానికి, భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం.

వెనుకబడిన జిల్లాల వర్గీకరణ, నిధుల మంజూరు, నిధులు ఖర్చు చేసే విధాన రూపకల్పన పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధి లేదా నియంత్రణలో ఉంటుంది. 11వ ప్రణాళికా సంఘం సూచనల మేరకు రాజ్యాంగంలోని 9 వ భాగంలోని నిబంధన 243 జి ప్రకారం గ్రామస్థాయిలోను, 243 డబ్ల్యు, 2432 డి ప్రకారం మండల, జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందించి, ఈ నిధులు వినియోగించారు.

అయితే ఇంతటి ఉన్నతమైన కార్యక్రమాన్ని అమలు చేసేటపుడు ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో వస్తున్న మార్పును గమనిస్తూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వెనుకబడిన జిల్లాలను గుర్తించాల్సి ఆవశ్యకత ఉంది. ఈ ప్రక్రియను ప్రతి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదించవలసి ఉంది.

సాధారణంగా జిల్లాలు లేదా ప్రాంతాల వెనుకబాటు తనాన్ని కొన్ని సాంఘిక, ఆర్థికాంశాలను పరిణగలోనికి తీసుకొని నిర్ణయించడం లేదా అంచనా వేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఆ ప్రాంతంలో లేదా జిల్లాలో నివసిస్తున్న గ్రామీణ ప్రజల శాతం, ప్రజలలో అక్షరాస్యత, విద్య, వైద్య స్థాయిలు, ఉద్యోగవకాశాలు, ఎస్.సి, ఎస్.టి, బి.సి కులాల ప్రజల శాతం, తలసరి ఆదాయ వ్యయాలు, వ్యవసాయరంగంపై ఆధారపడుతున్న శాతం, వ్యవసాయ ప్రాంత శ్రామికుల శాతం, త్రాగు, సాగునీటి సదుపాయాల స్థాయికి సంబంధించిన ఇతర పరిస్థితులు లేదా సూచికలను పరిగణలోనికి తీసుకొని, దానినిబట్టి వెనుకబడిన జిల్లాలను గుర్తించడం జరుగుతుంది.

ఈ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ అవసరం కొద్దీ చేసే సూచనల మేరకు, వీలైనంత వరకు కేంద్ర ప్రభుత్వం స్వీకరించి అమలు చేయ గలుగుతుంది. ఈ విషయాలన్ని చర్చించడానికి ప్రధాన కారణం ఏమంటే, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 13 జిల్లాలను బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాలుగా గుర్తించడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న 10 జిల్లాలలో హైదరాబాదు మినహా మిగిలిన 9 జిల్లాలను, రాయలసీమ ప్రాంతంలో 4 జిల్లాలలో కడప తప్ప మిగిలిన మూడు జిల్లాలను, కోస్తా ఆంధ్రప్రాంతంలోని 9 జిల్లాలలో ఒక్క విజయనగరం జిల్లాను వెనుకబడిన జిల్లాలుగా 2006-07లో గుర్తించారు.

కానీ, మారుతున్న పరిస్థితులను బట్టి, మరికొన్ని వెనుకబడిన జిల్లాలను గుర్తించి వాటిని బి.ఆర్.జి.ఎఫ్ లిస్టులో కలపడం, లేదా అభివృద్ధి చెందిన జిల్లాలను బి.ఆర్.జి.ఎఫ్ లిస్టు నుండి తీసివేయడం వంటి మార్పు చేయవలసి ఉంటుంది. అదనంగా జిల్లాలను గుర్తించి, నిధులు సమకూర్చడమే ఉత్తమమైన మార్గంగా మనం చెప్పవచ్చు.

తెలంగాణా ప్రాంతంలో ఉన్న 9 బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాల్లో రంగారెడ్డి జిల్లా ఒకటి. ఈ మధ్యకాలంలో ఈ జిల్లాలో అనేక సాంఘిక, ఆర్థిక మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాదు నగరం ఈ జిల్లాలో అంతర్భాగంగా ఉండడం, హైదరాబాదు నగరం, మహా నగరంగా విస్తరించడం వల్ల రంగారెడ్డి జిల్లా రూపురేఖలు చాలా వరకు మారాయి.

ఈ జిల్లాలో ఆర్థిక పరిస్థితులు, కోస్తా ఆంధ్రాలోని అనేక జిల్లాల్లో కన్నా మెరుగుగా ఉన్నాయి. ముఖ్యంగా కోస్తా ఆంధ్రప్రాంతంలోని శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సాంఘిక-ఆర్థిక పరిస్థితులు, రంగారెడ్డి జిల్లాతో పోల్చినపుడు ఆ మూడు కోస్తా జిల్లాలు వెనుకబడి ఉన్నాయన్నది స్పష్టమవుతుంది.

ఒక జిల్లా వెనుకబాటుతనం ఆ జిల్లాలో నివసిస్తున్న గ్రామీణ ప్రాంత జనాభా శాతంపై, ఎస్.సి., ఎస్.టి. జనాభా శాతంపై ఆధారపడి ఉంటుంది. రంగారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంత జనాభా మొత్తం జిల్లా జనాభాలో 17.70 శాతం మాత్రమే ఉండగా, శ్రీకాకుళంలో 23.58 శాతం, ప్రకాశంలో 27.17 శాతం, నెల్లూరులో 21.77 శాతంగా ఉంది. ఎస్.సి., ఎస్.టి జనాభా విషయంలో రంగారెడ్డి జిల్లాలో 18.64 శాతం కాగా, ప్రకాశంలో 24.05 శాతం, నెల్లూరులో 31.08 శాతం ఉంది. గ్రామ పంచాయితీల సంఖ్య కూడా శ్రీకాకుళంలో 1107, ప్రకాశంలో 1041, నెల్లూరులో 1961 కాగా, రంగారెడ్డి జిల్లాలో తక్కువగా 705 మాత్రమే ఉన్నాయి. మండలాల సంఖ్యలో చూస్తే, రంగారెడ్డి జిల్లాలో 33 ఉండగా, శ్రీకాకుళంలో 52, ప్రకాశంలో 56, నెల్లూరులో 46 మండలాలున్నాయి.

పంచాయితీల సంఖ్యను బట్టి, సర్పంచుల సంఖ్య, వార్డు మెంబర్ల సంఖ్య, మండలాల సంఖ్యను బట్టి మండలాధ్యక్షుల సంఖ్య, మండల ప్రాదేశిక అభ్యర్థుల సంఖ్య కూడా శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో, రంగారెడ్డి జిల్లాలో కన్నా ఎక్కువగా ఉన్నాయి. ఎమ్.ఎల్.ఎ. నియోజక వర్గాల సంఖ్యకూడా శ్రీకాకుళంలో 12, ప్రకాశంలో 13, నెల్లూరులో 11 ఉండగా, రంగారెడ్డి జిల్లాలో కేవలం 6 మాత్రమే ఉన్నాయి.

ఆర్థిక స్థితిగతులను పరిశీలించినట్లయితే, రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం, తలసరి వ్యయం, శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకన్నా ఎక్కువగా ఉంది. రంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీ తలసరి ఆదాయం రూ.170.06 కాగా, శ్రీకాకుళంలో 110.70, ప్రకాశంలో 148.92, నెల్లూరులో 155.61 రూపాయలు మాత్రమే ఉంది. (2004-05), రంగారెడ్డి జిల్లాలోని గ్రామ పంచాయితీల తలసరి వ్యయం రూ. 239.96



Sthanka_BW April.indd 29 31/03/11 1:31 PM

కాగా, శ్రీకాకుళంలో రూ. 84.36 ప్రకాశంలో రూ.125.64, నెల్లూరులో రూ.125.00 మాత్రమే ఉంది (2004-05).

మొత్తం ఆంధ్రప్రదేశ్ ఎపిజిడిపిలో రంగారెడ్డి జిల్లా జిడిడిపి 5.62 శాతం ఉండగా, శ్రీకాకుళం జిడిడిపి 2.44 శాతం, ప్రకాశం 3.69, నెల్లూరు 3.53 శాతం మాత్రమే ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయితీల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, రాష్ట్రం ఆదాయంలో ఎక్కువ శాతం కలిగి ఉండటానికి కారణం, తలసరి ఆదాయం జిల్లాలో ఎక్కువగా ఉండటం. శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో జిల్లా ఆదాయం శాతం తక్కువగా ఉండడానికి కారణం, తలసరి ఆదాయం తక్కువగా ఉండడం. అనగా రంగారెడ్డి జిల్లా కన్నా, శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు వెనుకబడి ఉన్నాయి అనేది స్పష్టమవుతుంది.

సగటు కుటుంబ వ్యవసాయ సాగు కమతం, పరిమాణం రంగారెడ్డి జిల్లాలో 1.49 ఎకరాలుండగా, శ్రీకాకుళంలో కేవలం 0.71 ఎకరాలు, ప్రకాశంలో 1.34 ఎకరాలు, నెల్లూరులో 1.10 ఎకరాలుగా మాత్రమే ఉంది. ఎస్.సిలు, ఎస్.టిల కుటుంబాలలో కుటుంబ వ్యవసాయ సాగు కమతం పరిమాణం శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలను, రంగారెడ్డి జిల్లాలతో పోల్చినప్పుడు ఇంకా తక్కువగా ఉంది. వ్యవసాయాధారిత ఆదాయం, కమతం సగటు పరిమాణంపై ఆధారపడుతుందనేది పరిశోధనలలో తేలిన అంశం.

కమతం నుండి వచ్చే సగటు ఆదాయం పరిశీలిస్తే, ఉపాంత, చిన్న, అతి పెద్ద కమతాల నుండి వచ్చే సగటు ఆదాయం తక్కువగాను, మాధ్యమిక పరిమాణం గల కమతం, సగటు ఆదాయం ఎక్కువగా ఉంటుంది. అనగా, మొత్తం కమతాల శాతంలో ఉపాంత కమతాల శాతం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో సగటు కమతపు ఆదాయం అతి తక్కువగాను, మాధ్యమిక పరిమాణం గల కమతాల శాతం ఎక్కువగా ఉన్నప్పుడు జిల్లాలో వ్యవసాయం నుండి ఆదాయం ఎక్కువగా ఉంటుంది. దీని నుండి మనం అర్థం చేసుకొనవలసిందేమంటే, ఎక్కువ శాతం ఉపాంత కమతాల శాతం కలిగిన జిల్లాను వెనుకబడిన జిల్లాగా మనం గుర్తించవచ్చు.

రంగారెడ్డి జిల్లాలో మొత్తం కమతాలలో ఉపాంత కమతాల శాతం 51.82 గా ఉంటే, శ్రీకాకుళంలో 71.19 శాతం, ప్రకాశంలో 55.89 శాతం, నెల్లూరులో 65.99 శాతం ఎక్కువగా ఉన్నాయి. అనగా పేర్కొన్న మూడు జిల్లాలను రంగారెడ్డి జిల్లాతో పోల్చినపుడు, శ్రీకాకుళం, ప్రకాశం నెల్లూరు జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా మనం చెప్పవచ్చు.

ప్రధాన వృత్తులపై ప్రజలు ఆధారపడడాన్ని బట్టి, కూడా ఒక జిల్లా వెనుకబాటుతనాన్ని లేదా అభివృద్ధి స్థాయిని నిర్ణయించవచ్చు. వెనుకబడిన జిల్లాలు వ్యవసాయ రంగం, అనుబంధ వృత్తులపై ఎక్కువ ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న జిల్లాలు లేదా చెందిన జిల్లాలు పారిశ్రామిక, సేవల రంగాల వృత్తులపై ఆధారపడతాయి. దీనిని ఈ నాలుగు జిల్లాల మధ్య మనం గమనించినట్లయితే, రంగారెడ్డి జిల్లాలో మొత్తం శ్రామికులలో వ్యవసాయదారుల శాతం 21.56 కాగా, శ్రీకాకుళంలో 26.83 శాతం, ప్రకాశంలో 27.53 శాతం ఎక్కువగా నమోదుకాగా, నెల్లూరులో కొంచెం తక్కువగా 19.24 శాతం నమోదు అయింది. వ్యవసాయ కూలీల శాతం రంగారెడ్డి జిల్లాలో 16.75, శ్రీకాకుళంలో, ప్రకాశంలో, నెల్లూరులో ఎక్కువగా 36.54 శాతం, 39.05 శాతం, 38.81 శాతంగా వరుసగా నమోదు అయినాయి.




ఉపాంత శ్రామికుల శాతం కూడా రంగారెడ్డి జిల్లాలో (1.73 శాతం) కన్నా శ్రీకాకుళం (3.31 శాతం), ప్రకాశంలో (2.30 శాతం), నెల్లూరులో (2.26 శాతం) ఎక్కువగా నమోదు అయింది. అనగా, పనిదినాలు తక్కువగా ఉన్న కూలీల సంఖ్య ఎక్కువగా ఉంది అని అర్థం.

షెడ్యుల్డు కులాల మధ్య ప్రధాన వృత్తులపై ఆధారపడిన వారిని పరిశీలించినట్లయితే, వ్యవసాయదారులు అతి తక్కువగాను, వ్యవసాయ కూలీలుగా చాలా ఎక్కువ మంది జీవిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో షెడ్యూల్డు రైతులు 21.21 శాతం ఉండగా, వ్యవసాయ కూలీలుగా 38.74 శాతం మంది ఉన్నారు. శ్రీకాకుళంలో షెడ్యూల్డు కులాల మధ్య రైతులు 7.33 శాతం ఉండగా, వ్యవసాయ కూలీలుగా 63.93 శాతం మంది ఉన్నారు.

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కూడా అదే విధంగా షెడ్యూల్డ్ కులాలలో ప్రధాన వృత్తులపై ఆధారపడిన వారి మధ్య వ్యవసాయదారుల శాతం తక్కువగాను, వ్యవసాయ కూలీల శాతం ఎక్కువగాను ఉంది. అనగా వ్యవసాయ భూమి గలవారు చాలా తక్కువగాను, భూమిలోని నిరుపేదలు చాలా ఎక్కువగా ఉన్నారని అర్థమవుతుంది.

షెడ్యుల్డు తెగల మధ్య కూడా అదే విధంగా రంగారెడ్డి జిల్లాలతో పోల్చినప్పుడు, శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వ్యవసాయ కూలీలుగా ఉన్నవారి శాతం చాలా ఎక్కువగా ఉంది. అనగా భూమి లేని నిరుపేదల సంఖ్య ఎక్కువగా ఉంది.

పైన ఉదహరించిన ప్రమాణికాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని, రంగారెడ్డి జిల్లా కన్నా కోస్తా ఆంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు వెనకబడి ఉన్నాయని అర్థమవుతుంది. కాబట్టి 'వెనుకబడిన జిల్లాల అభివృద్ధే' ప్రధాన ఉద్దేశంగా ప్రవేశపెట్టిన బి.ఆర్.జి.ఎఫ్ పథకంలో ఈ వెనుకబడిన జిల్లాలను చేర్చడం ద్వారా, ప్రాంతీయ అసమానతలను తొలగించవచ్చు.

పేదరికాన్ని కొంతవరకు నిర్మూలించవచ్చు. కావున శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాలుగా గుర్తించాల్సిందిగా, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపటం ద్వారా, వాటిని బి.ఆర్.జి.ఎఫ్ జిల్లాలుగా గుర్తించటం ద్వారా కొంతవరకు సమానత్వం, సామాజిక న్యాయం సాధించవచ్చు.

***- డా॥ బి. నాగేశ్వరరావు,***

*రీసెర్చి అసోసియేట్ సి.డి.పి.ఎ, అపార్డ్*



Sthanka_BW April.indd 30 31/03/11 1:31 PM

# మహనీయుల చతురోక్తులు

*– పోలాప్రగడ సత్యనారాయణమూర్తి*

## మాటలకి మనస్సు చిగురిస్తుంది

**ఒకప్పుడు విశ్వనాథ, దేవులపల్లి వంటి దిగ్గంతులు సభ్యులుగా వుండే సాహితీ సమితికి, దాదాపు 50 ఏళ్ళు అవిచ్ఛిన్నంగా సభాపతిగా వ్యవహరించి, నాటి సాహిత్యోపాసకులకందరికీ అన్నగారుగా, నవ్యాంధ్ర సాహిత్యోద్యమానికే పెద్ద దిక్కుగా గౌరవించబడే శ్రీ తల్లావఝ్ఝల శివశంకరస్వామిగారు ఎంతో చమత్కారీ, మరెంతో చతుర వచోవిలాస ప్రవీణులూను.**

ఆయనోమారు రెండు మూడు రోజులు వరుసగా ఉపన్యాసాలు ఇవ్వవలసి వచ్చి, ఓ యువతీ మండలికి వెళ్ళారు. ఆ మండలి అధ్యక్షురాలు ప్రసిద్ధురాలైన వ్యక్తే. పైపెచ్చు యాభయి అరవై యేళ్లు పైబడి జుట్టు సగం సగం తెల్లబడిన వృద్ధమూర్తి. వితంతువు కూడా కావడం వల్ల నిరాడంబరమైన చీరా, జాకెట్టు వేసుకుని, సాదా సీదాగా తయారయి ఎదురువచ్చి, శివశంకరస్వామిగారికి తనను తాను పరిచయం చేసుకుంది.

చూడగానే వృద్ధమూర్తిలా కనిపిస్తోంది ఆమె. అయినా, శివశంకరులకి ఒక కొంటె ఆలోచన వచ్చింది. "ఏమిటీ మీరా? మీ పేరు విని మీరేదో ముసలివారనీ యాభయి అరవై యేళ్ళు వుంటాయనీ, జుట్టు నెరసిపోయి వుంటుందనీ అనుకున్నాను. భలేవారే! మీకు పట్టుమని ముప్పయి ఏళ్ళ కంటే ఎక్కువ వుండవు, ఇంత చిన్నవారన్నమాట మీరు?" అన్నారు.

అంతే. మర్నాడు మీటింగ్‌కి ఆమె జుట్టుకి రంగువేసుకుని రంగు పువ్వుల వాయిల్ చీర కట్టుకుని నిజంగా ముప్పయి ఏళ్ళ ఆవిడలా ముస్తాబయి వచ్చింది. శివశంకరుల కంటి చివర కొంటెతనం మెరిస్తే, పక్కనే వున్న మొక్కపాటి వారు, "మా బావగారి కబుర్లకి గెడకర్రలు కూడా చిగురిస్తాయి" అంటూ ముసి ముసిగా నవ్వుకున్నారు.

## వాఙ్మయమూర్తుల వాక్చాతుర్యం

**నోరి నరసింహశాస్త్రిగారు నాటికలూ, నవలలూ, ముఖ్యంగా చారిత్రక నవలలు వ్రాశారు. ప్రసిద్ధమైన కవితలూ, కావ్యాలే వ్రాయలేదు. అందువల్ల ఆయన్ని నవలాకారునిగానే కాని, కవిగా ఎవరూ పరిగణించేవారు కాదు.**

ఆ కారణంగానే ఓ మారు ఏలూరు సాహిత్యమండలిలో శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి గారి అధ్యక్షతన జరిగే కవి సమ్మేళనంలో శ్రీ నోరివారిని చేర్చడం దగ్గర సందేహం వచ్చింది. గరికిపాటి మల్లావధానిగారు "నోరి కవి గాదు. అందువల్ల కవి సమ్మేళనంలో ఆయన్ని చేర్చకూడదు"అని అడ్డుపడ్డారు.

ఆ వార్త ఒంగోలులో వున్న శ్రీ తల్లావఝ్ఝల శివశంకరస్వామికి తెలిసింది. ఆయనకి కోపం వచ్చింది. నోరి నరసింహశాస్త్రి గారు శివశంకరస్వామిగారికి ఆప్తులు. పైగా ఆయన సాహితీ సమితి అధ్యక్షులూ, నోరివారు కార్యదర్శీను. ఇద్దరి అనుబంధమూ దృఢతరమైనది. అందువల్ల శివశంకర స్వామి "ఎంతైనా మా నోరి, గరికపాటి చెయ్యకపోడు" అన్నారు.

ఆ కబురు మళ్ళీ ఎవరో గరికపాటి వారికి చేరవేశారు.

"నిజమే కావచ్చు - కాని గరికని తక్కువగా అంచనా వెయ్యడం మంచిదికాదు - గరిక చాలా పదును. కత్తికంటే వాడి ఎక్కువ - నోరుకి ప్రమాదం తొందరపడితే నాలిక తెగవచ్చు. దవడలకి గాయం కావచ్చు" అన్నారు గరికపాటి మల్లావధానిగారు.

ఆ మాట తర్వాత నోరివారికీ చేరింది. శివశంకర స్వామిగారికీ తెలిసింది. అయితే వారూ, మీరూ నవ్వుకున్నారే కాని, కోపం తెచ్చుకోలేదు - అదీ అనాటి సాహితీమూర్తుల సంస్కారం.

## చెప్పు సంగతి చెప్పు

**ప్రముఖ సినీ రంగస్థల నటుడు శ్రీ పి.జె. శర్మ, ప్రసిద్ధ కవి, విమర్శకుడు ఆరుద్ర, మహాకవి శ్రీశ్రీ - వీరు ముగ్గురూ సమీప కబుర్లలో శ్రీశ్రీకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన సంగతి చెప్పారు శ్రీ శర్మ.**

పాతిక ముప్పయియేళ్ళ క్రితం సంగతి.

మంచి నడి ఎండలో, మద్రాసు పాండీ బజారులో కాళ్ళకి చెప్పులు లేకుండా గబగబా నడిచి వెళుతున్నారు శ్రీశ్రీ. ఎదురుగుండా పేరడీకింగ్ శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి వచ్చారు. పలకరింపులూ కుశల ప్రశ్నలూ అయ్యాయి. కాలుతున్న కాళ్ళని మాటిమాటికి మారుస్తూ అస్థిమితంగా వున్నారు శ్రీశ్రీ. ఏమిటిది? అనుకొని కాళ్ళకేసి చూశారు. జలసూత్రం. శ్రీశ్రీ కాళ్ళకి చెప్పులు లేవు.

చాలా నొచ్చుకొని "ఏవిటిది శ్రీనివాసరావు గారూ! ఏవైనా ఇబ్బందుల్లో వున్నారా? లేకపోతే కాళ్ళకి చెప్పుల్లేకపోవడం ఏమిటి? యదార్థ పరిస్థితి నాకు చెప్పండి" అన్నారు శాస్త్రి.

"చెప్పుకొనుట కేమున్నది?" అంటూ "చెప్పడానికీ, చెప్పుకొనుక్కోడానికీ ఏమీ లేదు" అని చమత్కరించి, చిరునవ్వు నవ్వి, వేళ్ల మధ్య వెలుగుతూన్న సిగరెట్టు ఒక్కమారు పీల్చి ముందుకి అడుగేశారు శ్రీశ్రీ.

## అట్లయితే అట్లే కానీండి !

**ప్రసిద్ధ నట శేఖరుడు శ్రీ పిజె. శర్మగారు ఒకసారి బాపట్ల వచ్చి రెండు మూడు రోజులు వున్న సందర్భంలో రోజా కబుర్లలో ఎన్నో సంగతులు దొర్లాయి. మూకీ చిత్రాల ఉంచి టాకీ సినిమాల వరకూ, నాగయ్యగారి నుంచి నగేష్ వరకూ, బాబా కిళ్ళీల నుంచి బాబయ్య హోటల్ ఇడ్లెన్ల వరకూ.**

"ఇడ్లెన్ల కబుర్లు వచ్చి, శ్రీశ్రీ కి ఇడ్లెన్లంటే బలే ఇష్టం. మేం అందరం ఎవరం ఎన్ని రకాల టిఫెన్లు తింటున్నా శ్రీశ్రీ మాత్రం ఇడ్లెను తప్ప మరొహటి ముట్టుకొనేవాడు కాడు. ఈ సంగతి ఫిల్మ్ ఇండస్ట్రీలోని వాళ్ళందరికీ తెలుసు. అందుకే "శ్రీశ్రీ ఇవేం తినరు. ఆయనకి మెత్తని దూదుల్లాంటి వేడి వేడి ఇడ్లీలు తెండి అని పురమాయించేవారు. నిర్మాతలైనా, డైరెక్టర్లయినా" అంటూ శర్మగారీ సంగతి చెప్పారు.

ఆ రోజుల్లో, పాటల రిహార్సల్స్ ఎక్కువగా సంగీత దర్శకుల ఇళ్ళల్లోనే జరిగేవి. ఓ రోజున చలపతిరావుగారింట్లో రిహార్సల్ జరుగుతోంది. శ్రీశ్రీ వస్తారని ఎవరూ అనుకోలేదు. అందుకే ఇడ్లీ ప్రయత్నం చెయ్యలేదు. అనుకోకుండా శ్రీశ్రీ వచ్చారు. టిఫెన్ పెట్టేటప్పుడు చలపతిరావుగారు "శ్రీ శ్రీ గారూ, ఇడ్లీల్లేవు. మరి, అట్లు ఉన్నాయి" అన్నారు. వెంటనే శ్రీశ్రీ "అట్లే కానీండి" అన్నారు, అందర్నీ నవ్వుల్లో ముంచేస్తూ.

☆



Sthanka_BW April.indd 26 31/03/11 1:31 PM

# ఉపాధి హామీ పథకంతో తీరిన చిరకాల కోరిక






**కడప జిల్లాలోని సుండుపల్లి మండలం ఇతని నివాసం. ఒక సన్నకారు రైతు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలిపనికి వెళుతుంటాడు.**

3 ఎకరాల పొలం ఉంది. వ్యవసాయం చేయడానికి కూడా స్థోమత లేదు. నీటి వసతి ఉండటంవల్ల తనకున్న 3 ఎకరాలలో, ఉపాధి హామీ పథకంలో మామిడి మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకున్నాడు. పథకం ద్వారా ఇచ్చిన 210 మొక్కలను నాటి అన్నింటినీ బ్రతికించుకొన్నాడు. ఈ విధంగా ఉపాధి హామీ పథకం వారు ఇచ్చిన మామిడి మొక్కలతో పాటు, నాటుకోవటానికి గుంతలను తీయించుకొని, మూడు సేంద్రీయ ఎరువుల తయారీ గుంతలను తీసుకున్నాడు. ఎరువులను ఉచితంగా పొంది మామిడి మొక్కలను వాడాడు. చుట్టూ జీవ కంచెను ఏర్పరుచుకున్నాడు. ప్రస్తుతం, అంతరపంట సాగుచేసుకుంటూ, డ్రిప్ వసతిని ఏర్పరచుకుంటున్నాడు. ఇలా ఇన్ని ఉపయోగాలను ఉపాధిహామీ పథకం నుండి పొంది తన ఆనందాన్ని క్రింది విధంగా తెలియచేస్తున్నాడు.

"నా మటుకు నేనయితే, మామూలు పంట వేయటానికి ఆర్థిక స్థోమత చాలక, పొలాన్ని బీడుగా వదిలేశాను. ఇతర పంటలు వేస్తే సరియైన దిగుబడిరాక నష్టపోయేవాడిని. అలాంటిది ఉద్యానవన పెంపకం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో, మామిడితోటను పెంచాలన్న నా చిరకాల కోరికను నిజం చేసుకున్నాను. కూలీ మాత్రమే అయిన నాకు, ఈ పథకం ద్వారా ఒక చిన్న రైతుగా ఎదగగలిగాను. ఈ పథకమే తోడు లేకుంటే మామిడి మొక్కలు పెంచాలన్న నా కోరిక తీరేదేకాదు. పథకం నుండి 210 మొక్కలు నాటుకోవటానికి గుంతలు, ఎరువుల గుంతలు, ఎరువులు, అంతర పంటలసాగుకై ఆర్థిక సహాయంతో పాటు, డ్రిప్ సౌకర్యంకూడా అన్నీ ఉచితంగా పొందగలుగుతున్నాను. మాలాంటి నిరుపేద కూలీలకు, రైతులకు ఈ పథకం చేయూత ఇచ్చి, మాలో ఆత్మధైర్యం కలిగించింది. ఈ కరువుకాలంలో అడిగిన వారందరికీ నిరంతరంగా ఈ పథకం నుండి పనులు కల్పిస్తున్నారు. నావరకు ఈ పథకంతో చాలా లబ్ధి పొందాను. అందుకుగాను ఉపాధి హామీ పథకానికి నా కృతజ్ఞతలు అని తెలిపారు.

### ఒండ్రు మట్టితో కొండంత లాభం

కడప జిల్లా సుండుపల్లి మండలంలోని మాచిరెడ్డిగారి పల్లెలోని కూలీలు, రైతులు కొందరు, వారి వారికి ఉండే 2 లేక 3 ఎకరాల భూమి సారవంతంగా లేక ఏ పంటవేసినా, కనీసం దిగుబడి కూడా రాక నష్టపోయేవారు. డిశంబరు 2007 నెలలో ఈ పథకం నందు "Desilting and silt application for SC / ST lands" నందు పనిని చేపట్టి ఒండ్రుమట్టిని యస్.టి.రైతుల పొలాలకు తోలటం జరిగింది.

వావిల్ల వొడ్డు గ్రామం దగ్గరలోని రెడ్డిచెఱువు వద్ద ఈ పనిని చేపట్టి ఒండ్రుమట్టిని యస్.టి. పొలాలకు తోలుకున్నారు. ఈ పనికి గాను 26 మంది కూలీలతో 632 పని దినాలు కల్పిస్తూ, కూలీలుగా కూలిపని, రైతులుగా చేనులకు మట్టిని తోలుకోవడం, ఇలా రెండు విధాలుగా లబ్ధిపొందిన కూలీలలో, సన్నకారు యస్.టి. రైతులలో ఒకరైన ప్రమీల గారి అభిప్రాయం క్రింద పేర్కొనడం జరిగింది.

"సార్ చాలా ఆనందంగా ఉంది. గత 15, 20 సంవత్సరాలుగా భూమి సారవంతం కోల్పోయి, ఏ పంట వేసినా, పెట్టిన పెట్టుబడి కూడా రాక నష్టపోయేవారం, ఈ సారవంతమైన మట్టి తోలుకోక ముందు ఎకరాకు 7 లేదా 8 మూటలు వేరుశనగ పంట దిగుబడి ఉంటే, ఈ పనిని చేసిన తర్వాత 16 మూటలు దిగుబడి పొందానాము. పంట అమ్మగా వచ్చిన లాభంలో ఇప్పుడున్న ఇంటిని రిపేర్ చేసుకోగలిగాము. మనఃశ్శాంతిగా జీవిస్తున్నాము. తిరిగి ప్రస్తుతం ప్రొద్దుతిరుగుడు పంట వేశాము. మట్టి సారవంతమైనందు వల్ల పంట కూడా చాలా బాగా వస్తోంది. ఈ ఒండ్రు మట్టి తోలటంవల్ల, వ్యవసాయం మీద నమ్మకం, ఆదాయం వస్తుందనే ఆశ కలిగాయి. గత మూడు నెలలుగా మాకు నిరంతరంగా పనులు కల్పిస్తున్న, ఈ కరువుకాలంలో ఎంతో ఆదుకుంటున్న, సిబ్బందికి, ఉపాధి హామీ పథకానికి రుణపడి ఉంటాము" అని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**- సి. శ్రీధర్‌రాజ,**
అదనపు కార్యక్రమ అధికారి, టి. సుండుపల్లి మండలం

# భారత పారిశ్రామిక రంగ పితామహుడు

**"పనిచేయడం చాలా మంచిది. కానీ దానికి మూలం ఆలోచనే కదా! కాబట్టి మెదడును ఉన్నత భావాలతో, అత్యున్నతమైన ఆదర్శాలతో నింపుకొని, రేయింబవళ్లు వాటిని మీ దృష్టిపథంలో ఉంచుకొని ఉండండి. తత్ఫలితంగా, ఘనకార్యాలు నిర్వహింపబడుతాయి" అన్న స్వామి వివేకానందుల స్ఫూర్తితో భారతదేశాన్ని పారిశ్రామికంగా, పెంపొందించాలని శ్రమించిన దార్శనికుడు జెమ్‌షెడ్‌జీ సర్‌వాన్‌జీ టాటా.**

జమ్‌షెడ్‌జీటాటా, నసర్‌వాన్‌జీ, జీవన్‌బాయి టాటా దంపతులకు, దక్షిణ గుజరాత్‌లోని నవ్సారిలో 1839 మార్చి 3వ తేదీన జన్మించాడు. జొరాస్ట్రియన్ పార్సీ కుటుంబంలో పుట్టిన మొదటి వ్యాపారి జమ్‌షెట్‌జీ టాటా. నాటి బొంబాయి (నేటి ముంబై)కి వెళ్ళి వ్యాపారం ప్రారంభించాడు.

జమ్‌షెడ్‌జీ తన 14వ ఏట బొంబాయికి వెళ్ళి ఎల్‌ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి 1858లో పట్ట భద్రుడయ్యాడు. విద్యార్థిగా వున్నప్పుడే హీరాబాయిదాబూను వివాహం చేసుకొన్నాడు. తన తండ్రి చేస్తున్న వ్యాపార సంస్థలో చేరాడు. కొంతకాలం తర్వాత స్వయంగా 21 వేల రూపాయలతో వ్యాపార సంస్థను ప్రారంభించాడు. 1869లో చించ్‌పోక్లీలో అవ్వల ఊబిలో కూరుకొన్న నూనె మిల్లును కొన్నాడు. దాన్ని కాటన్‌మిల్లుగా మార్చి 'అలెగ్జాండ్రా మిల్' అని పేరు పెట్టాడు. రెండేళ్ళలో బాగా లాభం సంపాదించి అమ్మి వేశాడు.



**జమ్ షెడ్‌జీ టాటా**

1874లో నాగపూర్‌లో కాటన్ మిల్లును కొని, దానికి 'ఎంప్రెస్‌మిల్' అని నామకరణం చేశాడు. భారతదేశాన్ని పాశ్చాత్య దేశాలకు దీటుగా పెంపొందించాలని నిశ్చయించాడు. తన నాలుగు ఆలోచనలను ఆచరణలోకి తేవాలనుకొన్నాడు. మొదటిది పెద్ద ఇనుము ఉక్కు కర్మాగార స్థాపన, రెండవది గొప్ప హోటల్, మూడవది ప్రతిష్ఠాత్మకమైన వైజ్ఞానిక పరిశోధన కేంద్రం, నాల్గవది అతి పెద్ద విద్యుత్ ఉత్పాదక కేంద్రం, పై నాలుగు ఆశయాల్లో ఒక దానిని తన జీవితకాలంలోనే కళ్ళారా చూశాడు. అదే ముంబైలోని తాజ్‌మహల్ హోటల్. ఒకమారు టాటా, తెల్ల దొరలు నిర్వహిస్తున్న హోటల్‌కు వెళ్ళగా, భారతీయులకు ఇందులో ప్రవేశించవీలు లేదు అన్నారు. అందుకు తగు సమాధానం చెప్పాలని టాటా, భారతీయులకోసం ముంబైలో 1903 డిసెంబర్ 1 న తాజ్‌మహల్ హోటల్ నిర్మించాడు. భారతీయ తేజస్సంకేతంగా వెలసిందే నేటి తాజ్‌మహల్ హోటల్.

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (టెస్కో) భారతదేశంలో మొదటి ఉక్కు కర్మాగారం. ఇది ప్రపంచంలోని ఐదు గొప్ప ఫ్యాక్టరీలలో ఒకటిగా పెరిగింది. ఆంగ్లో డచ్ కోరస్ గ్రూప్‌ను కొన్నాడు. టెస్కో ఏటా 28 మిలియన్ టన్నుల ఉక్కు తయారు చేస్తున్నది.

జమ్‌షెడ్‌జీ టాటా గొప్ప దార్శనికుడు. 1893లో స్వామి వివేకానంద జపాన్ నుండి చికాగోకు నౌకలో ప్రయాణం చేశాడు. ఆ నౌకలో టాటా కూడా వున్నాడు. సుదీర్ఘ ప్రయాణంలో ఇరువురి మధ్య పలు విషయాలపై చర్చ జరిగింది. నాటి సంభాషణ ఫలితంగా దేశంలోని పెద్ద విజ్ఞాన శాస్త్ర పరిశోధన కేంద్రం అవతరించింది. స్వామి వివేకానంద, టాటాను అభినందిస్తూ రాసిన లేఖ, ఢిల్లీలోని నేషనల్ ఆర్కైవ్స్‌లో భద్రపరచబడింది. అందుకు టాటా రాసిన ప్రత్యుత్తరం కానరాలేదు. సోదరి నివేదిత, టాటా ప్రతిపాదనను ప్రశంసించింది.

1898లో టాటా తన ఆస్తిలో కొంత భాగాన్ని, విజ్ఞానశాస్త్ర పరిశోధన కేంద్ర నిర్మాణానికి కేటాయించాడు. సంస్థ రూపురేఖలను తయారు చేసేందుకు ఒక 'ప్రొవిజనల్ కమిటి' స్థాపించారు. జెమ్‌షెడ్‌జీకి అదివరకే పరిచయం కల మైసూరు దివాన్ కె. శేషాద్రి అయ్యర్ మహారాజు నాల్వడి కృష్ణరాజు ఒడెయర్ బెంగుళూరులోని తమ రాజభవనం ఉద్యానవనానికి చేరువగా 372 ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వటానికి సమ్మతించారు. వైస్రాయ్ లార్డ్‌మింటో అనుమతి లభించింది. 1911లో మహారాజు శంకుస్థాపన చేశారు.

కొన్ని నెలల్లోనే "జనరల్ అప్లైడ్ రసాయన శాస్త్ర పరిశోధన కేంద్రం, ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగం ప్రారంభమైనాయి. అదే నేడు బెంగుళూరులోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్. కాలక్రమంలో ఎన్నో పరిశోధనా విభాగాలు ప్రారంభింపబడినాయి. 1933లో సర్.సి.వి. రామన్ మొదటి డైరక్టర్‌గా కొన్నేళ్ళు పనిచేశారు.

1930లో జర్మన్ నియంత యూదుజాతి శాస్త్రవేత్తలను వేధింపసాగాడు. జర్మనీ నుండి తరలివచ్చిన యూదు విజ్ఞాన శాస్త్రవేత్త, మ్యాక్స్‌బార్న్ క్వాంటమ్ మెకానిక్స్ కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత ఎర్విన్ స్ట్రాడింజర్‌ను రామన్ తమ సంస్థలో చేర్చుకొన్నారు. కాలక్రమంలో దేశంలోని గొప్ప వైజ్ఞానిక పరిశోధనా సంస్థలు వెలిశాయి. డా. హోమిజె బాబా, జె.ఆర్.డి. టాటా సహాయంతో 1945లో ముంబైలో 'టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్' ప్రారంభించాడు.

జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్‌షెడ్‌పూర్ (టాటానగర్) జమ్‌షెడ్ స్మారక నగరంగా పేరుగాంచింది. భారతదేశాన్ని వైజ్ఞానిక పరిశోధనా కేంద్రంగా, పారిశ్రామిక కేంద్రంగా రూపొందించి జెమ్‌షెడ్‌జీ టాటా 19-5-1904న తమ 65వ యేట కాలధర్మం చెందారు.

*- డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి*



Sthanka_BW April.indd 27 31/03/11 1:31 PM

# శ్రమశక్తి సంఘాలకు పనుల కేటాయింపు

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కూలీలలకు కల్పించిన హక్కులు, సౌకర్యాలు పూర్తిస్థాయిలో కూలీలు వినియోగించుకోవాలంటే కూలీలందరూ సంఘటితం కావాలి. అప్పుడే కూలీలు వారి హక్కులను సాధించుకోగలుగుతారనే సంకల్పంతో ప్రభుత్వం శ్రమశక్తి సంఘాల ఏర్పాటుకు వ్యూహం తయారు చేసి, శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలంటే సంఘాలకు పనుల కేటాయింపు సక్రమంగా జరగాలి.**

**శ్రమశక్తి సంఘాలకు పనుల కేటాయింపునకు మార్గదర్శకాలు**

*భూమి అభివృద్ధి పనుల కేటాయింపు*

- ఆవాసం ఒక యూనిట్‌గా తీసుకుని సంఘాలకు భూమి అభివృద్ధి పనులు ప్రాధాన్యత ప్రకారం కేటాయిస్తారు.
- ఒక ఆవాసంలోని పనుల కేటాయింపు పూర్తి అయిన తరువాతే, అదే గ్రామ పంచాయితీలోని వేరే అవాసంలో పనులు కేటాయిస్తారు.
- భూమి అభివృద్ధి పనులకు సంబంధిత రైతు జాబ్ కార్డు ఏ గ్రూపులో ఉంటుందో ఆ గ్రూపుకు ఆ పనిని ముందు కేటాయించడం జరుగుతుంది.
- భూమి అభివృద్ధి పనులను ఒక రైతు ప్రాజెక్టును పూర్తిగా ఒక గ్రూపుకే కేటాయించటం జరుగుతుంది. ఒక రైతు ప్రాజెక్టును రెండు గ్రూపులకు ఇవ్వటం జరగదు.
- అవసరాన్ని బట్టి ఒక గ్రూపునకు ఎన్ని భూమి అభివృద్ధి రైతు ప్రాజెక్టులైనా కేటాయించవచ్చు.
- సంఘంలో ఉన్న కుటుంబాల సంఖ్యను బట్టి ఆ పనిలో ఉన్న మొత్తం పని దినాల ఆధారంగా, ఒక ఆర్థిక సంవత్సరంలో కుటుంబానికి 100 రోజులు పని కల్పించేందుకు సరిపడే పనులను ఆ సంఘానికి కేటాయిస్తారు. అందుకు ఒక సంఘానికి ఎన్ని పనులైనా కేటాయించవచ్చు.
- ఎస్.సి/ఎస్.టి. కూలీలకు 100 రోజులు పైబడి కూడా ఇవ్వవచ్చు.
- పైన తెల్పిన పద్ధతి ప్రకారం, కంప్యూటర్ సహాయంతో సంఘాలకు కేటాయించడం జరుగుతుంది.

*భూమి అభివృద్ధి పనులు కాకుండా మిగిలిన ప్రాజెక్టులు / పనుల కేటాయింపు*

- ఒక పనిని ఆ పనిలో ఉన్న పనిదినాల సంఖ్యను బట్టి ఎన్ని సంఘాలకైనా కేటాయించవచ్చు.
- కొత్త బావుల నిర్మాణానికి సంబంధించిన పనిని ఫీజిబిలిటీని బట్టి టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ విడిగా అంటే కంప్యూటర్ బయట సంఘానికి కేటాయించాలి.
- భూమి అభివృద్ధి పనులు కాకుండా ఇతర పనుల కేటాయింపులో ప్రాజెక్టు ప్రాధాన్యతలను అనుసరిస్తూ ఒక ప్రాజెక్టులో ఎక్కువ పని దినాలు ఉన్న పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ సంఘాలకు పనులు కేటాయించటం జరుగుతుంది.

*ఇతర అంశాలు*

- వికలాంగుల సంఘాలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల సంఘాలకు కూడా మామూలు శ్రమ శక్తి సంఘాలకు కేటాయించినట్లుగా పనులు కేటాయిస్తారు.
- మండలం యూనిట్‌గా పరిపాలనా ఆమోదం పొందిన తర్వాత తక్షణమే శ్రమశక్తి సంఘాలకు కంప్యూటర్ ద్వారా పని కేటాయింపు లేఖలు తీసి మేట్‌లకు అందచేయాలి.
- మేట్‌లు సంఘాలలో చర్చించి ఫార్మాట్ 3-ఎ లో సమాచారం సేకరించి కంప్యూటర్‌లో నమోదు చేసిన తర్వాత చివరిగా పనులు కేటాయింపు లేఖలు కంప్యూటర్ ద్వారా వస్తాయి. ☆

**చట్టంలో కూలీలకు కల్పించిన హక్కులు**

***జాబ్ కార్డు పొందే హక్కు :*** గ్రామీణ ప్రాంతంలో నివసిస్తూ 18 సంవత్సరాలు పైబడి వయస్సు ఉండి నైపుణ్యం అవసరం లేని పనిచేయడానికి సిద్ధపడిన ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు పొందే హక్కు.

***100 రోజులు పనికోరే హక్కు:*** కుటుంబ ఉపాధి కార్డులో పేరున్న వయోజనులందరూ నైపుణ్యం అవసరం లేని పనికోసం దరఖాస్తు చేసుకునే హక్కు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబానికి 100 రోజులకు ఈ హక్కు ఉంటుంది.

***నిరుద్యోగ భృతి పొందే హక్కు:*** పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోపు పని కల్పించాలి లేదా 15 రోజుల తరువాత ఫలాన తేదీ నుండి పని కావాలని దరఖాస్తుదారు కోరినప్పటి నుంచి పని కల్పించాలి. అలా పని కల్పించలేని పరిస్థితిలో దరఖాస్తుదారు రోజువారీ నిరుద్యోగ భృతికి అర్హులు. కుటుంబ హక్కుకు లోబడి ఆర్థిక సంవత్సరంలో మొదటి 30 రోజులకు వేతన రేటులో 25 శాతానికి తక్కువ కాకుండా మిగిలిన రోజులకు వేతన రేటులో 50 శాతానికి తక్కువ కాకుండా నిరుద్యోగ భృతి చెల్లించాలి.

***5 కి.మీ దాటి పని కల్పిస్తే ప్రయాణ భత్యం కోరే హక్కు :*** దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి గ్రామంలోనే పని కల్పించాలి. దరఖాస్తు చేసుకున్న సమయంలో దరఖాస్తుదారు ఉంటున్న గ్రామానికి 5 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో పని కల్పించినప్పుడు అదనపు రవాణా ఖర్చులు అవసరమైన ఇతర ఖర్చుల నిమిత్తం కూలీ డబ్బు రేటులో 10 శాతం అదనంగా చెల్లించాలి. అంటే ప్రస్తుత రేటు ప్రకారం రోజుకు అదనంగా రూ. 10 చెల్లించాలి.

***సకాలంలో కూలి పొందే హక్కు:*** 15 రోజుల్లో కూలి డబ్బు చెల్లించని పక్షంలో వేతనాల చెల్లింపు చట్టం 1936 (సెక్షన్ 4 ఆఫ్ 36) లోని అంశాల ఆధారంగా నష్టపరిహారం పొందే హక్కు పనిచేసే వారికి ఉంటుంది.

***స్త్రీలు, పురుషులకు సమాన వేతనం పొందే హక్కు :*** లింగ ఆధారంగా ఎటువంటి వివక్షత ఉండకూడదు. సమాన వేతనాల చట్టం 1946 (సెక్షన్ 25 ఆఫ్ 1946) లోని నిబంధనల ప్రకారం స్త్రీ, పురుషులకు సమానంగా వేతనాన్ని చెల్లిస్తారు.

***పని ప్రదేశంలో సౌకర్యాలు పొందే హక్కు :*** పని చేసే ప్రదేశాలలో రక్షిత మంచినీరు, పిల్లలకు నీడ, పనిచేసే వారికి విశ్రాంతి సమయంలో నీడ, చిన్న చిన్న గాయాలకు అత్యవసర ప్రాథమిక చికిత్సకు అవసరమైన సామాగ్రి వంటి సౌకర్యాలను పనిచేసే వారు పొందవచ్చు. పనిచేసే ప్రదేశంలో మహిళలతోపాటు వచ్చే ఆరు సంవత్సరాలలోపు పిల్లల సంఖ్య 5 లేదా అంత కంటే ఎక్కువగా ఉండే ఆ పిల్లల సంరక్షణకు ఒక మహిళను నియమించి ఆమెకు రోజువారీ వేతనం చెల్లిస్తారు.

***పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే ఉచిత వైద్యం పొందే హక్కు :*** ఈ పథకం క్రింద పనిచేస్తున్నప్పుడు ఎవరైనా గాయపడితే వారికి ఉచితంగా వైద్యం పొందే హక్కు ఉంటుంది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చవలసి ఉంటే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. ఆసుపత్రిలో ఉండడానికి చికిత్స, ఆసుపత్రిలో ఉన్న రోజులకు మందులకు అయ్యే ఖర్చు పథకం నుండే భరించాలి. గాయపడిన వ్యక్తి మామూలుగా పనిచేస్తే వచ్చే వేతనం మొత్తంలో 50 శాతానికి తగ్గకుండా రోజువారీ భత్యం చెల్లిస్తారు.

***పని ప్రదేశంలో చనిపోతే వారసులు నష్టపరిహారం పొందే హక్కు:*** ఈ పథకం క్రింద పనిచేస్తున్న వ్యక్తి పని సమయంలో ప్రమాద కారణంగా చనిపోయినా లేదా శాశ్వతంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడినా రూ. 50,000 నష్టపరిహారం చెల్లిస్తారు. ఈ మొత్తాన్ని చనిపోయిన వ్యక్తి వారసులకు, శాశ్వతంగా పనిచేయలేకుండా అయిపోయిన వ్యక్తికి చెల్లిస్తారు.

ఈ పథకం క్రింద పనిచేస్తున్న వ్యక్తితో పాటు వచ్చిన పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి చికిత్స ఉచితంగా పొందే హక్కు ఉంది. ఒక వేళ పిల్లలు చనిపోయినా, శాశ్వతంగా వికలాంగులు అయినా ప్రభుత్వ నిర్ణయం మేరకు నష్టపరిహారం లభిస్తుంది. ☆



Sthanka_BW April.indd 28 31/03/11 1:31 PM

# గ్రామ నిర్మాణానికి ప్రజలు కలసి కట్టుగా పనిచేయాలి

– అపార్డ్ కమీషనర్ శ్రీ చంద్రమౌళి



**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గత ఆరు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ప్రజల జీవన ప్రమాణాలలో ఆశించిన మేర మార్పు రాలేదని అపార్డు కమీషనరు శ్రీ చంద్రమౌళి, ఐ.ఏ.ఎస్. అన్నారు.**

వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజా భాగస్వామ్యం లేదనే కారణాన్ని కార్యక్రమాల అమలు పూర్తి అయిన తరువాత పరిశోధించి కనుగొనే బదులు, కార్యక్రమం అమలు అవుతున్నప్పుడే ప్రజలను జాగృతపర్చి, కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యేలా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. మార్చి 11 న చీదేడు గ్రామ పంచాయితీని వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, అటవీ శాఖ అధికారులతో కలసి సందర్శించిన అపార్డు కమీషనరు శ్రీ చంద్రమౌళి మాట్లాడుతూ, వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గూర్చి ప్రజలకు అవగాహన లేకపోవటం వల్ల చాలా గ్రామాల్లో ఈ కార్యక్రమాలు ఎలా అమలు అవుతున్నాయన్న చర్చ జరగటం లేదన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించి గ్రామ సభలో చర్చను ఎలా రేకెత్తించవచ్చో అన్న విషయాన్ని చీదేడును చూసి నేర్చుకోవచ్చన్నారు. చీదేడు గ్రామంలో మొదలైన చర్చ గ్రామ అభివృద్ధికి తొలి మెట్టు అని ఆయన అభివర్ణించారు. ఆలోచన గ్రామంలో మొదలైతే అనువైన అభివృద్ధి పైనుంచి తప్పక వస్తుందనీ, ఈ రోజు అతి ముఖ్యమైన వ్యవసాయ, పశుసంవర్ధక, అటవీ శాఖ అధికారులు గ్రామం సందర్శించటం గ్రామస్థుల చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. అంతకు ముందు గ్రామస్తులతో చర్చించిన జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు శ్రీ సుబ్బారాయుడు తమ శాఖ నుండి రైతులకు పాడి ఆవులను, ఛాప్ కట్టర్స్‌ను, గడ్డి విత్తనాలను సబ్సిడీపై అందచేయటానికి, పశు వైద్యంపై యువతకు 45 రోజులు శిక్షణ అందచేయటానికి ఉద్దేశించిన పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా అటవీ సంరక్షణ అధికారులు కూడా రాబోయే వానాకాలానికి గ్రామంలో పంపిణీ చేయటానికి 17000 మొక్కలను సిద్ధపరుస్తున్నట్లు తెలియచేసారు. వ్యవసాయ సంయుక్త సంచాలకులు వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న కార్యక్రమాల గూర్చి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ శ్రీమతి అనసూయ అధ్యక్షతన జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ యాదయ్య, తహసీల్దార్, వ్యవసాయ అధికారిణి శ్రీవాణి, వైద్యాధికారిణి తదితరులు హాజరయ్యారు. ■

## గోడ పత్రికతో గ్రామస్థులకు తాజా సమాచారం



**రాష్ట్ర రాజధానికి 50 కి.మీ లోపే ఉన్నప్పటికీ చీదేడు గ్రామ పంచాయితీకి సమాచార పత్రికలు చేరేసరికి ఉదయం 9 దాటుతుంది.**

గ్రామంలో 10 మందికి మించి పేపర్లు తెప్పించుకునే వారు లేరు. అభివృద్ధి కార్యక్రమాల సమాచారం కానీ, ఇతర దైనందిన సమాచారం కానీ పొందటానికి గ్రామస్తులు ఇబ్బంది పడేవారు. అపార్డ్ కీ - క్యాప్ కార్యక్రమంలో భాగస్వామ్యులైన భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ఈ సమాచార లోటును భర్తీ చేసే ఉద్దేశ్యంతో గ్రామం నడిమధ్యలో ఒక సమాచార గోడను ఏర్పాటు చేసుకొన్నారు. తమలో ఒక సభ్యుడైన భాస్కర్‌ను సమాచార గోడ నిర్వాహకునిగా నియమించారు. గ్రామానికి, మండలానికి సంబంధించిన వార్తలు ప్రతీ రోజు ఈ గోడపై వ్రాయటమే భాస్కర్ ప్రధాన విధి. మొదటి రోజు గోడపై వ్రాయటానికి నామోషీగా భావించినా, గోడపై సమాచారం రాస్తున్నప్పుడు ప్రజలు ఒక్కొక్కరే వచ్చి సమాచారాన్ని చదివి తమలో తాము చర్చించుకోవటం జరుగుతోందంటున్నారు భాస్కర్. రోజుకి అరగంట దీనికి కోసం వెచ్చిస్తున్నానన్నాడు. సమాచార గోడ ప్రతీ గ్రామంలో నిర్వహిస్తే మండలంలోని ప్రాదేశిక సమాచారం గోడపై రాసి అవగాహన కల్పించవచ్చని భాస్కర్ అంటున్నారు. ■

# Cheeded Panchayat draws attention of Rural Development Ministry





Social awareness that was brought with the KEYCAP Lab to Land Initiative has attracted the attention of Secretary to Union Rural Development Ministry. Mr. B.K.Sinha, IAS, was scheduled to visit this small village Cheeded on March 18, 2011. His trip was cancelled due to unavoidable circumstances even though he had planned to make a night halt in the village. However, in a message to K.Chandra Mouli, Commissioner of Apard, Mr.Sinha regretted not having visited the village, but promised to visit some other time to have a personal glimpse of the village and see for himself the social awareness brought about among the villagers.

The APARD Commissioner Mr K Chandramouli visited Cheeded, the same day (March 18).

Speaking to villagers, Mr.Chandramouli assured that a team of 60 villagers would be sent to Gangadevipalli, a model village, to practically see and learn how people in Gangadevipalli participate in village development. The same could be implemented in Cheeded soon after their return He said. Mr. Chandramouli called upon the villagers to work together to adopt practices of sustainable agriculture, conservation of forests and water resources in Cheeded which is geographically feasible also.

He narrated Tittibham – Samudra's story from Puranas while saying that nothing would be impossible if one was prepared to work hard and intention is strong and positive. "There are several instances of anemia among the woman folk and to overcome this problem, they must take balanced diet in addition to the folic acid supplement distributed free at Anganwadi centres" he said. Among those who attended the program include the project directors of DRDA, DWMA, MPDO, Tahsildar and officials of all other departments.

# Mr. B.K. Sinha releases Technical Training Manual




Mr. B.K.Sinha, Secretary, Rural Development Ministry, Government of India, has released a Technical Training Manual for field staff and technical assistants who work for Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme. The Technical Training Manual was prepared under KEYCAP Lab to Land initiative by APARD.

Speaking at a colloquium of principals of ETCs , organized at National Institute of Rural Development, Hyderabad, on March 23, 2011, Mr. Sinha said the Manual is useful for field staff and even for those who had not studied mathematics and geometry in schools. The guide gave simple and easy steps in measuring the work done and calculating wages correctly. He appreciated the efforts of APARD for bringing out the book.

Mr. Mathew C Kunnamkal, Director-General of NIRD, Mr. M.V.Rao, Deputy Director- General, Mr. Nitenchandra, Joint Secretary, Rural Development, and Principals of ETCs Mr Ranga, Mr Ashirvadam, Mr Anantaram, Mrs. Prasuna Rani and ETCs faculty DPO Mr Sajja Subbarao and Dr Anjaneyulu had participated. APARD representatives Dr. Krishna Mohan Rao, Mr. H.Kurma Rao, Dr.Sivasankara Prasad, were also participated.

# Secretary Rural Development visits MGNREGS works in AP





The Union Rural Development Ministry has expressed satisfaction over the way in which the rural employment generation schemes are being implemented in Medak district. Mr. B.K. Sinha, Secretary, Rural Development Ministry, Government of India, visited Pasthapur, Rayipalli(D), and Machunoor villages of Zaheerabad Mandal in Medak district on March 18, 2011. Mr. Sinha personally interacted with the labourers working in the fields of one Lakshmayya (Pasthapur). Mr. Sinha inquired about payment of wages and asked labourers whether they were receiving the same from post offices. He also evinced interest to know how the eMMS and eFMS is being implemented. The officials explained how they were taking attendance of the labourers through cell phones and sending them in the form of SMSes to the central server. In Rayipalli (D) he inspected sustainable agriculture practices adopted by farmers. Mr Sinha also asked the farmers how they were improving soil fertility.

On this occasion, Mr. Sinha distributed 30 milch cattle to the villagers.

He met a cross section of villagers to know how the schemes like insurance, bank loans, scholarships, employment, and Abhaya Hastham were being implemented through self-help groups in the villages. He also visited the community radio station run by women groups in Machunoor.

Mr. Reddi Subrahmanyam, Principal Secretary, Panchayat Raj and Rural Development Department, Government of AP, Mrs. Jayalakshmi, Rural Development Commissioner, A.Murali, Director, EGS, Suresh Kumar, District Collector, Mr. Vijayakumar, Joint Collector, Mr.Ravindar, Project Director – DRDA, Mrs. Anuradha, Project Director DWAMA, Mr. Srinivas Reddy, Tahsildar, Ms. Himabindu, MPDO, Mr. PV Satish, Director DDS, and Mr. K.Narsimhulu, Sarpanch, Rayipalli (D) participated in the meetings.

# Training on bee-keeping for Cheeded youth



The Lab to Land Initiative envisages enlisting the hidden potential in the youth for their self-development as well as overall development of the village.A seven-member team of educated unemployed youth of Cheededvillage, was sent to Pedavegi village in West Godavari district fora training in bee-keeping. This move was a part of APARD's KEYCAP initiative in Cheededvillageto orient and encourage the educated unemployed youth towards self-employment. The training programme was organised by National Bee Board  Under the guidance of BharatiyaVikasSamsthan's activist and retired scientist Mr.K.SubbaRao. The Cheeded youth participated in the training program from March 5 to 11 and got acquainted themselves with the skill sets required for undertaking honey bee keeping..

Bee-keeping is basically an agro-based activity, through which valuable products like honey, pollen, propolis, royal jelly, beewax and beevenom are exploited.Bees play an important role incross pollination of many flowering plants, thus increasing the yield of certain crops.Recognising the importance of the bee-keeping activity, the Central government has been encouraging farmers in this field and offering several incentives in the form of free training and subsidies.

Bee-keeping is useful in many ways. For unemployed it provides self-employment, for farmers it is useful as additional income resource and for amateurs it will be a hobby. Beekeeping also plays a vital role in ecological balancing.

Bees are hard-working by nature. To prepare one kilogram of honey, they have to collect nectar from about 50-lakh flowers. In its life time, a bee travels a distance that is equal to four times the earth's perimeter. Bees belong to fly species and its subspecies Apies.

All aspects of bee-keeping are taught to the traineesduring the six-day training.The trainees say with confidence that now they are ready to start their own units in Cheeded. Mr.V.Lakshinarayana, who voluntarily came forward to render his services to guide and counsel the Bharat Nirman volunteers had taken the youth team consisting Yadiah, Prakash, Raju, Sekhar, Anil, Rambabu and Venkateshto Pedavegi and stayed along with them till they completed their training. They included

## Key issues in Bee-keeping

Three issues are important for Bee-keeping – a) a suitable apiary place b) certified healthy bees  c) a good management practice

**a) Suitable apiary place:**

1. Should be close to a road for easy transportation.
2. Should not be very close to main roads, asthere is every chance of bees getting subjected to tovehicular pollution
3. Congenial environment should be there to enable the bees to grow naturally or artificially
4. Presence of abundant flowering plants/gardens/ horticultural plantation should be there in the viscinitySufficient lighting is necessary

**b) Quality bees:**

Selection of bees should be either Apies cerana or Apismellifera

**c) Management:**

Depending on the behaviour of bees, colonies should be managed. Inspect the colonies regularly.Proper management of bees is very important.

5 basic principles in bee management

1. Provide space to store  sufficient nectar.
2. Provide space to convert nectarto honey and store  it.
3. Procure honey at appropriate time.
4. Regular hive inspections are something that a good bee-keeper will do,check regularly for any disease and mites and to monitor if the hives are in danger of predators.
5. If sufficient food is not available, arrange artificial food.





### Suitable time for bee-keeping

Procure boxes from government agencies or noted companies during April. At least four frames full of brood, queen bees and sufficient food stock is necessary.

### How to keep boxes in apiary

Always keep boxes in rows. Maintain 1-2 metre distance between boxes, 3-4 metre distance betweentwo rows.Keep boxes facingEast.

### Inspecting the colonies

Regularly inspect bee colonies. Make changes according to the bees' behaviour. While opening boxes, following precautions must be taken:

1. Check the bees have sufficient food. If they are not taking food, provide them with artificial food. On an average, each colony requires 2-5 kilograms of food.
2. Check if the queen bee is present. Observe if it is laying eggs? If not, replace it with another queen bee.
3. Arrange required number of frames for laying eggs and storing nectar.
4. Take measures to protect them from predators and diseases.
5. Don't open colonies unless it demands. Don't disturb their routine.

### How to manage bee colonies

1. Don't open colonies during extreme weather conditions
2. Open only after you wear bee wheel.
3. Don't wear dark and black cloths.
4. Don't go near colonies after applying pungent hair oils.
5. Don't shake the frames hard.
6. Remove stingwith hive tool when a bee bites you.
7. Take precautions not to injure bees when you fix frames or remove them

### Bee flora and floral calendar

Flowering seasons of all available trees and plants in the nearby places and the availability of nectar should be documented. The plants from which bees collect nectar are called bee flora. Bee-keepers should select a place where a good quantity of nectar or pollen is easily available. While selecting an apiary the following information should be gathered.

1. Bee flora density should be 1-2 kilometres around the apiary.
2. Assess whether sufficient storage of pollen and nectar is there.
3. Flowering seasons
4. Density of flora

According to an estimation, a colony of bees requires 100 flowering trees or 2-4 acres of crops at flowering stage to produce 20 kg of nectar.

Plants and fields produce nectar and pollen in India:

Acacia, bottle brush, be seam, oaken, citrus cotton, eucalyptus, jamun, litchi, rubber, robin a, sunflower, Carson, sesame, soap nut, ton, troika, etc.

Bee-keeping in India is primarily practicedto produce honey. Bees produce not only honey but also many other valuable products. By rearing queen bees on a large scale, we may get good profits. Bees help in cross pollination which results in high yield of crops. From each colony of bees one may earnincome ranging betweenRs. 500 to Rs.1500, depending on the time and aerial extent.

**– V.Lakshminarayana**



# Cheeded - Towards total sanitation

APARD KEYCAP initiative, aimed at empowering rural masses through social mobilisation, has been gaining wide popularity. Voluntary participation by the people of Cheeded village of Manchal Mandal, Ranga Reddy district in the implementation of government schemes has attracted the attention of neighboring villagers and they too are preparing themselves to follow the foot prints of Cheeded. Inspired by the training cum exposure visits organized APARD as a part of KEYCAP initiative, Sarpanch of Cheeded, Mrs. Anasuya, the ward members and volunteers of Bharat Nirman undertook several awareness programs in the village. After viewing the success story documented on Gangadevipalli, a model village, by APARD, Sarpanch Anasuya confidently said that they are too determined to develop Cheeded in the lines of Gangadevipalli. Shankaraiah, member of "Ankuram – Sangamam- Poram", a voluntary organization, lauded the services of APARD team, which visits the village every Friday to extend necessary handholding support to the villagers.

### Youth for total sanitation

Nothing is impossible for youth, as the adage goes, the Bharat Nirman Volunteers, determined to transform their village as a clean and open defecation free village had conducted a door-to-door survey on the status of usage of individual sanitary latrines. With the assistance of Rural Water Supply and Sanitation Department Cheeded villagers have got sanctions for 130 ISLs under TSC scheme. The BNVs have explained the importance and necessity of water conservation by holding a Gramsabha. The Panchayat has replaced the Leaking public taps with new tap-heads to prevent water wastage.

Village youth found that half-a-dozen abandoned and dilapidated houses in the middle of the village had become cesspools and breeding grounds for mosquitoes and other insects. The panchayat and volunteers dismantled these abandoned houses leveled the ground. One of such ground is now being used as playground for the children. They are planning to develop a volleyball, badminton and tennycoit court on the leveled ground.

# Work together to develop village:

## APARD Commissioner



"Inspite of spending of lakhs of crores rupees by the union and state governments on rural development, there has been no remarkable progress in the living standards of common man in the country", said Mr. Chandra Mouli, IAS, Commissioner of APARD. Speaking at Cheeded village on March 11, 2011, the Commissioner expressed displeasure over lack of people's participation in development programs and advised the officers who present there that It is better to motivate people to participate in all the stages of project cycle i.e from planning, implementation and monitoring stages. It would be better to involve the people before taking up the works rather than realizing late that the programs suffered because of lack of people's participation.

The Commissioner, along with the officials of agriculture, animal husbandry and forest departments, visited Cheeded village on 18th March 2011. Mr.Chandramouli said that there was not much discussion about development schemes in the villages as the people have little knowledge about them. People of other villages should learn from Cheeded, as to how one can initiate discussion on the the progress of schemes in gramsabha and educate the people. He described the discussions at gram sabhas as the first step towards development. If an idea comes from a village, necessary help will be automatically extended from government, he observed. He further stated that the visits by officials of agriculture, animal husbandry and forest departments itself indicates awareness of Cheeded villagers.

Earlier, district joint director of animal husbandry, Mr. Subbarayudu explained how his department schmems will help villagers by providing milch animals, chop cutters and fodder seeds on subsidy and provide 45-day training on various developmental schemes.

Forest officials said that 17000 saplings were being raised for distribution during the next rainy season. Joint Director, Agriculture explained various schemes being implemented by Agriculture department. The meeting was presided over by Sarpanch, Mrs.Anasuya. Mr. Yadaiah, MDO, Tasildar, agriculture officer and medical officer also participated.

# Village news on wall




Cheeded, a small village, though located 50 km away from the state capital (Hyderabad), have newspapers arriving only after 9 a.m. There are less than 10 newspaper subscribers in the village. Earlier, villagers used to face many hardships in accessing current news as they did not have access either to development news or information which they needed in daily life. Bharat Nirman volunteers then decied to fill the information gap. They selected a wall at a central place for use as 'wall newspaper'. Bhaskar, a volunteer was selected as news in-charge whose job is primarily to write / update news of the day on the wall. Initially, Bharkar used to feel shy writing on the wall at a public place. Very soon, he got used to it. When Bhaskar starts writing, the villagers come one after the other and read the news and discuss among themselves. He spends half-an-hour every day on this job. Now he believes that the practice of writing regional news on walls can bring a lot of change in villages.

# Key-Cap initiative extends to another 75 villages in AP



The role of Gram Panchayats in empoweringthe rural people is vital and the elected representatives of Panchayat Raj Institutions have to play a significant role in building a knowledge society where every citizen knows his own responsibilities, rights and entitlements, observed Mr. K. Chandramouli, IAS, Commissioner, APARD. While addressing the gathering of Sarpanchesand Bharat Nirman Volunteers of 75 Best Gram Panchayats across the state on 25th March 2010, MrChandramouli said that Sarpanches and other elected representatives of PRIs should strive to motivate and enlist cooperation of educated unemployed youth as Bharat Nirman Volunteers for dissemination of information related to various rural development flagship programmes aimed at alleviating the poverty. Keeping in view the success of Lab to Land KEYCAP initiative inCheeded village,APARDhas set the ground for launching the same initiative in 75 more villages in the state, Mr.Chandramouli said. He observed that even after implementation of 12Five-Year Plans, the progress under social sector is very dismal andour country is facing problems like extreme poverty, hunger, illiteracy, high incidence of IMR, CMR and MMR, , potable water and lack of sanitation despite implementation of plethora of flagship programmes. Though thecountry is economically developing, but the fruits of this development progress are not reachingthe grassroots levels. The gap between the rich and the poor is also widening day by day and this calls for immediate attention of the planners to look in to the policy issues, he added.

India's progress in industrial and intellectual plane places it as the best among many other countries across the globe. The fact that 34% of NASA employees are Indians and that India occupies the third place among foreign investors who invested in Britain, proves this. Moreover, there are 8000 Indian teachers and professors in American universities, andmore than 25%of medical practitioners in England.15.5% of companies in Silicon Valley belong to Indiansand Indians constitute 9% of Malaysian population. All of these create the impression that 'India is shining'. But the fact remains otherwise. According to the reports published by reputed international agencies, India is lagging behind many developing countries in the Human Development Sector.It is an irony that in the country where thousands of croresof rupees are being spent in the name of IPL cricket matches, there are crores of people who are people still living BPL(below the poverty line). The statistics reveal that more than 37% of the population livesin abject poverty. About 46% of people are not getting three square meals a day. It is very disheartening to note that 27% of children in India are born underweight. Infant mortality rate is 52 per every 1,000 births and maternal mortality rate is 254 per 1,00,000. More than 18% of population faces health problem due to lack safe drinking water and 51 % of people due to lack of sanitation, Mr.Chandramouli added.

It is disquieting to note that there are eight states in India in which poverty levels are lesser than some sub-Saharan countries. For example, there are similarities between Madhya Pradesh state and the African country,Kango,in respect of poverty levels.According to the Human Poverty Rankings, India occupies 63rd place among 176-countriespreceded and succeeded by Togo and Haiti explained Mr.Chandramouli.

Under these circumstances, the gram panchayats should take the initiative and make optimum utilization of innumerous number of government schemes available for alleviating the poverty. Asa first step, APARD plans toextend handholding support to bring a positive change in these 75 villages under KEYCAP initiative. Gram Sarpanches and Bharat NirmanVolunteers have to play crucial role in this exercise, he said.Kalidas, thegreat Indian poet, once said, "Good results will come only when a work is performed by someone who is adept in it." Hence, Sarpanches who are committed to develop their villages are selected for this task, he further added. Mr. ChandraMoulihas urged the participants to join hands together irrespective of caste, creed,political affiliations andstrive hard to empowerthe people.Sarpanch of Cheedhed and Bharat Nirmanvolunteers explained the changesthey could brought about in three months in their village through this KEYCAP initiative. Mr. KurmaRao, center head of CNRM, explained the concept of 'Lab to land' and Key-cap experiments. APARD core committee members – Dr. Krishna Mohan Rao, Deputy Director, Mrs. Vijayalakshmi, center head-CWCD, Dr VSS Prasad, Dr. SrinivasRao, Shanti Kumar - faculty members and others participated in the meeting.

Printed & Published by: K. Chandra Mouli, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : K. Chandra Mouli**



ఏప్రిల్ 5న

డా॥ బాబూ జగ్జీవన్ రామ్

జయంతి

RNI No. APTEL / 2009/27888



ఏప్రిల్ 14న

డా॥ బి.ఆర్. అంబేద్కర్

జయంతి